నవతెలంగాణ

వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి

గురువారం 17 ఆగస్టు 2023

నాలలపై అనధికార నిర్మాణాల తొలగింపు



నవతెలంగాణ-వరంగల్

జిల్లాల టాస్క్‌ఫోర్స్ కమిటీ ల ఆదేశాల మేరకు జీడబ్ల్యూఎంసీ, రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, ఎన్‌ఫోర్స్‌మెంట్ టీం ద్వారా బుధవారం నాలలపై వరద ప్రభావితఅనధికార నిర్మాణాలు తొలగించారు. జీడబ్లుఎంసి పరిధిలోని నయీమ్‌నగర్ నాల, రాజాజీనగర్‌నాల, జవహర్ నగర్ నాలాలపై నీటి వరద ప్రభావిత ప్రాంతాల్లో అనధికారికంగా ఉన్న నిర్మాణాలు, ప్రహరిగోడలను తొలగించి భవిష్యత్‌లో భారీవర్షాలకు వరద బారిన పడకుండా చర్యలు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో జీడబ్ల్యూఎంసీ, రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, అధికారులు, సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

ఎంపీటీసీ కుటుంబానికి ఎమ్మెల్సీ పల్లా పరామర్శ



నవతెలంగాణ-వేలేరు

వేలేరు ఎంపీటీసీ-2 బత్తుల జ్యోతి భర్త నిరంజన్ ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న రాష్ట్ర రైతుబంధు సమితి అధ్యక్షులు, ఎమ్మెల్సీ డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి మంగళవారం సాయంత్రం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5లక్షల ఆర్థిక సహాయంతో పాటు పిల్లల చదువు, జ్యోతి కుటుంబానికి అండగా ఉంటూ ఆదుకుంటామని భరోసా ఇచ్చి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ కేసిరెడ్డి సమ్మిరెడ్డి, జెడ్పీటీసీ చాడ సరిత విజేందర్‌రెడ్డి, సర్పంచ్ కాయిత మాధవరెడ్డి, మండల అధ్యక్షులు నర్సింగారావు, వైస్ ఎంపీపీ సంపత్, కో-ఆప్షన్ సభ్యులు జానీ, కుడా డైరెక్టర్ బిల్లా యాదగిరి, సర్పంచ్ రాకేష్, నియోజవర్గ కో-ఆర్డినేటర్ జోగు ప్రసాద్, గ్రామ శాఖ అధ్యక్షులు బైరి శ్రీనివాస్, అమర్‌సింగ్, యూత్ అధ్యక్షులు సురేష్, ఫారూఖ్, కేదారి, భూపతి తదితరులు పాల్గొన్నారు.

నూతన ఓటరు నమోదుకు కార్యాచరణ

సంయుక్త ముఖ్య ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్



నవతెలంగాణ-సుబేదారి

రాష్ట్ర వ్యాప్తంగా నూతనఓటరు నమోదు కొరకు పూర్తిస్థాయిలో కార్యచరణ రూపొందించుకొని పకడ్బందీగా అమలు చేసే విధంగా జిల్లా ఎన్నికల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సంయుక్త ముఖ్య ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంయుక్త ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితాలో మార్పులు, సవరణలు, తొలగింపుల ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఎన్నికల సంవత్సరం అయినందున ఎన్నికల నిర్వహణ కొరకు పూర్తి స్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. జిల్లాలలో 18ఏళ్ల నిండిన యువతీ, యువకులు, ట్రాన్స్ జెండర్లు, దివ్యాంగుల ఓట్ల నమోదు కొరకు కార్యచరణ రూపొందించుకోవాలని తెలిపారు. ఓటునమోదు, ఓటు హక్కు వినియోగంపై చునావ్ పాఠశాలలు, ఎలక్ట్రో లిటరసీ క్లబ్స్, శిబిరాల నిర్వహణ ద్వారా అవగాహన కల్పించాలని తెలిపారు. ఓటరు జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమం-2023 కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా ఎలాంటి పొరపాట్లులేని 100శాతం స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించా లన్నారు. గతఎన్నికల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఎలాంటి పొరపాట్లు, అవకతవకలు లేకుండా స్పష్టమైన ఓటరు జాబితా తయారు చేయాలని తెలిపారు. ముసాయిదా జాబితా ప్రదర్శన, జాబితాపై ఫిర్యాదులు, అభ్యంతరాల స్వీకరణ, ప్రత్యేక శిబిరాల నిర్వహణ, భారత ఎన్నికల సంఘం అనుమతిమేరకు పూర్తి వివరాలతో సమగ్రమైన తుదిఓటరు జాబితా రూపొందించి ప్రచురించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ప్రజలకు ఓటు వేసే విధానం తెలిసే విధంగా అవగాహన, శిక్షణ కొరకు ఈ.వి.ఎం. అవగాహన కేంద్రాలను నిర్వహించాలని తెలిపారు. భారత ఎన్నికలసంఘం ఆదేశాల మేరకు ఈ నెల 19న ఉదయం 6 గంటలకు 'ఐ ఓట్ ఫర్ ష్యూర్' (నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను) అనేనినాదంతో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన 5కె రన్ విజయవంతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారులు, సహాయ ఎన్నికల అధికారులు, ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా కృషి చేయాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి హనుమకొండ జిల్లా కలెక్టర్, సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ మాట్లాడుతూ ఓటరు జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమాన్ని జిల్లాలో నిర్ధేత సమయంలోగా పూర్తి చేసి ఎలాంటి పొరపాట్లు లేని స్పష్టమైన ఫొటో ఓటరు జాబితా రూపొందించేందుకు అన్నిచర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

ఈనెల 19న 5కెరన్ కార్యక్రమం విజయవంతం కొరకు జిల్లా అధికారులు సమన్వయంతో జిల్లావ్యాప్తంగా విస్తత ప్రచారం నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జీ, జీఎం ఇండస్ట్రీస్ హరి ప్రసాద్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

టెండర్ పిలిచేదెన్నడో...?

ఏడు నెలలైనా నోచుకోని టెండర్ ప్రక్రియ

శ్రమ దోపిడీకి గురవుతున్న కార్మికులు



నవతెలంగాణ-వరంగల్

ఇండోర్ స్టేడియంలో శానిటేషన్ పనులు నిర్వహించుటకు టెండర్ ప్రక్రియ నిర్వహించడం లేదని పలువురు అనుకుంటున్నారు.గ్రేటర్‌వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇండోర్ స్టేడియం సానిటేషన్ పనులు చేయుటకు టెండర్ గడువు పూర్తయినప్పటికీ ఇప్పటివరకు కొత్త టెండర్ నిర్వహించడంలో సంబంధిత అధికారులు జాప్యం చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత కమిషనర్ ప్రావీణ్య టెండర్‌వెంటనే నిర్వహించాలని చెప్పినప్పటికీ ఇప్పటికీ ఏడునెలలు గడిచినా ఇంతవరకు ఇండోర్ స్టేడియంలో శానిటేషన్ వర్క్ చేయించుటకు టెండర్ పిలువలేదని దీంతో కార్మికులకు వేతనాలు కూడా సరైన సమయానికి అందటంలేదని గుసగుసలాడుకుంటున్నారు. కాంట్రాక్టర్ గడువు పూర్తిఅయిన తర్వాత వెంటనే టెండర్ చేపట్టాలని, కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ డబ్బులు చెల్లిస్తున్నారో లేదో అనే చర్చ సాగుతున్నది.

ఇన్ని రోజులు టెండర్ నిర్వహించక పోవడం వెనుకఉన్న ఆంతర్యం ఏమిటో అనే అను మానాలు వ్యక్తం చేస్తున్నారు. లేక అధికారుల పని ఒ త్తిడా లేదా ప్రజాప్రతినిధులు ఒత్తిళ్ల కారణామా? అం టూ పలువురు అనుకుంటున్నారు.ఏది ఏమైనప్పటికి సక్రమంగా టెండర్ నిర్వహించి,కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని కార్మికులు అనుకుంటున్నారు.

కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారు : సింగరాపు బాబు, సీఐటీయూ



ఇండోర్ స్టేడియం లో శానిటేషన్ పనులు నిర్వహించుటకు టెండర్ గడువు పూర్తిఅయినా పాత కాంట్రాక్టర్‌కు టెండర్ వేయకుండానే పనులు అప్పజెప్పి అధికారులు చోద్యం చూస్తున్నారు. వెంటనే టెండర్ నిర్వహించాలి

అతి త్వరలో టెండర్ నిర్వహిస్తాం : సీఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్



ఇండోర్ స్టేడియంలో శానిటేషన్ పనులు నిర్వహించుటకు టెండర్ గడువు పూర్తి అయినది వాస్తమే,కానీ గతంలో కొత్త టెండర్ వేయాల్నుకున్నం, అది కాన్సల్ అయినది.రెండు లేదా మూడు రోజుల లో టెండర్ నిర్వహిస్తాం.



27 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం సీజ్

నవతెలంగాణ-శాయంపేట

ప్రభుత్వం పౌరసరఫరా శాఖ ద్వారా అందజేస్తున్న రేషన్ బియ్యాన్ని రేషన్ షాపులో కాకుండా అధికారుల నుండి ఎలాంటి అనుమతి లేకుండా రేషన్ డీలర్ తేజావతి తమస్వంత ఇంట్లో రేషన్ బియ్యం నిల్వ చేయడంతో విశ్వసనీయ సమాచారం మేరకు డిటి బద్రు నాయక్ ఆదేశాల మేరకు బుధవారం ఎమ్మార్వై శరత్ కుమార్, ఆర్ఐ హుస్సేన్ లు దాడులు చేశారు. 54 బస్తాలు ఇంట్లో నిల్వ చేయడంతో, 27 క్వింటానుల రేషన్ బియ్యాన్ని పంచనామా చేసి గదిలో వేసి తాళం వేసి సీజ్‌చేశారు. సమాచారాన్ని సివిల్ సప్లై అధికారులకు అందించారు. పంచనామా చేసిన బియ్యాన్ని సివిల్ సప్లై అధికారులకు అప్పగించనున్నట్లు ఎమ్మార్వై తెలిపారు. సివిల్ సప్లై అధికారులు సంబంధిత డీలర్ పై తదుపరి చర్యలు తీసుకుంటారని ఎంఆర్ఐ శరత్ కుమార్ తెలిపారు. ఈ దాడులలో అటెండర్ సంపత్, విఆర్ఏ సురేష్ పాల్గొన్నారు.

జాతీయ కుష్టు నిర్మూలనకు ఇంటి సర్వే

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ



నవతెలంగాణ-మట్టెవాడ

జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వచ్చి సర్వే చేస్తున్నందున ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పరీక్షలు చేయించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ ప్రజలను కోరారు. దేశాయిపేటలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. సిబ్బందితో జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్షించిన ఆయన ప్రతి జాతీయ ఆరోగ్య కార్యక్రమాల సూచికల ప్రకారము 100శాతం పూర్తిచేయాలని నిర్దేశించినారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతీయకుష్టు నివారణ కార్యక్రమములో ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆరోగ్య పర్యవేక్షకులు ,స్వచ్ఛంద సంస్థలు ఇంటి ఇంటికి తిరిగి ప్రతి మనిషి శరీరంపై ఎలాంటి మచ్చలు ఉన్న మొద్దు బారిన మచ్చలు ఉన్న స్పర్శ లేకుండా ఉన్నవారిని గుర్తించి వారిని వెంటనే వైద్యాధికారి వద్ద పరీక్షలు చేయించి కుష్ఠి వ్యాధి ఉన్నట్లయితే వారికి ఎం డి టి చికిత్స ద్వారా ఆరోగ్య సిబ్బంది పర్యవేక్షణలో చికిత్సలు అందించాలని తెలిపారు. ఈ కుష్ఠి వ్యాధి సాధారణ వ్యాధులు లాగానే వస్తుందని ఏ దశలో ఉన్నా కూడా చికిత్స తీసుకున్నట్లయితే ఈ వ్యాధి పూర్తిగా నయమైతుందని, స్వచ్ఛంద సంస్థలు గ్రామ అధికారులు వివిధ డిపార్ట్మెంట్ల సమన్వయంతో నీటి నుండి ఈ నెల 31 వరకు జిల్లాలో ప్రజలందరినీ స్క్రీనింగ్ చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ డాక్టర్ నరసింహారెడ్డి ,ఫిజియోథెరపిస్ట్, స్థానిక వైద్యాధికారి భరత్ కుమార్, సిబ్బంది నవీన్ రాజ్ కుమార్, ప్రతాపగిరి ప్రసాద్, కౌర్నిల్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తల సిబ్బంది పాల్గొన్నారు.

బీసీ కులాల్లో వెలుగులు నింపుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్

రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్



నవతెలంగాణ-ములుగు

బీసీకులాల జీవితాల్లో వెలుగులు నింపాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ బిసిబంధు పథకం అమలు చేస్తున్నారని రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపీ మాలోత్ కవిత, జెడ్పి చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి, రెడ్‌కో-చైర్మన్ వై. సతీష్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ఇలాత్రిపాఠి, ఎస్పీ గౌస్ ఆలం, ఐటీడీఎ పీఓ అంకిత్‌లతో కలిసి ములుగు, వెంకటాపూర్ బీసీ కులస్తులకు 20మందికి బిసిబందు చెక్కుల పంపిణీ, ఒకరికి రూ.5 లక్షల రైతుబంధు చెక్కు పంపిణీ, గతనెలలో భారీవర్షాల కారణంగా ఏటూరు నాగారం మండలం కొండాయి గ్రామస్తులు వరదల్లో చిక్కుకొని మరణించిన వారి కుటుంబ సభ్యులకు రూ.5లక్షల చొప్పునచెక్కుల పంపిణీ మంత్రి అందచేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బిసికులాల జీవితాల్లో వెలుగులు నింపాలని సీఎం కెసిఆర్ బిసి బంధుపథకం అమలు చేస్తున్నారని, ప్రభుత్వం అందిస్తున్న లక్ష రూపాయలను దుర్వినియోగం చేసుకోకుండా, తెలివితేటలతో ప్రస్తుతం చేస్తున్న వ్యాపారాన్ని పెంపొందించుకోవాలన్నారు. నియోజకవర్గానికి 300మందికి మొదటిదశలో ఎంపికచేసి బుధవారం ములుగు, వెంకటాపూర్ బీసీ కులస్తులకు 20మందికి అందజేశామని కొత్తగూడెం,గంగారం మండలాలకు 31మందికి, మిగతా మండలాలకు మండల ప్రజాప్రతినిధులు అధికారులతో త్వరలో మండల కేంద్రంలోని అందిస్తామని మంత్రి తెలిపారు. భారీవానలు, వరదలు16 మంది ప్రాణనష్టం, ఆస్తినష్టం, పంటనష్టం, జిల్లా వ్యాప్తంగా తీరని చేదు అనుభవాన్ని మిగిలించిందనీ మంత్రి అన్నారు. ఏటూరునాగారం మండలం కొండాయి గ్రామస్తులు వరదల్లోచిక్కుకొని మరణించిన వారికుటుంబ సభ్యులకు రూ.5లక్షలచొప్పున చెక్కుల పంపిణీ చేశామన్నారు. కొండాయి, బూర్గుపేట, మల్యాల దొడ్ల, గ్రామాల ప్రజలకు ఇండియన్ ఆయిల్ సంస్థ బాధిత కుటుంబాలకు 10 లక్షల విలువగల 19 రకాల సరుకులతో కూడిన 1000 కిట్లను మంత్రి చేతుల మీదుగా అందజేశారు.

ఎంపీ కవిత మాట్లాడుతూ ములుగు జిల్లాలో భారీ వర్షాల వలన ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరిగిన గ్రామాల్లో సహాయక చర్యలు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం సరియైన సమయంలో సహాయకచర్యలు చేపట్టి వరద నీటిలో కొట్టుకుపోయిన వారిని గుర్తించి ఎన్‌డిఆర్ఎఫ్ బృందాలచే వారిని కాపాడుకోవడం జరిగిందని ఎంపి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అన్ని కులాల వారిని ఏదో విధంగా కాపాడుకోవాలని ఆశయంతో రాష్ట్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన వారిని గుర్తించి వారికి బీసీబందును అందిస్తుందన్నారు. జిల్లాలో రాష్ట్రప్రభుత్వం ప్రజల ఆరోగ్య బాగుపడే లా జిల్లాకు మెడికల్ కాలేజీని మంజూరు చేయడం ఎంతో సంతోషించదగిన విషయమని ఆమె అన్నారు. రాష్ట్రంలో అనారోగ్యపరంగా కరోనా లాంటి విపత్తులు ఎదురైనావాటిని ఎదిరించే విధంగా మెడికల్ కాలేజీలు, ఆసుపత్రులను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని ఆమె అన్నారు. ఈ సమావేశంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవింద్‌నాయక్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు పళ్ళ బుచ్చయ్య, ఆర్డీవో కే సత్యపాల్ రెడ్డి, జెడ్పిటిసిలు, ఎంపీపీలు, కో-ఆప్షన్ మెంబర్లు , ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

ఆపత్కాలంలో ఆపద్బాంధవుడు సీఎం కేసీఆర్

ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

రాష్ట్రంలోని పేద ప్రజ లు ఆపత్కాలంలో ఉన్నపు డు ఆదుకునే ఆపద్బాంధవుడు సీఎం కెసిఆర్ అని చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భా స్కర్ కొనియాడారు. హన్మకొండలోని అజరా హాస్పిటల్‌కు చీఫ్‌విప్ వెళ్లి బాధిత కుటుంబ సభ్యులకు ఎల్ఓసీని అందజేశారు. కుమార్‌పల్లికి చెందిన విజయ్‌కుమార్ రూ.4 లక్ష రూపాయలు సీఎం సహాయనిధి నుండి ఎల్‌వోసీ మంజూరు చేయించి బాధిత కుటుంబాలకు అందించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రజల ప్రాణాలకు విలువిచ్చి వారి కోసం తాను అహర్నిశలు కృషి చేస్తున్నానని తెలిపారు. ప్రాణపాయ స్థితిలో ఉండి వైద్యఖర్చులు చెల్లించలేని పరిస్థితుల్లో పేద ప్రజ ల కోసం అండగా నిలుస్తానని పేర్కొన్నారు.

యూని సిటీ లే అవుట్ ప్లాట్లు వేలానికి సిద్ధం

కుడా వైస్‌చైర్మన్ షేక్ రిజ్వాన్‌బాషా



నవతెలంగాణ-వరంగల్

కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో ఈనెల 20న ఉదయం 11 గంటల నుండి ఉనికిచర్లలో యుని సిటీకుడా లేఅవుట్ రెసిడెన్షియల్ ప్లాట్లను వేలం వేస్తున్నామని ఈఅవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కుడా వైస్ చైర్మన్ షేక్ రిజ్వాన్‌బాషా కోరారు.బుధవారం ఆయన ధర్మసాగర్ మండలంలోని ఉనికిచర్ల లో చేస్తున్న కుడా లేఅవుట్ ప్లాట్ల రోడ్లు, ఇతర ఏర్పా ట్లను పరిశీలించి సమర్థవంతంగా చేయు టకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రిజ్వాన్ బాషా మాట్లాడుతూ కూడా ఆధ్వర్యంలో ఉనికిచర్ల లో 135 ఎకరాల్లో యుని సిటి వెంచర్‌లో తాగునీరు, వాటర్ ట్యాంక్, అండ ర్ డ్రైనేజీ, 40 ఫీట్ల రోడ్లు, 100 శాతం వాస్తు, అండర్ గ్రౌండ్ కేబుల్ వ్యవస్థ, చిల్డ్రన్ పార్క్, అవె న్యూ ప్లాంటేషన్‌తో ఎంతో అద్భుతంగా కుడా అధికారులు ప్లాట్లను చేయడం జరిగిందని నేషనల్ హైవే ఓఆర్ఆర్ నుండి అతి సమీపంలో అద్భుతమైన రోడ్డు సౌకర్యం కలిగి ఉన్నదని అన్నారు. యుని సిటివెంచర్ తీర్చే దిద్దుతోందని, ప్రస్తుతము 50 ప్లాట్లను వేలం వేయనున్నామని, 200, 300 గజాల ప్లాట్లను తయారు చేయడం జరిగిందని అన్నారు.ఈనెల 20న ఉదయం 11గంటల నుండి ఉనికిచర్లలో జరిగే ప్లాట్ల వేలానికి అన్నిఏర్పాట్లు చేయడం జరిగిందని, వేలంలో పాల్గొనే ఆసక్తి గల వారు రూ.25 వేల డిపాజిట్ చెల్లించాలని, వేలంలో ప్లాట్ రానిచో అట్టి రుసుం వారికి తిరిగి చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో పిఓ అజిత్ రెడ్డి, ఈఈ భీం రావు, యూఏఈ సిద్దార్థ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అబ్బురపడేలా మార్కెట్‌ను తీర్చిదిద్దుతాం

వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

రూ.4.18 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభం



నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ పండ్ల, కూరగాయల మార్కెట్ లను అబ్బురపడే విధంగా అభివృద్ధి చేస్తామని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ అన్నారు. బుధవారం లక్ష్మీపురం కూరగాయల మార్కెట్‌లో రూ.4 కోట్ల 18 లక్షలతో చేపట్టనున్నఅభివృద్ధి పనులకు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ భాగ్యలక్ష్మీతో కలిసి ఎమ్మెల్యే నరేందర్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని వ్యవసాయ మార్కెట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆధీనంలో 4కోట్ల 18 లక్షలవ్యయంతో అధికారుల రీజినల్ ఆఫీస్ నిర్మాణం జరుగుతుందన్నారు. రీజినల్ ఆఫీస్‌కు సంబంధించినటువంటి అన్ని ఆఫీసులో ఈ కార్యాలయంలోనే ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే రూ.28 కోట్లతో ఫ్రూట్ మార్కెట్ నిర్మాణం జరుగుతుందని నూతనంగా మరోకూరగాయల మార్కెట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ రెండిటి మధ్యలో నాన్ వెజ్ మార్కెట్ మరియు వెజ్ మార్కెట్ సైతం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. గతంలో టాయిలెట్స్, రెస్టరూములు లేవని నేడు టాయిలెట్స్ రెస్ట్ రూమ్ హెూటల్ లాంటివి నిర్మించబోతున్నామని ఎమ్మెల్యే తెలిపారు వరంగల్ మార్కెట్ అబ్బురపడే విదంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే తెలిపారు.

ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న పండ్ల మార్కెట్ 28 కోట్లు, నేడు శంకుస్థాపన చేసిన రీజినల్ ఆఫీస్ నాలుగుకోట్ల 68లక్షలు, అదనంగా పండ్ల మార్కెట్ కు మరో 27కోట్లు మొత్తంగా 100 కోట్లతో ఈ మార్కెట్ను అభివద్ధి చేయబోతున్నా మని ఎమ్మెల్యే తెలిపారు. తదనంతరం నూతనంగా నిర్మిస్తున్న పండ్ల మార్కెట్ వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్‌ను ఎమ్మెల్యే పరిశీలించారు. కార్యక్రమంలో ఎనమాముల మార్కెట్ చైర్మెన్ దిడ్డిభాగ్యలక్ష్మి కుమారస్వామి, అడిషనల్ కలెక్టర్ శ్రీవాత్సవ్, మార్కెటింగ్ శాఖ అధికారులు, మార్కెట్ మాజీచైర్మన్లు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్ కూరగాయలు, పండ్లమార్కెట్ చైర్మన్లు, కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు వ్యాపారస్తులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

సాంప్రదాయ వేడుకలకు వేదిక తెలంగాణ : దాస్యం

సంస్కృతి ప్రతిబింబించేలా సంబరాలు : తీజ్ ఉత్సవాల్లో చీఫ్‌విప్



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

సంస్కృతి సంప్రదాయ వేడుకలకు తెలంగాణ వేదికగా నిలుస్తుందని చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. బుధవారం హన్మకొండ రాంనగర్‌లోని బంజారా కాలనీలో గిరిజన సంప్రదాయ పండుగ తీజ్‌ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజన పెద్దలు చీఫ్ విప్‌కు ఘనస్వాగతం పలికారు. ఉత్సవాల్లో పాల్గొన్న చీఫ్‌విప్ గిరిజనుల సంప్రదాయం ప్రకారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత సబ్బండ వర్గాలు తమ సంస్కతి సంప్రదాయాలకు పెద్దపీట వేస్తున్నారని, మన సంస్కతి ప్రతిబింబించేలా సంబరాలు జరుపుకుంటున్నారని ఆయన అన్నారు. తీజ్ ఉత్సవాల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సుగుణాకర్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అరూరి రమేష్ అక్రమ ఆస్తులపై ఈడి విచారణ జరపాలి

నవతెలంగాణ-వర్ధన్నపేట

బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అక్రమ ఆస్తులపై ఈడి వెంటనే విచారణ జరపాలని కాంగ్రెస్ ఏఐసీసీ సభ్యులు బక్క జడ్సన్ అన్నారు. బుధవారం ఎన్ఫోర్స్ డైరెక్టర్ హైదరాబాదులో ఆయన ఆ స్తులపై విచారణ జరపాలంటూ ఫిర్యాదు చేశారు. అనం తరం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సంద`ర్భంగా ఆయన మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అక్రమ ఆస్తులపై ఈడికి ఫిర్యాదు చేసినట్లు బక్క జడ్సన్ తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వర్ధన్నపేట అసెంబ్లీ నియోజకవర్గంలో నాడు కాంట్రాక్టర్ గాఉన్నటువంటి ఆరూరి రమేష్ టిఆర్ఎస్ అసెంబ్లీ అభ్య ర్థిగా 2014 ఎన్నికలలో, 2018 ఎన్నికలలో సమర్పించిన ఎ న్నికల కమిషన్‌కు సమర్పించిన అఫిడవిట్లో ఆస్తుల వివరా లు ఎలా పెరిగాయో విచారణ చేయాలని, ఎమ్మెల్యేగా గెలిచి న అనంతరం భూ కబ్జాలు చేస్తూ అక్రమ ఆస్తులు సంపా దించారని అక్రమఆస్తుల నిరోధకశాఖ సంస్థ డైరెక్టర్ దర్యా ప్త జరపాలని కోరినా పట్టించుకోలేదన్నారు.

డెంగ్యూ బాధితుల రక్త నమూనాల సేకరణ



'నవతెలంగాణ' వార్తపై కలెక్టర్ సీరియస్

డీఎంహెచ్ఓ, మెడికల్ సిబ్బంది పరిశీలన

రెండు ల్యాబ్ సెంటర్లు సీజ్

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలోని నాగ వీధి సమీపం ఫైడ్ బాన్ కాలనీలో బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్. డిప్యూటీ డి ఎం హెచ్ ఓ కొమురయ్య. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఉమాదేవి. పరిశీలించారు. కాలనీలో జ్వరాలతో బాధపడుతున్న వారి రక్త నమూనాలను సేకరించారు. విజంభిస్తున్న డెంగ్యూ కేసులు అనే వార్త బుధవారం **'నవతెలంగాణ'** పత్రికలో ప్రచురణ కాగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా స్పందించారు. ఉదయం 7 గంటలకే జిల్లా వైద్య ఆరోగ్య శాఖఅధికారి తో పాటు మరో నలుగురు అధికారులను మండల కేంద్రంలోని ఫైడ్ బాన్ కాలనీకి పంపించారు. వచ్చిన బందం ఆ కాలనీలో ఇంటింటికి వెళ్లి రక్త నమూనాలను సేకరించారు. అనంతరం డిఎంహెచ్ ఓ డాక్టర్ శ్రీరామ్ మాట్లాడుతూ కాలనీలో అపరిశుభ్రంగా ఉండటం వల్ల దోమలు ఈగలు భారీగా ఉన్నాయ న్నారు. ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని పరీక్షలు ఉన్నాయన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే 23 రకాల టెస్టులు చేస్తామన్నారు. నాలుగు రోజులపాటు ఈ కాలనీలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి ఒక్కరి రక్త నమూనాలను తీసి పరీక్షలు చేస్తామన్నారు. ప్రజలు పరిశుభ్రత పాటించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఇద్దరు వైద్యులు అందుబాటులో ఉంటారని తమ సిబ్బంది కూడా ఉంటారన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి రావాలన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ అనూష జిల్లా మానిటరింగ్ ఆఫీసర్ రాజయ్య. భాషానాయక్ పాల్గొన్నారు

గణపురంలో రెండు ల్యాబ్ సెంటర్లు సీజ్







గణపురం

మండల కేంద్రంలో అనుమతి లేకుండా నడుస్తున్న రెండుల్యాబ్ సెంటర్లను సీజ్ చేసినట్లు డిఎంహెచ్ ఓ డాక్టర్ శ్రీరామ్ తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోనీ వినయ్ హాస్పిటల్. స్వాతి డయాగ్నోస్టిక్ సెంటర్లు ఎలాంటి అనుమతి లేకుండా టెస్టులు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. రక్త కణాలు తగ్గకున్న తగ్గినట్లు చూపించడం. తప్పుడు పరీక్షలు చేసి ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడంతో సీజ్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ల్యాబ్ సెంటర్లో శిక్షణ పొందిన డి ఎం ఎల్ టి. ఒక డాక్టరుఉండాలన్నారు. ఇందులో ఎవరు లేకుండానే రక్త పరీక్షలు చేయడం వల్ల తాము సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ కొమురయ్య ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఉమాదేవి, డాక్టర్ అనూష, జిల్లా మానిటరింగ్ ఆఫీసర్ రాజయ్య, భాషానాయక్ ఉన్నారు.

ఓటు ప్రాముఖ్యతపై ప్రణాళికాబద్ధంగా ప్రచారం నిర్వహించాలి

రెండవ ఓటరు జాబితా సవరణపై
విస్తృత ప్రచారం కల్పించాలి
అర్హులందరికి నూతన ఓటు హక్కు కల్పించాలి
జాయింట్ ఎన్నికల ప్రధాన అధికారి
సర్ఫరాజ్ అహ్మద్

నవతెలంగాణ-భూపాలపల్లి



ఓటు ప్రాముఖ్యతపై ప్రణాళికాబద్ధంగా ప్రచారం చేయాలని జాయింట్ ఎన్నికల ప్రధాన అధికారి సర్ఫరాజ్ అహ్మద్ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికలపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నిర్వాహణ సమీపిస్తున్న నేపథ్యంలో అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఓటరు టర్న్ ఔట్ పెరిగే దిశగా అవగాహన కార్యక్రమాల నిర్వహణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని, ప్రజల్లోకి ఎన్నికల కమిషన్ సందేశం విస్తృతంగా వెళ్ళేలా వినూత్న రీతిలో ప్రచారం చేయాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధి ఓటరు టర్న్ ఔట్ పెంచేందుకు అనుసరించే వ్యూహం, చేపట్టే కార్యక్రమాలపై నివేదిక సమర్పించాలని అన్నారు. పట్టణ ప్రాంతాల్లో సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో స్థానిక పరిస్థితుల కనుగుణంగా ప్రచారం చేపట్టాలని అన్నారు. జిల్లాలోని విద్యా సంస్థలో ప్రత్యేక ఎలక్టోరల్ క్లబ్స్ ఏర్పాటుచేయాలని, ఓటరు ప్రాముఖ్యతపై ప్రచారం కల్పించాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నూతన ఓటరు నమోదు అంశంలో లింగ నిష్పత్తి 790 మాత్రమే ఉందని, దీనిపై ప్రత్యేక శ్రద్ధ వహించి నూతన మహిళా ఓటర్ల నమోదు విస్తతంగా జరిగేలా చూడాలని అన్నారు. ప్రతి పోలింగ్ బూత్ వారిగా ఓటరు జాబితాలో లింగ నిష్పత్తి గమనించి తక్కువ ఉన్న ప్రాంతాల పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. జిల్లాలో నూతనంగా మంజూరు చేసిన ఓటర్లకు ఓటర్ గుర్తింపు కార్డులు ముద్రించి అందిం చాలని అన్నారు. జిల్లాలో నూతనంగా మంజూరు చేసిన ఓటర్లు, ముద్రించిన ఓటర్ గుర్తింపు కార్డులు, పంపిణీ పై జిల్లా ఎన్నికల అధికారులు దష్టి సారించాలని, ఆగస్టు 15 నాటికి మంజూరు చేసిన ఓటర్లు గుర్తింపు కార్డు త్వరగా ముద్రణ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన ప్రింటర్లతో సమన్వయం చేసుకొని త్వరగా పంపిణీ చేసేలా చూడాలని అన్నారు. జిల్లాలో మూడవ జెండర్ ఓటరు నమోదుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. రెండవ విడత ఓటర్ జాబితా సవరణలో భాగంగా డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదల కంటే ముందు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వ హించాలని, రెండవ ఓటరు సవరణ షెడ్యూల్ పై సమా చారం అందించాలని అన్నారు. ఆగస్టు 21న విడుదల చేస్తా మని, సెప్టెంబర్ 19 లోపు అభ్యంతరాలు, నూతన ఓటరు నమోదు దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ.. భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలో తక్కువ ఓటింగ్ జరిగే ప్రాంతాలు, అక్కడ మెరుగు పర్చేందుకు ప్రత్యేక ప్రణాళిక తయారు చేశామని అన్నారు. భూపాలపల్లి జిల్లాకు సంబంధించి ఆన్‌లైన్ వివరాల నమోదులో సాంకేతిక సమస్యలు ఉన్నాయని, వాటిని సంబంధిత అధికారులకు సమాచారం అందించామని అన్నారు. ఈ సమావేశంలో ఆర్‌డీఓ రమాదేవి, స్వీప్ నోడల్ అధికారి జెడ్పీ సిఈఓ ఎల్ విజయలక్ష్మి, అబ్బాస్, నవీన్, ఇతర అధికారులు, సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి రూ.35.78 కోట్లు మంజూరు

ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ధన్యవాదాలు
ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి



భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలో పంచాయతీ రాజ్ రోడ్ల నిర్మాణ పనులకు దాదాపు 35.78కోట్ల నిధులు ప్రభుత్వం మంజూరు చేసిందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం అడిగిన వెంటనే నిధులను కేటాయించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ,జిల్లా ఇన్‌చార్జి మంత్రి సత్యవతి రాథోడ్‌కు ఎమ్మెల్యే గండ్ర ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు మంజూరు అయిన పనులను త్వగతిన వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా రూ.19.78కోట్ల పనులు మంజూరు చేశామని, రేగొండ మండలం నిజాంపల్లి నుంచి గాంధీ నగర్ వరకు 2.50 కి.మీ మేర బిటీ రోడ్డు పునరుద్ధరణ కోసం రూ. 156లక్షలు, కొడవటంచ గ్రామం నుంచి చిట్యాల మండలం చల్లగరిగా గ్రామాల మధ్య బీటీ రోడ్డు(2కిమీ) పునరుద్ధరణ కోసం రూ.72లక్షలు మంజూరు చేసినట్టు తెలిపారు. ఆర్అండ్‌బీ రోడ్డు పెద్దకోమటిపల్లి నుంచి కోర్కిశాల వరకు బీటీ రోడ్డు(4కిమీ)పునరుద్ధరణ పనులకు రూ.200లక్షలు, రూ.10లక్షలతో శాయంపేట మండల కేంద్రం నుంచి పెద్దకోడేపాక వరకు ప్రత్యేక మరమ్మతుల కోసం నిధులు కేటాయించారని తెలిపారు. భూపాలపల్లి మండలం నెరేడుపల్లి నుంచి చిట్యాల మండలం నైన్ పాక గ్రామాల మధ్య (3.80కిమీ) నూతన బీటీ రోడ్డు రోడ్డుకు రూ.220లక్షలు, మొగుళ్లపల్లి మండలం రంగాపురం నుండి చిట్యాల మండలం చల్లగరిగా గ్రామాల మధ్య నూతన వంతెన నిర్మాణానికి రూ.650 లక్షలు, మొగుళ్లపల్లి మండలం ఇస్సిపేట గ్రామం నుంచి వాగోడ్డుపల్లి గ్రామానికి బీటీ పనుల కోసం రూపాయలు 120 లక్షలు కేటాయించామన్నారు. భూపాలపల్లి మండలం గొర్లవీడు నుంచి నాచారం గ్రామాల మధ్య నాలుగు కిలో మీటర్ల మేర రోడ్డు నిర్మాణానికి 300 లక్షలు, శాయంపేట మండలం హుస్సేన్‌పల్లి నుంచి మైలారం పెద్ద చెరువుకి (2.40కిమీ) రోడ్డు పనులకు రూ.160 లక్షలు కేటాయించినట్టు చెప్పారు. త్వరితగతిన పనులు చేపట్టి పనులు పూర్తి చేస్తామని తెలిపారు.

సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి

సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి సుధాకర్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



ప్రభుత్వం సెకండ్ ఏఎన్ఎం లతో అనేక రకాల పనులు చేయిస్తూ వాళ్ల శ్రమను ప్రభుత్వం దోపిడీ చేస్తుందని, వెంటనే వారిని రెగ్యులర్ చేయాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి సుధాకర్, జిల్లా నాయకుడు ఆకుదారి రమేష్ అన్నారు. సెకండ్ ఏఎన్ఎం లను ఎలాంటి షరతులు లేకుండా రెగ్యులర్ చేయా లని కోరుతూ రెండవ రోజు బుధవారం జిల్లా కేంద్రం లోని కలెక్టర్ కార్యాలయం ముందు నిరవధిక సమ్మె నిర్వహించారు. కాగా వారికి సిఐటియు సంఘీ భావం తెలిపి వారు మాట్లాడారు.

గత 20 సంవత్సరాల నుంచి చాలీచా లని వేతనాలు తీసుకుంటూ ప్ర భుత్వం ప్రవేశపెట్టిన ఎలాంటి పథకాలైన మరియు ప్రజల ఆరోగ్యాలను కాపాడడంలోనూ ప్రతిరోజు 30 రకాల ఆన్లైన్ చేస్తూ శ్రమదోపిడికి గురవుతున్నారని అన్నారు. అనేక సంవత్సరాల నుంచి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సెకండ్ ఏఎన్ఎంతోపాటు, ఈసీ ఆర్ బీఎస్‌కేతో పాటు వివిధ రకాల ఏఎన్ఎం లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని పోరాటాలు చేశామని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి అందరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్లు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పనిచేస్తున్న కాంట్రాక్టు,ఔట్సోర్సింగ్ ఏఎన్ఎంలను ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించే వరకు పోరాటం కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ,2వ ఏఎన్ఎంలు సరళ, సునీత, ఆదిలక్ష్మి కష్ణవేణి, సుజాత, మహేశ్వరి, చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు
బొడ్డు స్మరణ్, కుమ్మరి రాజ్ కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



జిల్లాలో నెలకొన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొడ్డు స్మరణ్ రాజ్ కుమార్ కోరారు. బుధవారం భూపాలపల్లి తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 5 రోజులపాటు సైకిల్ యాత్రలో నిర్వహించినట్టు తెలిపారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, పెండింగ్ మెస్, కాస్మోటిక్ చార్జీలను వెంటనే విడుదల చేయాలని కోరారు. పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గురుకురాలకు సొంత హాస్టల్ భవనాలు ఏర్పాటు చేయాలని, విద్యార్థులందరికీ సకాలంలో బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. కళాశాల హాస్టళ్లకు సంబంధించి సొంత భవనాలు ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్లతో ఎస్ఎఫ్ఐ సైకిల్ యాత్ర చేసినట్టు తెలిపారు. జిల్లాలోని ఖాళీగా ఉన్న ఎంఈఓ పోస్టులు భర్తీ చేసి, ఖాళీ ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని అన్నారు. ప్రతి విద్యా సంస్థలో టాయిలెట్స్ నిర్మించి,స్కావెంజర్స్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు రిత్విక్, విజయ్, సంఘమిత్ర కాలేజీ కమిటీ సభ్యులు రాజ్ కుమార్, అశోక్, తరుణ్ దేవరాజ్, తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఏఎన్ఎంలను యదావిధిగా పర్మినెంట్ చేయాలి

మంత్రి సత్యవతి రాథోడ్‌కు
వినతిపత్రం అందజేత

నవతెలంగాణ - ములుగు



వైద్య ఆరోగ్యశాఖలో గత 20 సంవత్సరాల నుండి కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఏఎన్ఎంలను యధావిధిగా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రెండో రోజు బుధవారం సమ్మె కొనసాగింది. చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ములుగుకు వచ్చిన స్త్రీ శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌కు సీఐటీయూ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతు సెకండ్ ఏఎన్ఎంల సమస్యల ను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ మాట్లాడుతూ కాంట్రాక్టు పద్ధతిలో పని చేస్తున్న రెండవ ఏఎన్ఎంలు, గత రెండు దశాబ్దాలుగా రెగ్యులర్ కాకుండ,సమాన పనికి సమాన వేతనం అమలు కాకుండా, ఇతర అన్ని సమస్యలు పరిష్కారం కాకుండ నిర్లక్ష్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల 1520 ఏ ఎన్ఎం పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేస్తూ రాత పరీక్ష నిర్వహించాలని, ఇంగ్లీషులో పరీక్ష ఉంటుందని,49 సంవత్సరాలు దాటిన వారికి అవకాశం కల్పించకుండో నిబంధనలు పెట్టడం అత్యంత దారుణమన్నారు. ఈ నోటిఫికేషన్ ను వెంటనే బేషరతుగా రద్దు చేసి కాంట్రాక్టు ఏఎన్ఎంలందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు మంజుల, జమున రాణి, కౌసల్య, భాగ్య, లలిత, ఉషా, తిరుమల, నర్సమ్మ రమ, సుజాత, తిరుపతమ్మ, సులోచన, అనురాధ తదితరులు పాల్గొన్నారు.



ఉపాధి సొమ్ము

యాడపాయే... ?

ఆందోళనలో కూలీలు.. విచారణ చేపట్టిన ఏపీడీ

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండుటెండకు సైతం ఓర్చుకొని ఉపాధి పనులకు వెళ్ళితే సకాలంలో కూలి వేతనాలు రాలేదని సంబంధించిన మండల అధికారులకు పలుమార్లు విన్నవించగా మీ డబ్బులు ఎప్పుడో మీ బ్యాంకు ఖాతాల్లో పడ్డాయని చెప్పడంతో పరుగో పరుగని కూలీలు బ్యాంకులు, పోస్టాపిస్ వద్దకు వెళ్లి చూడగా తమ సొమ్ము జమైనట్లుగా కనిపించడం లేదని కూలీలు ఆందోళన వ్యక్తం చేశారు. చేసేదేమీలేక జిల్లా ఉన్నతాధికారులను ఆశ్రయించారు. దీంతో ఉన్నతాధికారులు విచారణకు ఆదేశించారు. విచారణలో సైతం కూలీలకు సొమ్ము జమైనట్టు చూపిస్తోందనడంతో కూలీలు లబోదిబోమంటున్న పరిస్థితి. అసలు ఆ ఉపాధి కూలీల సొమ్ము యాడపాయే ? అని పలువురు ప్రశ్నిస్తున్నారు.

వలస కూలీలను నివారించడానికి గత కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో భాగంగా మండలంలోని ఇప్పలపల్లి గ్రామంలో 2022-23లో 39మంది కూలీలు చెరువులు, కుంటలు, అడవులలో కందకాలు, గుంతలు తదితర ఉపాది పనులు చేపట్టారు. ఒక్కొక్క కూలికి రెండు వారాల నుంచి నాలుగు వారాల వరకు దాదాపు రూ.3లక్షల వరకు ఉపాధి డబ్బులు రానున్నట్టు తెలుస్తోంది. నెలలు గడుస్తున్నా సొమ్ము రాకపోవడంతో భారత యువజన సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్ ఆధ్వర్యంలో 14-11-2022, 8-5-2023 రెండు సార్లు భూపాలపల్లి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్టు చెప్పారు. దీంతో కలెక్టర్, ఉపాది జిల్లా ప్రాజెక్టు అధికారి ఆదేశాల మేరకు బుధవారం ఇప్పలపల్లి గ్రామ పంచాయతీలో ఏపీడీ మంజుల దేవి,రాజేందర్ విచారణ చెపపట్టారు.ఉపాధి కూలి డబ్బులు పడని కూలీల బ్యాంకుల స్టేట్ మెంట్లు, ఆధార్ కార్డులు తమకు అందజేయాలని కోరారు. పూర్తిస్థాయిలో రికార్డులు పరిశీలించి కూలీలకు న్యాయం జరిగేలా చూస్తామని అధికారులు హామీ ఇచ్చారు.

మరుగు దొడ్ల బిల్లుల సంగతేంటీ ?

ఇదే గ్రామంలో 2018లో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా దాదాపు 34 మంది లబ్దిదారులు ఇంకుడు గుంతలు, మరుగు దొడ్లు నిర్మాణం చేపడితే బిల్లులు మజూరు చేయలేదని ఏపీడీకి విన్నవించారు. బిల్లులు సకాలంలో అందక కొందరు సగం నిర్మాణం మాత్రమే చేశారని, నిర్మాణం పూర్తి చేసిన వారికి సైతం బిల్లులు ఇవ్వలేదని చెప్పారు. పాత వాటికి బిల్లులు రాక,కొత్తవి మంజూరు చేయకపోవడంతో తాము ఇబ్బందులకు గురివుతున్నట్టు గ్రామస్తులు వాపోతున్నారు. అధికారుల వెంట ఎంపీటీసీ ఏనుగు నాగరాని లక్ష్మీనారాయణ, కార్యదర్శి సరితా, ఉపాధి హామీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



పస్రా పంచాయతీ 8వ వార్డు పరిస్థితి ఇదీ ?

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పస్రా గ్రామపంచాయతీ 8వ వార్డు పరిస్థితి అత్యంత దారుణంగా ఉందని వార్డు ప్రజలు బుర్ర శ్రీను కడారి నాగరాజు బుధవారం నవతెలంగాణకు తెలిపారు. మేడారం ఆర్అండ్‌బీ రహదారి వెంట జిల్లా పరిషత్ హై స్కూల్ పక్కన ఉన్న ఈ వీధి ఏమాత్రం వర్షం పడినా మనుషులు నడిచేందుకు కూడా వీలు కాదని తెలుపుతున్నారు. పాఠశాల పక్కనే ఉండడం వల్ల అత్యధికంగా ఈ వీధి నుండి విద్యార్థులు బురదలోనే ప్రయాణిస్తుంటారని తెలుపుతున్నారు. అనేక వాహనాలు ఇదే మార్గం గుండా రాకపోకలు సాగిస్తుండడంతో సమస్య జటిలమవుతోందని వాపోతున్నారు. మారుమూల వీధులను సీసీ రహదారులుగా మారుస్తున్న తరుణంలో పాఠశాల పక్కనే ఉన్న ఈ రహదారిని పంచాయతీ అధికారులు సీసీగా మార్చకపోవడంలో ఆంతర్యం ఏంటో అర్థం కావట్లేదని వాపోతున్నారు. ప్రజా ప్రతినిధులు అధికారులు పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయాలని వార్డు ప్రజలు కోరుతున్నారు.



మణిపూర్ ఘటనకు నిరసనగా శాంతియుత ర్యాలీ

నవతెలంగాణ-గోవిందరావుపేట

మణిపూర్‌లో జరుగుతున్న హింసకాండ మారణ హోమం మహిళలపై దాడులు ఆపాలని కోరుతూ ఈనెల 18న మండలంలో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు సిస్టర్ మరియా మన్మథ తెలిపారు. బుధవారం మండలంలోని పస్రా గ్రామంలో విలేకర్లతో సిస్టర్ మరియా మన్మథ మాట్లాడారు. మణిపూర్‌లో కుకి గిరిజన మహిళల నగ్న ఊరేగింపు సామూహిక అత్యాచారాలను నిరసిస్తూ ఈ శాంతి ర్యాలీ నిర్వహిస్తున్నామని అన్నారు. మండల మహిళా సంఘాలు ఐక్య క్రైస్తవ సంఘాలు సిఆర్ఐ సంఘాలు మానవతావాద ప్రజా సంఘాలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, మేధావులు, ప్రజాస్వామ్యవాదులు ఈ ర్యాలీలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కుల మతాలకు అతీతంగా ప్రజాస్వామ్యబద్ధంగా ఈ శాంతిర్యాలీని నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరు ర్యాలీలో పాల్గొని మణిపూర్ ఘటనపై నిరసన ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ ర్యాలీ 18న ఉదయం 9 గంటలకు మండలంలోని పస్రా సెయింట్ మేరీస్ పాఠశాల నుండి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం వరకు నిర్వహిస్తామన్నారు. సోషల్ యాక్టివిటీస్ కోఆర్డినేటర్ నిమ్మగడ్డ మహేశ్వరి ఉన్నారు.



త్వరలోనే వర్కింగ్ జర్నలిస్టులందరికి

ఇండ్ల స్థలాలు

జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రణాళిక షురూ..
ఎవరు అపోహ చెందొద్దు.. ఐకమత్యంతో ఉండాలి
టీయూడబ్ల్యూజే హెచ్- 143
రాష్ట్ర కార్యదర్శి తడక రాజ్ నారాయణ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జయశంకర్ భూపాలపల్లిలో పనిచేసే వర్కింగ్ జర్నలిస్ట్ లందరికి త్వరలోనే ఇళ్ళ స్థలాలు మంజూరు కానున్నాయని, ఎవరు అపోహా చెందవద్దని టి యు డబ్ల్యూ జే - హెచ్ 143 రాష్ట్ర కార్యదర్శి తడక రాజ్ నారాయణ తెలిపారు... బుదవారం జిల్లా కేంద్రంలో టీయూడబ్ల్యూజే హెచ్ 143 జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు వంశీకష్ణ, టెంజు అధ్యక్షులు అంబాల సంపత్ ఆధ్వర్యంలో ఇండ్ల స్థలాలు రాని వర్కింగ్ జర్నలిస్ట్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సంఘం రాష్ట్ర కార్యదర్శి తడక రాజ్ నారాయణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు... ఇళ్ళ స్థలాల కోసం సంఘం చేసిన కషిని వివరించారు. ఇంకొన్ని రోజుల్లోనే వర్కింగ్ జర్నలిస్ట్ లకు ఇళ్ళ స్థలాలు రాబోతున్నాయని, దానికి సంబంధించిన ప్రణాళిక మొత్తం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మొదలైందని తెలిపారు. జర్నలిస్టులు ఎవరూ అపోహాలకు పోకుండా ఐకమత్యంతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్‌లు అల్లం హరి, స్వామి, సమ్మయ్య,రమేష్ ,సుదాకర్, ప్రవీణ్,తిరుపతి, చిరంజీవి, రంజిత్, వెంకట స్వామి, వలి, నరేందర్,రవీందర్, రవి, రమేష్, రాంబాబు, సుధాకర్, మధు, భుమిరెడ్డి, జగన్, శ్రీనివాస్, సతీష్ ,సత్యనారాయణ, సుమన్,మురళి, తదితరులు పాల్గొన్నారు.



బుర్ర రమేష్ గౌడ్‌కు ఆత్మీయ సన్మానం

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

జిల్లా ఉమ్మడి గౌడ సంఘాల జేఏసీ చైర్మన్ గా నియమితులైన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్ ఇటీవలే నూతనంగా నియమితులై మొట్ట మొదటిసారిగా మొగుళ్లపల్లి మండల కేంద్రానికి విచ్చేసిన సందర్భంగా జిల్లా ఉమ్మడి గౌడ సంఘాల జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల మహేందర్ గౌడ్ నేతత్వంలో గౌడ సొసైటీ నాయకులు బత్తిని రమేష్ గౌడ్, బత్తిని శంకరయ్య గౌడ్, బత్తిని స్వామి గౌడ్ లు బుధవారం ఆత్మీయంగా శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బుర్ర రమేష్ గౌడ్ మాట్లాడుతూ బహుజన రాజ్యాధికారానికై బాటలు వేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకొని ఆగస్టు 18న గౌడ కులస్తులు పెద్ద ఎత్తున సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను నిర్వహించుకోవాలని కోరారు. అనంతరం ఉమ్మడి గౌడ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటాన్ని ఆయన మొగుళ్ళపల్లి గౌడ సంఘం సొసైటీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు బత్తిని కష్ణ గౌడ్, బత్తిని సంపత్ గౌడ్, బత్తిని సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వివాహిత అదృశ్యం

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలోని దుబ్బ గూడెంకు చెందిన ఓ వివాహిత మహిళా అదశ్యం అయ్యింది. ఎస్సై రాజ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని దుబ్బగూడెంకు చెందిన నేరేడుకొమ్ము శ్రావణి (25) అనే వివాహిత మహిళా మంగళవారం రాత్రి ఇంట్లో నుండి వెళ్ళిపోయింది. కాగా భర్త నేరేడు కొమ్ము గోపాల్‌రావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజ్‌కుమార్ తెలిపారు.

చికిత్స పొందుతూ రైతు మృతి



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని మోత్యా తండాకు చెందిన భూక్య రవి (35) గత పది రోజుల క్రితం పొలానికి గడ్డిమందు పిచికారిచేసి తీవ్రఅస్వస్థతకుగురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మతి చెందిన సంఘటన మండలంలోని మోత్య తండాలో చోటు చేసుకుంది.మతుని తండ్రి ఈర్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.స్థానిక ఎస్సై ఇమ్మడి వీరభద్ర రావు వివరాల ప్రకారం రవి గత పదిరోజుల క్రితం పొలానికి గడ్డి మందు పిచికారి చేశాడు. ఈ క్రమంలో ఆయన తీవ్ర అస్వస్థతకుగురయ్యాడు. వెంటనే హనుమకొండలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో ఈనెల 8న హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందాడు. మృతుని తండ్రి ఈర్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఇమ్మడి వీరభద్రరావు తెలిపారు.

బీసీ కళాశాల హాస్టళ్లలో సీట్ల సంఖ్య పెంచాలి



నవతెలంగాణ-నర్సంపేట

బీసీ కళాశాల హాస్టళ్లలో సీట్ల సంఖ్య పెంచాలని ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ డిమాండ్ చేశారు. బుధవారం హాస్టల్ ఎదుట ఆందోళన చేపట్టి నరేష్ మాట్లాడారు. నర్సంపేట పట్టణానికి దూర ప్రాంతాల నుంచి చదువులకోసం వస్తున్నారని హాస్టళ్లలో సీట్లు లేకపోవడం వల్ల రాకపోకలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. బీటెక్, బీఫార్మసీ, డిగ్రీ, పీజీ, ఇంటర్ చదువుతున్న విద్యార్థులకు హాస్టళ్లలో వసతికి సీట్లు లేకపోవడం వల్ల చదువులను అర్థాంతరంగా స్వస్తి పలుకాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. వెటనే కళాశాల హాస్టళ్లలో సీట్ల సంఖ్యను పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిద్ధు, ప్రశాంత్, ప్రవళిక, గంగ, అమూల్య, రమ్య, ఎండీ.హరిమ, శాంతి, వసంత, ప్రియాంక, మేఘనలు పాల్గొన్నారు.

మహిళలకు వడ్డీ లేని రుణాలు : కాంగ్రెస్

నవతెలంగాణ-చెన్నారావుపేట

మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించే బాధ్యత కాంగ్రెస్ పార్టీ దేనని బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్ అన్నారు. ఏఐసీసీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు బుధవారం మండల పరిధిలోని ఖాదర్‌పేటలో నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షుడు రూపిక శ్రావణ్ కుమార్, మండల యూత్ అధ్యక్షుడు బండి హరీష్ ఆధ్వర్యంలో గడప గడపకు యూత్ కాంగ్రెస్ ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంద యాకయ్య గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. దళితబంధు, గృహలక్ష్మి, బీసీ బంధు కార్యక్రమాలు మరోసారి ప్రజలను మోసం చేస్తూ ఎన్నికలలో లబ్ధి పొందడం కొరకే ఈ పథకాలను తీసుకువచ్చి మరోమారు ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఏకకాలంలో 2లక్షల ఋణమాఫీ, రైతులకు రైతులకు రైతుభరోసా ద్వారా పెట్టుబడి సాయంగా రూ.15వేలు, రూ.12వేలు కౌలు రైతులకు, ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద రూ.5 లక్షలతో ఇల్లు కట్టించి పేద కుటుంబాన్ని ఆదుకుంటుందన్నారు. వృద్ధులకు, వితంతువులకు రూ.4వేల పెన్షన్, యువతీ యువకులకు రూ.3వేల నిరుద్యోగ భతి, లక్ష ఉద్యోగాల భర్తీ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అమలు చేస్తుందని వివరిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కూస వెంకట్‌రెడ్డి, కూస సుదర్శన్, బీసీ సెల్ మండల ఉపాధ్యక్షులు పెండ్లి రాజేందర్, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కందిక ప్రవీణ్ కుమార్, మంద విజయ్, మైదం రాకేష్, గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సూరయ్య, పేంతల రాజు, రాజ్ కుమార్, రాజశేఖర్, కేషపాక మల్లయ్య, ఐలయ్య, అశోక్, చాపల మధు తదితరులు పాల్గొన్నారు.

టీఎంహెచ్‌పీఎస్‌వీ రాష్ట్ర అధ్యక్షుడిగా మహబూబ్ పాషా



నవతెలంగాణ-నడికూడ

తెలంగాణ ముస్లిం హక్కుల పోరాట సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా హన్మకొండ జిల్లా నడికూడ మండలం కౌకొండ గ్రామానికి చెందిన మహమ్మద్ మహబుబ్‌పాషాను నియమించినట్లు తెలంగాణ ముస్లిం హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు మహ్మమద్ ఫయాజుద్దీన్ తెలిపారు. మహబుబ్‌పాషా కాకతీయ యూనివర్సిటీలో రాజనితిశాస్త్రంలో పీహెచ్ డీ చేస్తు విద్యార్థుల సమస్యలపై అలాగే ముస్లింల హక్కుల కోసం పోరాటం చేస్తున్నందున అతని సేవలను గుర్తించి మహబుబాషా తెలంగాణ ముస్లిం హక్కుల పోరాట సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షునిగా నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మహబుబ్ పాషా మాట్లాడుతూ నాపై విశ్వాసం ఉంచి నన్ను తెలంగాణ ముస్లిం హక్కుల పోరాటసమితి విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుని నిగా నియమించి నందుకు నేను విద్యార్థుల, ముస్లిం హక్కుల సాధన కోసం అహర్నిశలు కషి చేస్తానని సంఘం వ్యవస్థాపాక రాష్ట్ర అధ్యక్షులకు, అలాగే నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి, రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి ప్రత్యేక కతజ్ఞతలు, ధన్యవాదములు తెలిపారు.

సర్పంచ్ కుటుంబానికి భరోసాగా

నవతెలంగాణ-చెన్నారావుపేట

ఇటీవల మండల పరిధిలోని పాపయ్యపేట గ్రామంలో మతి చెందిన గ్రామ సర్పంచ్ ఉప్పరి లక్ష్మి భర్త వెంకటేశ్వర్లు కుటుంబాన్ని బుధవారం బహుజన ఐక్య వేదిక నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్ గుండాల మదన్ కుమార్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి మృతుని చిత్రపటానికి నివాళులర్పించి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ పరామర్శలో బహుజన ఐక్య వేదిక నియోజకవర్గ కో-కన్వీనర్,బిసి సంఘంనాయకులు ద్యాగల శ్రీనివాస్,తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు హంస విజయరామరాజు, బహుజన ఐక్య వేదిక నియోజకవర్గ కో-కన్వీనర్, బీఎస్పీ నాయకుడు ఒంటరి రాములు,బుల్లెట్ వెంక న్న స్వామి, ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

పద్మశాలీ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని పద్మశాలి సంఘం సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశం లో బాగంగా నూతన కార్యవర్గాన్ని సభ్యులందరి ఆధ్వర్యం లో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షులుగా గోనే సంపత్, గౌరవ అధ్యక్షులుగా బాసాని రామస్వామి, గడుదాసు వీరస్వామి, ఉపాధ్యక్షులుగా బాసాని సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శిగా గోనే సంపత్, ఉప కార్యదర్శిగా ఆడెపు ప్రభాకర్, కోశాధికారిగా బాసాని బిక్షపతి, ఉప కోశాధికారిగా గుడ్ల రామ్మూర్తి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు గోనె సంపత్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి సంఘం అధ్యక్షుడిగా మూడుసార్లు ఏకగ్రీవంగా ఎన్నిక చేసినందుకు కతజ్ఞతలు తెలుపుతూ, సంఘం అభివద్ధికి చేయవలసిన పనులు అందరి సహకారంతో పూర్తి చేస్తానని అన్నారు.ఈ సమావేశం లో కార్యవర్గ సభ్యులు,సభ్యులు పాల్గొన్నారు.

మాజీ ప్రధాని వాజ్‌పేయి వర్ధంతి

నవతెలంగాణ-కాశిబుగ్గ

భారత మాజీ ప్రధాని బహుముఖ ప్రజ్ఞాశాలి అటల్ బిహారీ వాజ్ పాయ్ వర్ధంతి వేడుకలను బుధవారం ఓ సిటీలోని బిజెపి రాష్ట్ర నాయకుడు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు క్యాంప్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రదీప్ రావు వాజ్‌పాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశాన్ని అణ్వస్త్ర దేశంగా మలిచిన ఘనత వాజ్‌పాయ్‌కే దక్కుతుందన్నారు. దేశానికి అందించిన సుపరిపాలనకు గుర్తుగా వాజ్ పాయ్ జన్మదినన్ని పురస్కరించుకొని డిసెంబర్ 25 తేదీన సుపరిపాలన దినోత్సవం జరుపుకుంటున్నామని గుర్తు చేశారు.

తహశీల్దార్‌ను కలిసిన లంబాడ ఐక్యవేదిక నేత

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండలో బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ రాజ్ కుమార్ ను, డిప్యూటీ తహశీల్దార్ రవిని వరంగల్ ఉమ్మడి జిల్లా లంబాడి ఐక్యవేదిక యూత్ అధ్యక్షులు బోడ శ్రీకాంత్‌నాయక్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో నెక్కొండమండల యూత్ అధ్యక్షులు భూక్య శరత్ నాయక్, నాయకులు భూక్య జగన్, సురేష్, బోడ ప్రవీణ్, రామ్ పాల్గొన్నారు.

ఘనంగా పోచమ్మ బోనాల వేడుకలు

నవతెలంగాణ-నెక్కొండ

మండలంలోని రెడ్లవాడ, అప్పల్‌రావుపేట గ్రామాల్లో బుధవారం ఘనంగా పోచమ్మ బోనాల వేడుకలను నిర్వహించారు. రెడ్లవాడలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ రావుల శ్రీలతప్రసాద్, సొసైటీ చైర్మన్ జలగంసంపత్‌రావు, మాజీ ఎంపీపీ చంద్రయ్య , ఆవుల శ్రీనివాస్, ఉప సర్పంచ్ వీరభద్రం దంపతులు పోచ మ్మకు మొక్కులు చెల్లించుకున్నారు. భాస్కర్, కిషన్,నవీన్,వెంకన్న, గోపాల్ పాల్గొన్నారు. అలాగే అప్పల్‌రావుపేటలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ వడ్డె రజిత సురేష్, ఎంపిటిసి యాసం రమాదేవి, ఉపసర్పంచ్ అశోక్ దంపతులు, టిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు పోచమ్మకుబోనాలతో మొక్కులు చెల్లించుకున్నారు.

శ్రీనివాస కిడ్నీ హాస్పిటల్‌లో షార్ట్ సర్క్యూట్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వేయిస్తంభాల దేవాలయం ఎదురుగా ఉన్న శ్రీనివాస కిడ్నీ సెంటర్ హాస్పిటల్‌లో ఒక్కసారిగా మంటలు చేరవేగాయి.దాంతో పేషెంట్లను అందరిని సురక్షితంగా బయటకు తీసుకోవచ్చారు. ఎవరికి ఏం ప్రమాదం కాలేదు అంబులెన్స్ ల ద్వారా వేరే ఆసుపత్రులకు తరలించారు.ఆపరేషన్ థియేటర్లో ఇంవేటర్ లో షార్ట్ సర్క్యూట్ వల్ల ఈ మంటలు చెల్లేరేగాయని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. రెండు ఫైర్‌ఇంజన్ల ద్వారా ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారు.



ప్రతీ కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి



సంక్షేమ పథకాలను సృష్టించింది కాంగ్రెస్

కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ

చివరి వరకు ప్రజాసేవకే అంకితం : అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి

నవతెలంగాణ-రాయపర్తి

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైనికుడిలా పని చేయాలని కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ వరదరాజేశ్వర్ రావు అన్నారు. బుధవారం మండల కేంద్ర ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా వచ్చిన స్వర్ణ, ఝాన్సీ రెడ్డికి కార్యకర్తలు గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు. వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. గతం నుండి బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం పాటుపడిన ఏకైక పార్టీ కాంగ్రెస్ అని తెలిపారు. సంక్షేమ పథకాలను సష్టించి వాటి ఫలాలను ప్రజలకు చేరవేసిన ప్రభుత్వం ఏదైనా ఉంది అంటే అది కాంగ్రెస్ ప్రభుత్వమే అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైతం ఎలాంటి కష్ట కాలంలోనైనా పార్టీ జెండా విడవకుండా నిలబడడం గర్వకారణం అన్నారు. ఇంతకుముందు ఒక లెక్క ఇప్పటి నుండి మరో లెక్క అని కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. వెనకడుగు వేసేదే లేదని కాంగ్రెస్ పార్టీ విజయం కోసం అహర్నిశలు కష్టపడతానని కార్యకర్తలు సైతం అదే విధంగా ఉండాలని తెలిపారు.

ప్రజాసేవకే అంకితం : ఝాన్సీరెడ్డి

విదేశాల్లో ఉన్నప్పటికీ సొంత గడ్డకు సేవ చేయడంలో ముందుండి పని చేసానని చివరి వరకు నా జీవితం ప్రజాసేవకే అంకితం అని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలని ఆకాంక్షించారు. పార్టీలో ఉన్న ప్రతి ఒక్క కార్యకర్త అంకితభావంతో పనిచేయాలన్నారు. కార్యకర్తల కష్టసుఖాల్లో పాలుపంచుకొని వారి కుటుంబాలకు అండగా నిలుస్తా అని హామీ ఇచ్చారు. కార్యకర్తలు గ్రామాల్లో పార్టీని మరింత విస్తతం చేయాలని సూచించారు. సొంత డబ్బుతో నైనా నియోజకవర్గని అభివద్ధి చేయడంలో వెనక్కి బోనాన్ని తెలిపారు. భౌతికంగా విదేశాల్లో ఉన్నప్పటికీ మానసికంగా సొంత గడ్డ ప్రజల కష్టాలు తీర్చడానికే ఆలోచించానని వివరించారు. కాంగ్రెస్ పార్టీ జెండాను.. నియోజకవర్గ అభివద్ధిని వదిలేదే లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు డాక్టర్ లక్ష్మీ నారాయణ, ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య, ఇల్లందుల భగవాన్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు మచ్చ కుమారస్వామి, ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు చిర్ర మల్లయ్య, యువజన విభాగం అధ్యక్షుడు మహమూద్, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు ఆఫ్రోస్, ఉల్లెంగుల యాదగిరి, మచ్చ నీలయ్య, వెంకన్న, అయ్యగారు, కష్ణారెడ్డి, మహేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గబ్బేట బాబు, కళ్యాణ్, గాజుల కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

రూ.12.55 కోట్లతో మార్కెట్‌లో అభివృద్ధి పనులు



నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ లో రూ.12.55 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివద్ధి పనులకు బుధవారం మార్కెట్ చైర్ పర్సన్ దిడ్డి భాగ్యలక్ష్మి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ధాన్యం, అపరాల యార్డులో సబ్ ఆఫీస్ నిర్మాణం, మిర్చి యార్డ్, పసుపు - పల్లికాయ యార్డుల లోని ఫ్లాట్ ఫారంల మధ్య ప్రీ పెయింటెడ్ షీట్స్ తో రూఫింగ్ ఏర్పాటు, ఏనుమాముల యార్డ్ గేట్ -2 వద్ద కళాతోరణం ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. అదేవిధంగా ధాన్యం, అపరాల యార్డ్ నందు నూతనంగా దుకాణాల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. మార్కెట్ యార్డ్ నందు గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంనందు షెడ్డు, మరుగుదొడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాలేరు కరంచంద్, పాలకవర్గ సభ్యులు జి.విజయ్ కుమార్, పి.ఏకాంతం గౌడ్, పి.సారంగపాణి, పి.శాంతి రతన్ రావు, టి.రవీందర్‌రెడ్డి, జి.రాజయ్య కె.రవీందర్ రెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ కోట శ్రీవత్స, డిడిఎం అజ్మీరరాజు, ఉన్నత శ్రేణి కార్యదర్శి బివి రాహుల్, అధికారులు లక్ష్మణ్ గౌడ్, ప్రసాద్ రావు, ఎల్లేష్, బియబాని, రాము, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గిట్టుబాటు ధర చెల్లింపు చట్టం చేయాలి

ఏఐకేఎఫ్ జాతీయ కార్యదర్శి చందర్ రావు

నవతెలంగాణ-కాశిబుగ్గ

స్వామినాథన్ కమిషన్ సిఫారసు మేరకు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర చెల్లింపు చేసే విధంగా పార్లమెంటులో చట్టం చేసి తక్షణమే అమలు చేయాలని అఖిలభారత కిసాన్ ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి మోర్తాల చందర్ రావు డిమాండ్ చేశారు. నగరంలోని అబ్బనీకుంటలో గల తెలంగాణ రైతు భవన్ లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చందర్ రావు మాట్లాడుతూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో నేడు, రేపు (గురు,శుక్రవారం) వరంగల్ రైల్వే స్టేషన్ సమీపంలో గల సాయి కన్వెన్షన్ హాల్ లో జరుగుతున్న రాష్ట్ర సదస్సులో ఉపాధి హామీని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలని, ఎమ్మెల్సీ ఎన్నికలలో రైతులకు ఓటు హక్కు కల్పించాలని, పసుపు మిర్చి పంటలకు మద్దతు ధరలు చెల్లించాలని, ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, తెలంగాణ రైతులు పండించిన యాసంగి ధాన్యం నుండి తీసే బాయిల్డ్ బియ్యాన్ని ఎఫ్ సి ఐ ద్వారా సేకరించడం లాంటి సమస్యలపై చర్చించి తీర్మానం చేయడం జరుగుతుందన్నారు. కావున ఈ సదస్సులో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బాషిపాక రమేష్, కూస సంపత్ కుమార్, తిరుపతి, నర్సయ్య, శంకర్ రావు, ఆనందరావు, హరీష్, రాజేష్ పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేసిన కళ రాజేశ్వరరావు

నవతెలంగాణ-మట్టెవాడ

కళాకారుడికి వయసు పైబడిన తోటి కళాకారులు కష్టాల్లో ఉన్నారన్న విషయం తెలియగానే పెద్ద మనసుతో ఆదుకొనడానికి ముందుంటారనే విషయాన్ని కళ రాజేశ్వరరావు మరోసారి చాటుకున్నారు. తనతో పాటు కలమ్మ తల్లికి సేవ చేసిన ఉద్యోగి కీర్తి నగర్ నివాసి బొజ్జమోహన్రావు కుమారుడు ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న తోటి కళాకారునికి తన వంతు సహాయం అందించాలని పెద్ద మనసుతో 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఏడు పదుల వయసులో ఒక మధ్య తరగతికి చెందిన కళా రాజేశ్వరరావు తోటి స్నేహితుని కుటుంబానికి సహాయపడడం కోసం ఆరోగ్యం సహకరించక పోయిన ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి వరంగల్ వారి సహకారంతో కీర్తి నగర్ కు వెళ్లి తన తోటి కళకారునికి ఆర్థిక సహాయం చేసి తన దాతత్వాన్నీ చాటుకున్నారు. ఆయనతో పాటు ఈ కార్యక్రమాల్లో ఏ సి పి ఎస్ జిల్లా అధ్యక్షుడు గుండా ప్రభాకర్ గుప్త, జిల్లా సంయుక్త కార్యదర్శి గుండా రాము పాల్గొన్నారు.

నేడు కిట్స్‌లో ఓరియంటేషన్ ప్రోగ్రాం

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని ఎర్రగట్టుగుట్ట కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం ఓరియంటేషన్ ప్రోగ్రాంను నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అశోక్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిట్స్‌లో కొత్తగా బిటెక్‌లో చేరిన విద్యార్థులకు ఆగస్టు 18 నుంచి క్లాస్‌వర్క్‌తోపాటు స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రాం ప్రారంభమవుతుందని తెలిపారు. కిట్స్ ఆడిటోరియంలో గురువారం జరిగే స్టూడెంట్ ఓరియంటేషన్ ప్రోగ్రాంకు మొదటి సంవత్సరంలో కొత్తగా చేరిన విద్యార్థులు తమ తల్లిదండ్రులతో హాజరుకావాలని తెలిపారు. వివిధవిభాగాల అధిపతులు, అధ్యాపకులు మొదటి సంవత్సరం విద్యార్థులకు మౌళిక సదుపాయాలు, ప్రయోగశాలలను పరిచయం చేస్తారని తెలిపారు. అలాగే 2023-24 విద్యా సంవత్సరం అలంనాక్‌ను నూతన విద్యార్థులకు షెడ్యూల్ అందిస్తారని తెలిపారు.

ఈ ప్రోగ్రాంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.కోమల్‌రెడ్డి, అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్ ప్రొఫెసర్‌పింగిళి రమేష్‌రెడ్డి, డీన్ పీఅండ్‌ఈ ప్రొఫెసర్ ఎల్.సుధీర్ కుమార్‌రెడ్డి, పరీక్షల ని యంత్రణ అధి కారి ప్రొ ఫెసర్ పి.కా మాక్షి, డీన్ ఎస్ఏ ప్రొఫె సర్ వి.శంక ర్, అసోసియేట్ డీన్ ఎం.నర్సింహరావు, అధ్యా పక ఇంచార్జి లు డాక్టర్ ప్రభాకర్‌రావు, డాక్టర్ ఆర్.శ్రీకాంత్, కో-ఆర్డినేటర్లు డాక్టర్ డి.ప్రభాకరాచారి తది తరులు హాజరవు తారని తెలిపారు.

ఏఎన్ఎంలకు ఎలాంటి షరతులు లేకుండా రెగ్యులర్ చేయాలి



ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్

నవతెలంగాణ-వరంగల్

తెలంగాణ రాష్ట్రంలో రెండవ ఏఎన్ఎం తోపాటు,ఈసీ,అర్బన్ ఆర్బిఎస్కే, 104 అందరిని ఎలాంటి షరతులు లేకుండా భేషరతుగా రెగ్యులర్ చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ డిమాండ్ చేశారు. బుధవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా రెండవ ఏఎన్ఎంతోపాటు ఇతర రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ నిరవధిక సమ్మె నిర్వహించారు.ఈ సందర్భంగా వరంగల్ జిల్లా ఏకశిలా పార్కు ముందు నిరవధిక సమ్మె కొనసా గుతుంది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుంచి చాలీచాలని వేతనాలు తీసుకుంటూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎలాంటి పథకాలైన, ప్రజల ఆరోగ్యాలను కాపాడడంలోనూ ప్రతిరోజు 30 రకాల ఆన్లైన్ చేస్తూ శ్రమదోపిడికి గురవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి అందరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధతం చేస్తామని హెచ్చరించారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్లు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు రాష్ట్రంలో పనిచేస్తున్న కాంట్రాక్టు,ఔట్సోర్సింగ్ ఏఎన్ఎం లను ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించే వరకు ఈ పోరాటం కొనసాగుతుందని అన్నారు. ఎన్ హెచ్ ఎం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ కన్నా మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి సెకండ్ ఏఎన్ఎంలుగా విధులు నిర్వహిస్తున్న ఏఎన్ఎం లందరినీ ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా రిజర్వేషన్ చేయాలన్నారు.

ఈ కార్య క్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు ,2వ ఏఎన్ఎం సంఘం వరంగల్ జిల్లాఅధ్యక్ష కార్యదర్శులు రజిత, సుజాత ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి దామర కష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి యాకూబ్, టీ.మంజుల, శ్వేత, సుధా, కవిత తదితరులు పాల్గొన్నారు.

చెరువుకట్టకు వెంటనే మరమ్మతులు చేయాలి : కాంగ్రెస్



నవతెలంగాణ-శాయంపేట

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న ఆయకట్టు చెరువు కట్టలకు గండ్లు పడి, చెరువు కట్టలు ప్రమాదకర స్థితిలో ఉన్నాయని, వెంటనే గండ్లు పూడ్చి మరమ్మత్తు పనులు చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని పెద్దకొడపాకలోని గుడి చెరువు కట్టకుపడిన గండ్లను బుధవారం కాంగ్రెస్ నాయకులు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీవర్షాలకు పెద్దకోడపాకలోని గుడి చెరువు కట్టకు తీవ్రంగా గండ్లుపడి శిథిలావస్థకు చేరిందని, వర్షాలు తగ్గుముఖం పట్టి 20 రోజులు కావస్తున్నా ఇప్పటివరకు అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు కట్టకు పడిన గండ్లను పూడ్చకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఈ చెరువు కింద ఆయకట్టు రైతులు 800 ఎకరాలలో వరి నాట్లు వేసుకున్నారని, మళ్లీ వర్షాలు పడితే శిథిలావస్థలో ఉన్న చెరువుకట్టకు గండిపడి చెరువులో నీరు వధాగా పోయి రైతులు వేసుకున్న పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని అన్నారు. రైతు పక్షపాత ప్రభుత్వం మాది అని పదే పదే గొప్పలు చెప్పుకునే స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జడ్పీ చైర్పర్సన్ గండ్రజ్యోతి తక్షణమే స్పందించి అధికారులతో మండలంలో గండిపడిన చెరువుకట్టలను మరమ్మతు చేయించి రైతులను ఆదుకోవాలని అన్నారు. లేనిపక్షంలో రైతులతో కలిసి కట్ట పునర్నిర్మాణం చేసే వరకు ఉధృతంగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు వైనాల కుమారస్వామి, చిందం రవి, మారేపల్లి రవీందర్, నిమ్మల రమేష్, తడుక కుమారస్వామి, రఫీ, రాజ్ కుమార్, శ్రీనివాస్, చంద్రమౌళి, తిరుపతి, సుకుమార్, రాజేందర్, రవి పాల్, ప్రపంచ రెడ్డి, జగన్, పత్తి శీను, కట్టయ్య, శంకర్ పాల్గొన్నారు.

ఉద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న కేసీఆర్ : రేవూరి



నవతెలంగాణ-నర్సంపేట

ఉద్యోగుల జీవితాలతో కేసీఆర్ ప్రభుత్వం చెలగాటమాడుతుందని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకులు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. బుధవారం బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రేవూరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికక్రమశిక్షణ తప్పడం వల్ల ఉద్యోగులు బ్యాంకుల్లో ఎగవేతదారులుగా మారారన్నారు. మూడున్నర యేండ్లగా నెల సరి వేతనం 10 నుంచి 15 తేదిల్లో చెల్లిస్తూ జాప్యం చేయడం వల్ల ఈఎంఈలు సకాలంలో చెల్లించలేక బ్యాంకుల ఎదుట దోషులుగా నిలుబడాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలకు మాత్రం ప్రతినెల రెండోతేదినే వేతనాలు చెల్లిస్తుండం ఎలా సాధ్యమౌతుందని ప్రశ్నించారు. 1.50 లక్షల మంది ఉద్యోగులకు చెందిన భవిష్యత్ నిధి సొమ్ము రూ.15వేల కోట్లను ప్రభుత్వ అవసరాల కోసం పక్కదారి పట్టించిందని ఆరోపించారు. 3లక్ష మందికి చెందిన ఉద్యోగల జీవిత బీమా సంస్థలో జమ అయిన సొమ్ము కూడా అంతేనన్నారు. రెండేండ్లగా భవిష్యత్ నిధి ఖాతా సొమ్ము చెల్లింపులు లేక ఉద్యోగులు మానసిక క్షోభను అనుభవిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆసుపత్రి ఖర్చు కోసం అప్పులు చేసి బిల్లులు చెల్లించుకొని ఆ తర్వాత బిల్లులు పంపిస్తే యేడాది గడిచినా ఇవ్వకపోవడం ఎంతవరకు సమంజసమన్నారు. పీఆర్‌సీ అమలు చేశామంటూ జబ్బలు చరుచుకొంటున్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగులను దగాచేస్తుందని విమర్శించారు. చివరకు కుటుంబ అవసరాల కోసం సెలవులు తీసుకోకుండా సరెండ్ చేస్తే పది నెలలు గడిచినా ఉద్యోగుల ఖాతాల్లో జమ చేయడకపోవడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యోగుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు. ఈ బాలనాగమ్మ బతుకులు వద్దని కేసీఆర్ సర్కార్‌ను గద్దె దింపడమే ముద్దని ఉద్యోగులకు సూచించారు. బీజేపీ అధికారంలోకి వస్తేనే ఉద్యోగులబతులు బాగుపడుతాయని అప్పుల కుప్పగా మిగిలిన రాష్ట్రం మరింతఆగం కాకుండా ఉంటుంద న్నారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు గటికె అజయ్ కుమార్, రేసు శ్రీనివాస్, వడ్డె నర్సింగరావు, మాజీ సర్పంచ్ చిలువేరు రజినీభారతి, గుంటి వీరప్రకాష్, గూడూరు సందీప్, జాటోతు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సమాఖ్య నూతన భవనాలకు నిధులు మంజూరు : ఎంపీపీ



నవతెలంగాణ-వర్ధన్నపేట

మహిళా సంఘాల సభ్యులు సమావేశాలు నిర్మించుకునేందుకు నూతన భవనాలు నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు వర్ధన్నపేట ఎంపీపీ అన్నమనేని అప్పారావు, జెడ్పిటిసి మార్గం బిక్షపతిలు తెలిపారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ వర్ధన్నపేట మండలలోని 12 గ్రామాలకు మహిళా సంఘాలకు నూతన సమాఖ్య భావనలు ఒక్కో భవనం కు రూ.15 లక్షల చొప్పున 12భవనాలకు మొత్తం ఒక కోటి ఎనభై లక్షల రూపాయల మంజూరైనట్లు వారు తెలిపారు. మహిళా సంఘాల సభ్యులు పలు మార్లు ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ను మహిళా సంఘాల భవనాలు నూతనంగా నిర్మించాలని కోరడంతో వరంగల్ జిల్లా పార్టీ అధ్యక్షుడు,వర్ధన్నపేట శాసన సభ్యులు అరూరి రమేష్ ప్రత్యేక చొరవ తీసుకొని ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లడంతో ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు వారు తెలిపారు. ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాల ప్రజా ప్రతినిధులను కలిసి నూతన భావనలు నిర్మించే స్థలలను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కమ్మగోని స్వామీరాయుడు, పిఆర్ డిఈ, పిఆర్ ఎఈ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తూల్ల కుమారస్వామి, సర్పంచ్ లు గుజ్జా.సంపత్ రెడ్డి, మంద.సతీష్, అరెల్లి.స్రవంతి, ఎంపీటీసీ అన్నమనేని ఉమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT HANUMAKONDA
O.S.No. 754 of 2023

Between :-
1. Kammala Shyamala,
2. Kammala Sarweshwar Rao,
3. Bodapally @ Kammala Manjula
..... Plaintiffs

And

1.The District Collector, Hanumakonda District
2. To whomsoever it may concern
..... Defendants

NOTICE

To,
To whomsoever it may concern.

Please take noitice that the plaintiffs have filed the above suit for declaration as legal heirs of late Kammala Padma Rao. The above case is posted on **31-08-2023** for your appearance. Therefore, you are hereby directed to appear before the Hon'ble Court on 31-08-2023 at 10.30 AM failing which the matter will be decided in your absence.

// BY ORDER OF THE COURT //

K. SAI CHARAN
Advocate
Hanamkonda

IN THE COURT OF THE III-ADDL. JUNIOR CIVIL JUDGE AT HANAMKONDA
I.A.NO. OF 2023
IN O.S.NO. 656 OF 2023

Between:
1. **Parlapally Saroja,** W/o. late Prabhakar, Age: 55 Years, Occu: Household,
2. **Parlapally Pranith Kumar,** S/o. late Prabhakar, Age: 35 Years, Occu: Ayurvedic doctor
3. **Parlapally Ramya,** D/o. late Prabhakar, Age: 34 years, Occu: Household
4. **Parlapally Archana,** D/o. late Prabhakar, Age: 33 years, Occu: Household.

All are R/o. 35-6-638, Amaravathi Nagar, Hanamkonda. ...Plaintiffs

And

1. **M.G.M. Hospital, rep. by its Superintendent, Warangal**
2. **The Disbursing Officer, MGM Hospital**
3. **To Whomsoever It May Concern**
...Defendants

NOTICE

To
Whomsoever It May Concern

Please take notice that the above plaintiffs filed a suit for declaration against the defendants to declare them as legal heirs of late Parlapally Prabhakar. The above case is posted on 30-08-2023 for your appearance at above court at 10.30 am, either through an Advocate or personally. If you fail to attend the Hon'ble court on the above date, the Hon'ble court proceeds against you as per records.

(By the Order of the Hon'ble court)

R. VENKATESHWAR RAO
ADVOCATE
H.No.3-1-142, Kakatiya Colony
HANUMAKONDA
Cell : 9849206022

నవతెలంగాణ
జనగామ, మహబూబాబాద్
గురువారం 17 ఆగస్టు 2023

గర్భిణీలకు మెరుగైన సేవలందించాలి

నవతెలంగాణ-కొత్తగూడ

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే గర్భిణీలకు, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ అంబరీష అన్నారు. బుధవారం కొత్తగూడ, గంగారం మండల కేంద్రాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి ఆస్పత్రి రికార్డులను, రిజిస్టర్లను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రిలో డెలివరీలను చేయాలన్నారు. ప్రతి గర్భిణీ స్త్రీ పేరు నమోదు చేసుకొని పరీక్షలు నిర్వహించి సేవలందించాలని సిబ్బందిని ఆదేశించారు. అంతేకాకుండా టీకాలు సరైన సమయంలో వేయాలని సూచించారు. అన్ని జాతీయ కార్యక్రమాల్లో జిల్లాను ముందు ఉంచాలని చెప్పారు. ఈకార్యక్రమంలో సబ్‌యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, డాక్టర్ శివ, డాక్టర్ మురళి, డాక్టర్ ప్రత్యూష, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఫెర్టిలైజర్స్ షాపుల యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-నరసింహులపేట



ఫర్టిలైజర్ షాపుల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. "మండల ఫర్టిలైజర్ ఫెస్టిసైడ్స్, సీడ్స్ యూనియన్ అసోసియేషన్‌ను నర్సింహులపేట మండల అధ్యక్షులుగా మంచినీళ్ళ రవీందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా గాడుదుల మధు, ప్రధాన కార్యదర్శిగా గోపగాని యాకయ్య, కోశాధికారి వేముల నర్సింహారెడ్డి, కార్యవర్గ సభ్యులుగా ఇట్టే నరేందర్‌రెడ్డి, ఎడ్ల ఏలెందర్‌రెడ్డి, భూక్యా రమేష్, బాధవత్ మున్నా, నూక సురేష్‌లను ఎన్నుకున్నట్లు మండల కమిటీ ప్రకటించింది. అనంతరం మండల అధ్యక్షులు మాట్లాడుతూ ఫర్టిలైజర్ పెస్టిసైడ్స్, సీడ్స్ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తానని పేర్కొన్నారు. అవకాశం కల్పించిన యూనియన్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

మంత్రులను కలిసిన ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ సుధాకర్‌రావు



నవతెలంగాణ-పెద్దవంగర

ప్రముఖ వైద్య నిపుణులు, మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నెమురుగొమ్ముల సుధాకర్‌రావు ను ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ గా నియమించింది. తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖామంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావులను వారి చాంబర్‌లో బుధవారం సుధాకర్‌రావు మర్యాదపూర్వకంగా కలిశారు. తన నియామకానికి కృషి చేసిన సీఎం కేసీఆర్, మంత్రులు హరీష్ రావు, ఎర్రబెల్లిలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా సుధాకర్ రావు మాట్లాడుతూ పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక చొరవ చూపుతానని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఆరోగ్యశ్రీ సేవలను మరింత విస్తృతం చేస్తామని చెప్పారు.

ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-పెద్దవంగర

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నియోజకవర్గ ప్రజలకు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ఐలయ్య, ఎంపీటీసీ సభ్యులు ఏదునూరి శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని చిట్యాల గ్రామానికి చెందిన యువతీయువకులకు ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో డ్రైవింగ్ లైసెన్స్ లెర్నింగ్ డ్రైవింగ్ పత్రాలను అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి ఎర్రబెల్లి ట్రస్ట్ సహకారంతో నియోజకవర్గ ప్రజలకు అండగా నిలుస్తున్నాడని కొనియాడారు. ఉద్యోగ నియామకాల కోసం ఉచిత శిక్షణ, మహిళల ఉపాధి కోసం కుట్టు మిషన్ శిక్షణ శిబిరాల్లో వసతుల కల్పన, యువతీ యువకుల కోసం ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ అందజేత, కరోనా కష్టకాలంలో సైతం ప్రజలకు నిత్యవసర వస్తువులను పంపిణీ చేసి గొప్ప మనస్సును చాటుకున్నారని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో మంత్రి దయాకర్ రావును కార్యకర్తలు భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో యువత ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి, ప్రచారం చేపట్టాలన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రావుల శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ అధ్యక్షుడు కొల్లూరి రమేష్, గ్రామ ఉపాధ్యక్షుడు మొగలగాని హరీష్, ప్రధాన కార్యదర్శి వల్లపు పరమేష్, యూత్‌అధ్యక్షుడు దేశెట్టి మహేష్, ఎస్ఎంసీ చైర్మన్లు జ్యోతి, పోతుగంటి శ్రీశైలం, సుంకరి నిహారిక ప్రశాంత్, సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి దేశెట్టి వెంకటేష్, గట్ల సాయికృష్ణ, జాటోత్ మల్లికార్జున, దేశెట్టి వెంకటనారాయణ, ఈదురు యాకయ్య, ఈదురు పరుశురాములు, చిప్పల శంకర్, ఈదురు ఉపేందర్, సుంకరి బ్లెస్సీ తదితరులు పాల్గొన్నారు.

మానుకోట బైక్ ర్యాలీలో బీఆర్ఎస్ శ్రేణులు

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

కేసముద్రం మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ నుండి అంబేద్కర్ సెంటర్ నుండి బైక్ ర్యాలీలతో మానుకోట వరకు కేసముద్రం బీఆర్ఎస్ శ్రేణులు 400 బైక్‌లతోర్యాలీగా వెళ్లారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో విద్యా వనరుల కేంద్రంగా ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి మద్దతుగా బీఆర్ఎస్ మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ పిలుపుమేరకు కేసముద్రం మండల కేంద్రం నుండి 400 బైకులతో ర్యాలీగా మహబూబాబాద్ జిల్లాకు నూతనంగా ఇంజనీరింగ్ కాలేజ్, హార్టీ కల్చర్ డిగ్రీ కళాశాల మంజూరును హర్షిస్తూ సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ మహబూబాబాద్ నియోజకవర్గంలోని మహబూబాబాద్ పట్టణంలో స్థానిక శాసన సభ్యులు బానోత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున భారీ బైక్ ర్యాలీనిర్వహించారు. ఈకార్యక్రమంలో శాసన సభ్యులు శంకర్‌నాయక్ , రాష్ట్ర గిరిజన స్త్రీ శిశు సంక్షేమ శాఖామంత్రి సత్యవతి రాథోడ్ , ఎంపీ మాలోత్ కవిత , జడ్పీ చైర్పర్సన్ కుమారి అంగోత్ బిందులు కేసముద్రం జడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, కేసముద్రం జాతీయ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నీలం సుహాసినిదుర్గేష్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నజీర్‌అహ్మద్ కమటం శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు గంధసిరి సోమయ్య వీరునాయక్, దామరకొండ ప్రవీణ్‌కుమార్, ముత్యాల శివకుమార్ వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు గ్రామశాఖ అధ్యక్షులు విద్యార్థి నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా గృహలక్ష్మి లబ్ధిదారుల ఎంపిక

నవతెలంగాణ-పెద్దవంగర

గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకున్న వారిలో పారదర్శకంగా లబ్దిదారులను ఎంపిక చేయనున్నట్లు ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి, తహశీల్దార్ వీరగంటి మహేందర్ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ప్రత్యేక అధికారులు దరఖాస్తుదారుల ఇండ్లను సందర్శించి క్షేత్రస్థాయిలో వివరాలను సేకరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గృహలక్ష్మి పథకం ద్వారా లబ్ధి పొందాలంటే సొంత స్థలం ఉన్న లబ్దిదారులై ఉండాలన్నారు. గ్రామాల్లో బండల ఇళ్లు, రేకుల ఇళ్లు, పూరి గుడిసెలు, ఎడ్ల కొట్టాలు, ఖాళీ స్థలాలు ఉంటే దరఖాస్తు చేసుకున్న మహిళలకు మాత్రమే ఈపథకం వర్తిస్తుందన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో టీంలుగా ఏర్పడి గృహలక్ష్మి దరఖాస్తులను స్థానికంగా పరిశీలించి అవకతవకలు లేకుండా ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే మండల కార్యాలయంలో నివేదికలు పంపించాలని సూచించారు. పరిశీలనకు వచ్చే అధికారులకు లబ్దిదారులు ఆధార్, రేషన్, ఓటరు ఐడీ కార్డులు, ఇంటి పన్ను రశీదులు, కుల, ఆదాయ, నివాస ధృవీకరణ పత్రాలను చూపించాలన్నారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ భూక్యా లష్కర్, పంచాయతీ కార్యదర్శులు వెంకన్న, గీత తదితరులు పాల్గొన్నారు.

బోనమెత్తిన ఎమ్మెల్యే సతీమణి డాక్టర్ సీతామహాలక్ష్మి

నవతెలంగాణ-నెల్లికుదురు



మండలంలోని బ్రాహ్మణ కొత్తపెల్లి గ్రామంలో ఘనంగా బోనాల వేడుకలు నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శంకర్‌నాయక్ సతీమణి పాల్గొని గ్రామ మహిళలతో కలిసి బోనమెత్తి బోనాల వేడుకల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే శంకర్‌నాయక్ సతీమణి డాక్టర్ సీతామహాలక్ష్మి మాట్లాడుతూ గ్రామస్తులమందరం కలిసి నైవేద్యంతో కూడిన బోనమెత్తి ముత్యాలమ్మ తల్లికి సమర్పించామని, గ్రామస్తులను చల్లగా చూడాలని కోరినట్లు తెలిపారు. గ్రామాన్ని అన్నిరంగాల్లో అభివద్ధి చేసుకోవాలన్నారు. అందరూ ఐక్యమత్యంతో ఉండి గ్రామాన్ని అన్ని రంగాలుగా అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేసుకునే విధంగా గ్రామస్తులు కృషి చేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింత కుంట్ల యాకన్న ఉపసర్పంచ్ చిరా యాకాంతంగౌడ్, వార్డు సభ్యులు బొల్లు మురళి, కారం ప్రశాంత్, పిడుగు మంజుల యాకన్న, ఎస్.కెసలీమా అమీర్, నాయకులు యాదవ సంఘం మండల అధ్యక్షుడు బొల్లు లింగమూర్తి, వెంకన్న మోహిన్ రవి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలే లక్ష్యం

ఎన్నికల్లో పోటీ చేస్తా.. ప్రజలతో శభాష్ అనిపించుకుంటా
మాజీ డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి

నవతెలంగాణ-రఘునాథపల్లి

ముఖ్యమంత్రి కేసీఆర్ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని ఆయన అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందుతున్నాయని స్టేషన్‌ఘన్‌పూర్ గడ్డలో గులాబీ జెండా ఎగరవేస్తామని మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ధీమా వ్యక్తం చేశారు. బుధవారం రఘునాథపల్లి మండలం మేకలగట్టు, బానాజీ పేట, కొమల్ల గ్రామాల్లో పర్యటించి కార్యకర్తలకు భరోసా కల్పించారు ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి పార్టీ విజయం తథ్యమన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో ఈసారి పోటీ చేసి విజయం సాధించి ప్రజలచే శభాష్ అనిపించుకుంటానని ఆయన వివరించారు ఉమ్మడి జిల్లాలోనే 35 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఏ రోజు కూడా ఒక రూపాయి లేకుండా నీతి, నిజాయితీగా పని చేశానని ఆయన వివరించారు. కడిగిన బంగారం కడియం శ్రీహరి అని మాట్లాడారు. పరోక్షంగా ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్యపై తన దైన శైలిలో విమర్శలు చేశారు. ఎక్కడ కూడా ఎమ్మెల్యే పేరు లేకుండా కడియం శ్రీహరి మాట్లాడడం జరిగింది. ఏది ఏమైనప్పటికీ ఖచ్చితంగా పోటీ చేస్తానని ఆయన భరోసా ఇచ్చారు. అందరు కలిసికట్టుగా కేసీఆర్ నాయకత్వంలో అధికారమే లక్ష్యంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్, బిజెపి రాష్ట్రాల్లో



ఎక్కడ కూడా తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు లేవని ఆయనన్నారు అవకాశవాది కాంగ్రెస్ పార్టీ అవినీతి పార్టీ భారతీయ జనతా పార్టీ అని ఆయన విమర్శించారు. రైతాంగానికి పెద్దపీట వేసిన ఘనత కేసిఆర్‌కే దక్కిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో ఉన్న సంక్షేమ పథకాలు రైతులు ఎంతో సంతోషం నింపాయన్నారు. త్వరలోనే అన్ని గ్రామాలను పర్యటించి మరిన్ని అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తానని ఆయన వివరించారు. ఈకార్యక్రమంలో మాజీ జెడ్పిటిని, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు మారుజోడు రాంబాబు, రవి గొరిగే, బండి యాదగిరిగౌడ్, సుల్తాన్ నరసింహారెడ్డి, మల్కాపూర్ లక్ష్మయ్యగౌడ్, ఏదునూరు ఘుట్కేశం, బొంగు ఐలయ్య యాదవ్, శ్రవణ్ కుమార్ లోనే, వడ్లకొండ శివప్రసాద్, డాక్టర్ సుమన్, బంధ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ ప్రభుత్వ పాలన అక్షయపాత్ర లాంటిది: ఎమ్మెల్యే రాజయ్య



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

కేసీఆర్ ప్రభుత్వ పాలన అక్షయ పాత్రలాంటిదని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. జిల్లా కేంద్రానికి వెళ్లేందుకు వీలుగా బుధవారం మండలంలోని అక్కపల్లి గూడెం గ్రామంలో శివాజీనగర్ వరకు రూ.5కోట్ల 75లక్షల వ్యయంతో నిర్మించబోయే బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన, గ్రామంలో రూ.5లక్షలతో వాటర్‌ప్లాంట్ నిర్మాణాన్ని సర్పంచ్ కడుదుల జ్యోతి నర్సిరెడ్డి అధ్యక్షతన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పన లక్ష్యంగా ప్రజల కోసం గ్రామాలను ప్రగతి పథంలో నడిపిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. గ్రామంలో ప్రతీ సీజన్‌లో కొనుగోలు కేంద్రాలు, కొత్త గ్రామ పంచాయితీ భవన ఏర్పాటు, రాష్ట్రంలో 16లక్షల పైగా రైతులకు రూ.లక్ష లోపు రుణమాఫీ చేసి, దేశ చరిత్రలో ఏ రాష్ట్రం చేయని అభివృద్ధి పనులు ఇక్కడ జరుగుతున్నాయన్నారు. మిషన్ కాకతీయతో చెరువులు, కుంటలు, బాగుచేసుకుని ఎంతటి వర్షం కురిసినా ఇబ్బంది కలగకుండా, మత్తడి పోస్తున్న పరిస్థితి ఉందన్నారు. గతంలో ఎమ్మెల్యేలుగా గెలిచి ఎన్నికలు కాగానే వెళ్ళేవారని, ఎవ్వరూ ఇక్కడ పుట్టి పెరిగిన వారొక్కరు లేరన్నారు. స్థానికత నినాదంతో తనకు ఇష్టం లేకున్నా ప్రజా నిర్ణయం మేరకే రాజకీయాల్లోకి వచ్చానని, నాలుగుసార్లు ఎమ్మెల్యేగా తనను ఆదరించిన ప్రజలు ఐదో సారి గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో 1025 విద్యాలయాల్లో చదువుతున్న ఒక్కో విద్యార్థికి రూ.లక్షా 25వేల వ్యయంతో సదుపాయాలతో విద్యనందిస్తూ, ప్రతీ ఏటా 6లక్షలమందికి అడ్మిషన్లు అందిస్తూ, విద్యకు పెద్దపీట వేస్తున్నారన్నారు. ఇంతటి మహత్తర పాలన అందిస్తున్న కేసీఆర్ పాలన దేశమంతటా రావాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారని, అక్కడ కేసీఆర్ ఇక్కడ తనను ఆశీర్వదించాలని కోరారు. ఈకార్యక్రమంలో జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, ఇప్పగూడెం సర్పంచ్ పరుశురాములు, ఎంపిటిసి రాజు, కో ఆప్షన్ మైబు పాషా, మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, మాజీ సర్పంచ్ పద్మారుణ్ కుమార్, తాటికొండ రమేష్, ప్రసాద్, మల్లేష్, బొంకూరి దయాకర్, మహేష్, యారా కొంరెళ్ళి, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

వారంరోజుల్లోగా ఎంబీఏ కళాశాల తీసుకొస్తా: మంత్రి సత్యవతిరాథోడ్

ఇంజనీరింగ్ హార్టికల్చర్ కళాశాల మంజూరు పట్ల హర్షం
మానుకోటలో టిఆర్ఎస్ ర్యాలీ

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి ఇంజనీరింగ్ కళాశాల పాలిటెక్నిక్ కళాశాల ఇచ్చినందుకు సీఎంకు కృతజ్ఞతలని వారంరోజుల్లోగా ఎంబీఏ కళాశాల మం జూరు తీసుకొస్తానని మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. బుధవారం మహబూ బాబాద్‌లో మహబూబాబాద్ జిల్లాకు నూతనంగా ఇంజనీరింగ్ కాలేజ్, హార్టీ కల్చర్ డిగ్రీ కళాశాల మంజూరును స్వాగతిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృత జ్ఞతలు తెలుపుతూ జిల్లా కేంద్రంలో బుధవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి కేసీఆర్‌కు భారీ ఎత్తున పాలాభిషేకం చేసి తులసి మాల సమర్పించారు . ర్యాలీలో బైక్ పై మంత్రి సత్యవతి రాథోడ్, శాసన సభ్యులు శంకర్‌నాయక్, ఎంపీ మాలోత్ కవిత, జడ్పీ చైర్పర్సన్ కుమారి అంగోత్ బిందులు పాల్గొన్నారు. నెహ్రూ సెంటర్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ భారీ చిత్రపటానికి గజామాలవేసి, పాలాభిషేకం చేసి బాణసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి సత్యవతిరాథోడ్ మాట్లాడుతూ జిల్లా విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ కి ప్రత్యేక కృతజ్ఞతలన్నారు. ఈఏడాది నుండి విద్యార్థులకు అడ్మిషన్లు ప్రారంభించుకుంటున్నామన్నారు. ఐదు కోర్సులతో తరగతులకు 60 మంది చొప్పున 300 మందికి అవకాశం కల్పిస్తున్నామన్నారు. నూతన ట్రైబల్ వెల్ఫేర్ గురుకులం ప్రారంభించుకున్నామని దానికి అనుబంధంగా ఎంబీఏ కోర్సును వారం రోజుల్లో తీసుకొస్తానన్నారు. జిల్లాలో రూ.500 కోట్లతో మెడికల్ కాలేజ్, నర్సింగ్ కాలేజ్‌ని ఏర్పాటు చేసుకు



న్నామన్నారు. అలాంటి పరిస్థితులకు స్వస్తి చెప్పి మానుకోటను జిల్లాగా చేసి విద్యా కేంద్రంగా చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. గతంలో మన జిల్లాలోని విద్యార్థులు ఉన్నత చదువుల కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లే పరిస్థితి ఉండేదని ఇప్పుడు జిల్లాలోనే ఉన్నత చదువులు చదువుకునే అవకాశం కల్పించామన్నారు. రాష్ట్రంలో మూడో సారీ వచ్చేది కేసీఆర్ సర్కారే అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు తిరుగులేదు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు స్థానం లేదన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ మార్క్ పాలన కొనసాగుతుందన్నారు. రైతులకు, రైతుబంధు, రైతు రుణ మాఫీ చేస్తూ రైతులకు అండగా నిలిచామన్నరు. జిల్లాలో 300 పడకల ఆస్పత్రిలో ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో బిందు, శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్, ఎంపీ మాలోత్ కవిత, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, వైస్‌చైర్మన్ ఫరీద్, సీతామహాలక్ష్మి, పరకాల శ్రీనివాస్‌రెడ్డి, మారినేని వెంకన్న మొత్తం వెంకన్న, తేనె శ్రీనులు పాల్గొ న్నారు

సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందించాలి



నవతెలంగాణ-బయ్యారం

గోదావరి జలాలను సీతారామ ప్రాజెక్టు ద్వారా ఇల్లందు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలకు అందించాలని కోరుతూ బుధవారం మండల కేంద్రంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ గద్దం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ సీతారామ ప్రాజెక్టు ఇల్లందు నియోజకవర్గ సాధన కమిటీ నాయకులు సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు జె.సీతారామయ్య, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మండ రాజన్న, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కంబాల ముసలయ్య, సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు, సీపీఐ(ఎంఎల్) ప్రజాపందా నాయకులు జగ్గన్న, ప్రతిఘటన నాయకులు ఎస్.కే సైదులు, టిడిపి నాయకులు మిరియాల చంద్రయ్యలు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే అనేక వాగ్దానాలలో భాగంగా రోల్లపాడు దగ్గర సీతారామ ప్రాజెక్టు శంకుస్థాపన చేసి 8 సంవత్సరాలు గడుస్తున్నా పనులు ప్రారంభించకపోవడం సిగ్గుచేటన్నారు. సీతారామ ప్రాజెక్టు పూర్తి అయితే ఇల్లందు నియోజకవర్గ మండలాలు బయ్యారం, గార్ల, ఇల్లందు, టేకులపల్లి, కామేపల్లి తదితర మండలాలకు సాగునీరు అందడం ద్వారా లక్ష ఎకరాలకు నీరు అందిస్తామని రోళ్లపాడు ప్రాజెక్టు డిఆర్ఎస్ లో ఉందని, కానీ డిజైన్ మార్చి భక్త రామదాసు ప్రాజెక్టు ద్వారా పాలేరుకు పంపించడం కోసం మూడు కాలువలు స్పీడ్ గా పనులు జరుగుతున్నాయి, కాని సీతారామ ప్రాజెక్టు పనులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే ఉన్న చందంగా ఉందని, ఇల్లందు నియోజకవర్గ ప్రాంతం తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నా ప్రజా ప్రతినిధులు వారి వ్యక్తిగత సంపాదన తప్ప సీతారామ ప్రాజెక్టును పట్టించుకోకపోవడం దుర్మార్గమైన విషయమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. లక్ష కోట్లు పెట్టి కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మాణం చేస్తారు, కానీ ఏజెన్సీ అభివద్ధి కోసం రైతులు ఆకలిని తీర్చడానికి సీతారామ ప్రాజెక్టుకు నిధులు కేటాయించడంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారో ప్రజలు అర్థం చేసుకోవాలని వారన్నారు. సీతారామ ప్రాజెక్టు సాధన కోసం జరిగే ఉద్యమాలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు మోకాళ్ళ మురళీకృష్ణ, మాదంశెట్టి నాగేశ్వరరావు, రామగిరి భిక్షం, తుడుం వీరభద్రం, సీపీఎం నాయకులు వల్లాల వెంకన్న, చంటి, కాంగ్రెస్ నాయకులు నాయిని శ్రీనివాస్‌రెడ్డి, కేతమల్లు, సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా బిల్లకంటి సూర్యం, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు తోకల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

అలంకారప్రాయంగా మారిన క్రీడా ప్రాంగణాలు

సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మోహన్




నవతెలంగాణ-నరసింహులపేట

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలని ప్రభుత్వం ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసి గ్రామీణ యువతకు అందుబాటులో తేవాలనే గొప్ప లక్ష్యం మూన్నాళ్ళ ముచ్చటగానే మిగిలిపోయిందిదని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు గునుగంటి మోహన్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బోర్డులు పెట్టించామా. లెక్కల్లో రాసుకున్నామా అనే విధంగా సంబందిత శాఖ అధికారులు, పాలకులు తయారయ్యారనడానికి ప్రత్యేక నిదర్శనమే అలంకారప్రాయంగా మారిన క్రీడా ప్రాంగణాలు. మండలంలోని అన్ని గ్రామాలలో ఇదే పరిస్థితి. మండలాలలో రూ.లక్షలు ఖర్చు చేసి ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాల్లో ఆటలు ఆడే పరిస్థితులు లేవని ఊరికి దూరంగా, మరికొన్ని చోట్ల శ్మశాన వాటికల పక్కనే ఏర్పాటు చేశారని మరికొన్ని గ్రామాల్లో స్థలాలు లేవని అధికారులు చేతులెత్తేశారన్నారు. కొన్ని గ్రామాల్లో స్థలాలు ఉన్నా అధికారుల నిర్లక్ష్యంతో రెండురోజుల హడావిడిలో మమ అనిపించారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి క్రీడాప్రాంగణాలను అందుబాటులోకి తీసుకురావాలని సీపీఎం పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. లేనియెడల కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. వెంట సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

గోపాలమిత్ర జేఏసీ రాష్ట్ర కమిటీ సభ్యులుగా వీరస్వామి

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలం లోని వడ్డిచర్ల గ్రామానికి చెందిన అంబాల వీరస్వామిని గోపాలమిత్ర జెఏసి రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సిరిసిల్లలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో జనగామ జిల్లాకు రాష్ట్ర కమిటీలో అవకాశం వచ్చింది. స్టేషన్ ఘనపూర్ నుండి ఎండి అయాస్‌కు కూడా చోటు దక్కింది.

దేవాలయ అభివృద్ధికి రూ.50 లక్షలు మంజూరు



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నేలపోగుల గ్రామంలో రామలింగేశ్వరస్వామికి ప్రభుత్వం నుంచి దేవాలయ అభివృద్ధికి రావలసినటువంటి రూ.50 లక్షలు మంజూరు చేయడం జరిగింది. మంజూరు కాపీని సర్పంచ్ గణపతి మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి చేతుల మీదుగా బుధవారం అందుకున్నారు. మంజూరు కావడానికి ముఖ్య కారకులు లక్ష్మీనారాయణ గుడి అభివృద్ధి కోసం రూ.పది లక్షల డొనేషన్ మొదట కట్టడం జరిగింది. ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ.40 లక్షలను తీసుకు రావడానికి ఎంతో కృషి చేసినటువంటి పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకి ఇది మంజూరు చేయడానికి ముందుకు వచ్చిన దేవాదాయ శాఖ మహత్యులు ఇంద్రకరణ్‌రెడ్డికి, సహకరించినటువంటి స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, జడ్పిటిసి గుడి వంశీధర్‌రెడ్డిలకు నేలపోగుల గ్రామసర్పంచ్ గణపతి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా దేవాలయ అభివృద్ధి కోసం రూ.పది లక్షలు డొనేషన్ చేసినటువంటి లక్ష్మీనారాయణకి కూడా నేలపోగుల గ్రామ సర్పంచ్ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

భగీరథ నీళ్లు రాక ఇబ్బందుల్లో ప్రజలు

సమస్యను పరిష్కరించే దిశగా ఎస్సై సతీష్

నవతెలంగాణ-బచ్చన్నపేట



బచ్చన్నపేట మండలంలోని పలు గ్రామాల్లో పది రోజులుగా మిషన్ భగీరథ నీళ్లు రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎస్సై సతీష్ తెలిపిన వివరాల ప్రకారం గత పది రోజుల క్రితం విఎస్ఆర్ నగర్ శివారులో రహదారి పక్కన గల భగీరథ పైపులైన్ ఎన్‌హెచ్ రహదారి మరమ్మతుల్లో భాగంగా పగిలిపోవడంతో మండలంలోని ఆలీంపూర్, బచ్చన్నపేట, పోచన్నపేట, కాశీనగర్, చిన్న రామంచర్ల, నారాయణపురం, నక్క వాని గూడెం ఇలా పలు గ్రామాలకు భగీరథ నీళ్లు కరువయ్యాయి. ఇట్టి గ్రామాల ప్రజల సమస్య పరిష్కారం కోసం భగీరథ అధికారులు స్థానిక పోలీసులను సంప్రదించగా ఎస్సై సతీష్ ప్రత్యేక చొరవ తీసుకొని జాతీయ రహదారి మరమ్మత్తులకై కాంట్రాక్టర్ ను పిలిపించి సంబంధిత రెండు శాఖల బాధ్యులచే మరమ్మత్తులు చేయించినట్లు తెలిపారు. మరమ్మతులు తాత్కాలికంగానే ఎన్‌హెచ్ వారు చేయించడం జరుగుతుందని, భగీరథ పైప్ లైన్ అందుబాటులో లేకపోవడంతో హైదరాబాదు నుంచి తీసుకురావడం జరగనుందని, అప్పటివరకు ఐరన్‌పైపుతో వెల్డింగ్ చేసి తాత్కాలికంగా భగీరథ నీళ్ల విడుదల చేయడం జరగనుందని అధికారులు తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక పోలీసులు, భగీరథ, అధికారులు, ఎన్‌హెచ్ బాధ్యులు పాల్గొన్నారు.

గౌడ సంఘాల ఐక్యవేదిక మండల అధ్యక్షుడిగా యాకయ్య గౌడ్

నవతెలంగాణ-పాలకుర్తి




గౌడ సంఘాల ఐక్యవేదిక మండల అధ్యక్షుడిగా మండలంలోని విసునూరు గ్రామానికి చెందిన ఎంపీటీసీ మాటూరి యాకయ్యగౌడ్, గౌడ సంఘాల ఐక్యవేదిక సోషల్ మీడియా మండలకన్వీనర్‌గా మండలంలోని లక్ష్మీనారాయణపురం గ్రామానికి చెందిన గూడ రవీందర్‌గౌడ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం మండల కేంద్రంలోగల గౌడ సంఘం కమ్యూనిటీహాల్లో గౌడ సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో యాకయ్యతో పాటు 15 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యాకయ్యగౌడ్, రవీందర్‌గౌడ్‌లు మాట్లాడుతూ అన్ని గౌడ సంఘాలు ఏకమై ఐక్యవేదికను ఏర్పాటు చేసి గురుతరమైన బాధ్యతను అప్పగించారని తెలిపారు. గౌడసంఘాల నాయకులు ప్రతినిధుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా సమస్యల పరిష్కారం కోసం అందరిని కలుపుకొని ముందుకు సాగుతామన్నారు. బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా ఈనెల 18న జయంతిని విజయవంతం చేసేందుకు గౌడ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మానియామకానికి కృషిచేసి సహకరించిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో పలు గౌడ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అన్ని దానాలలో కెల్లా మహా అన్నదానం గొప్పది

ఎస్సై కనుకుల క్రాంతికిరణ్



నవతెలంగాణ-నెల్లికుదురు

అన్ని దానాలలో కెల్లా మహా అన్నదానం గొప్పదని నెల్లికుదురు ఎస్సై కనుకుల క్రాంతి కిరణ్, స్థానిక సర్పంచ్ బీరవెల్లి యాదగిరిరెడ్డిలు అన్నారు మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, ప్రాథమికోన్నంత పాఠశాల కేజీబీవీ పాఠశాల విద్యార్థులకు స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రాందేవ్ జువెలర్స్ షాపు యజమాని రాందేవ్ ఆర్థిక సహకారంతో వెయ్యి మంది విద్యార్థిని విద్యార్థులకు అన్నదాన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న సుమారు 1000 మంది విద్యార్థిని విద్యార్థులకు స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినందుకు నిర్వాహకుడైన రాందేవ్ జువెలర్స్ యజమాని రాందేవ్‌ను అభినందించినట్లు తెలిపారు విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం అన్ని రకాలుగా వసతులను ఏర్పాటు చేసిందని వారి విద్యాభివృద్ధి కోసం కష్టపడి చదివి ఉన్నంత శిఖరాలకు ఎదగడం కొరకు ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా పాఠ్యపుస్తకాలు ఉచిత డ్రెస్సులు వారికి కావాల్సిన మౌలిక వసతులను కూడా ఏర్పాటు చేసిందన్నారు. దీనిలో భాగంగా విద్యార్థులు ఈ అవకాశాల సద్వినియోగం చేసుకొని విద్యాబుద్ధులు బోధించిన గురువులకు, కన్న తల్లిదండ్రులకు, చదువుకున్న పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తెచ్చి ప్రతి సబ్జెక్టులో 10/10 మార్కులను సాధించి అత్యుత్తమ ఫలితాలను అందించాలని కోరినట్లు తెలిపారు. ఈమహా అన్నదాన కార్యక్రమం మీకోసమే మీ భవిష్యత్తు తరాల కోసం ఈరోజు ఈ ఒక్కరోజు భోజనాన్ని భుజించి విద్య పై ప్రత్యేక శ్రద్ధ సాధించి ప్రతి విద్యార్థి ఏదో ఒక స్థాయికి ఎదగాలని కోరినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీవన్ ఇంద్రసేనారెడ్డి వెంకటరాజయ్య, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మణ్, బిజెపి మండల అధ్యక్షుడు చందు రాజ్ కుమార్, అన్నదానం కార్యక్రమానికి సహకరించిన సభ్యులు కేవ్‌సింగ్, సరోన్ రామ్, సర్వంలాల్, చైతన్‌సింగ్ మగరాయి గోమన్సింగ్, ధర్మరాం చౌదరి తదితరులు పాల్గొన్నారు.

రావూరు మీదుగా బస్సులు నడపాలని సర్పంచ్ ధర్నా

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని రావూరు మీదుగా బస్సులు నడపాలని బుధవారం స్థానిక సర్పంచ్ బండి సంతోష్‌కుమార్ స్థానిక నాయకులు, గ్రామస్తుల తో కలిసి గ్రామంలోని ప్రధాన రహదారిపై ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొర్రూరు-నర్సంపేట, వరంగల్ - వయా పర్వతగిరి నుండి వయా రావూరు మీదుగా బస్సులు నడపాలని కోరారు. ఇంతకు ముందు కూడా ఆయా ఆర్టీసి అధికారులకు,సంబంధిత డిపో మేనేజర్ల దృష్టికి తీసుకువెళ్లినట్లు చెప్పారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రావూరు మీదుగా బస్సులు నడపాలని స్థానికులు కోరుతున్నారు.

ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్‌గా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ నెమురుగొమ్ముల సుధాకర్‌రావు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఆరోగ్యశ్రీ ట్రస్టు చైర్మన్‌గా నియమితులైన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ నెమురుగొమ్ముల సుధాకర్‌రావు రాష్ట్ర వైద్య, ఆరోగ్యం, ఆర్థిక శాఖల మంత్రి టి.హరీశ్‌రావు, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. సీఎం కేసీ ఆర్ ఆశయాలకనుగుణంగా ప్రజలకు మరింత సేవ చేయడానికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఇద్దరు మంత్రులు డాక్టర్ సుధాకర్‌రా వును అభినందించారు. డాక్టర్ సుధాకర్‌రావుతోపాటు రాష్ట్ర కార్పొరే షన్ ఛైర్మన్లు వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఆకుల లలిత వారి వెంట వున్నారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి

డిప్యూటీ తహశీల్దార్ భద్రునాయక్

నవతెలంగాణ-శాయంపేట

18 ఏళ్ల పైబడిన ప్రతిఒక్కరుఫారం-6 నింపి ఓటరుగా నమోదు చేసుకోవాలని డిప్యూటీ తహసిల్దార్ బద్రునాయక్ అన్నారు. మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం రెండవ స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమంలో భాగంగా బిఎల్‌వో, సూపర్వైజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించగా ముఖ్యఅతిథిగా డిటి బద్రు నాయక్ పాల్గొని మాట్లాడారు. ఈనెల 21న కొత్త ఓటర్ జాబితా ప్రచురించబడుతుందని అన్నారు. అక్టోబర్ 1, 2023 నాటికి 18 ఏళ్లునిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని అన్నారు. ఓటర్ నమోదు కోసం స్పెషల్ క్యాంపులు ఈనెల 26, 28, సెప్టెంబర్ 2, 3 లలో పోలింగ్ స్టేషన్లలో నిర్వహించబడుతుందని, బిఎల్వోలు, సూపర్వైజర్లు అందుబాటులో ఉంటారని తెలిపారు. తప్పుల సవరణకు ఫారం - 8, జాబితా నుండి తొలగింపకు ఫారం- 7, ఓటర్ నమోదుకు ఫారం-6 నింపి బిఎల్‌ఓ లకు అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌ఐ శరత్‌కుమార్, ఆర్‌ఐ హుస్సేన్, బిఎల్వోలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

బీసీబంధు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండల కేంద్రంలోని వివిధ గ్రామాలకు చెందిన 35 మంది లబ్ధిదారులకు హుస్నాబాద్ శాసనసభ్యులు వోడితల సతీష్ కుమార్ , హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ తో కలిసి హుస్నాబాద్ ఎంపీడీవో ఆఫీస్‌లో బిసిబంధు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల స్వప్న, సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, వైస్ ఎంపీపీ తంగెడ నగేష్, రైల్వే బోర్డు సభ్యులు యేల్తూరిస్వామి, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కడారి రాజు, ఎంపిటిసిలు వేముల రజిని వెంకన్న, భవాని దేవేందర్ రావు, అనూష, ఎల్కతుర్తి మండల పార్టీ అధ్యక్షులు సమ్మయ్య గౌడ్ , మాజీ ఎంపీపీ మేకల కోమల, మండల సీని యర్ నాయకులు పిట్టల మహేందర్, గుండా ప్రతాప్ రెడ్డి, చదిరం నాగేశ్వర్ ఖమ్రుద్దీన్, యూత్ కన్వీనర్ మహిపాల్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

దివ్యాంగుల అనాథాశ్రమంలో అన్నదానం

నవతెలంగాణ-శాయంపేట

హనుమకొండలోని అతిథి దివ్యాంగుల అనాధాశ్రమంలో శాయంపేట గ్రామ సర్పంచ్ కందగట్ల రవి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రవి తన జన్మదిన వేడుకలను దివ్యాంగుల మధ్య జరుపుకుని స్వీట్లు పంపిణీ చేశారు. దాతలు కూడా ముందుకు వచ్చి దివ్యాంగుల ఆశ్రమానికి తమ వంతు ఆర్థిక సాయం అందించి తోడ్పాటు ఇవ్వాలని సర్పంచ్ రవి కోరారు.

కేసీఆర్ హయాంలోనే ఇంటింటికి సంక్షేమ పథకాలు

నవతెలంగాణ-శాయంపేట

సీఎం కేసీఆర్ హయాంలోనే ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి అన్నారు. మండలంలోని ప్రగతి సింగారం, అప్పయ్య పల్లె, నేరేడుపల్లి గ్రామాలలో బుధవారం ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి ఇంటింటి సర్వేచేపట్టారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామ్ శెట్టి లతా లక్ష్మారెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, సర్పంచులు పోతు సుమలత రమణారెడ్డి, రఘుపాల సంజీవరావు, ఆకుతోట రాజేష్, సోషల్ మీడియా కన్వీనర్ అశోక్, పిఏసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, పరకాల ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ రేణుగుంట్ల సదయ్య,నాయకులు ఇమ్మడిశెట్టి రవీందర్, ఆకుతోట సమ్మిరెడ్డి, రాజు, సంజీవరావు, రమేష్, జయపాల్ రెడ్డి, శ్రీను, సతీష్ పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు స్థల పరిశీలన

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ అడ్డుగా ఉండడంతో మరొకచోట ఏర్పాటు కోసం స్థలాన్ని బుధవారం ట్రాన్స్‌కో ఏడిఈ దేవేందర్, ఏఈ రాజ్ కుమార్ పరిశీలించారు. గ్రామస్తులు ఎలాంటి అభ్యంతరాలు చెప్పకపోవడంతో వెంటనే బస్టాండ్ సెంటర్లో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించి కొత్త ప్రదేశంలో ఏర్పాటు చేయాలని ఏఈ రాజ్ కుమార్ ను ఆదేశించారు.

రెండవ రోజు సమ్మెలో కాంట్రాక్టు ఏఎన్ఎంలు



నవతెలంగాణ-మట్టెవాడ

వైద్య ఆరోగ్యశాఖలో గత 20 సంవత్సరాల నుండి కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఏ ఎన్ ఎంలను యధావిధిగా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు వరంగల్, హనుమకొండ జిల్లాల వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం ముందు రెండవ రోజు సమ్మె కొనసాగించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.యాద నాయక్ మాట్లాడుతూ కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎంలు,అర్బన్ హెల్త్ సెంటర్స్ ఏఎన్ఎంలు, యూరోపియన్ ఏఎన్ఎంలు, హెచ్ ఆర్డి ఏఎన్ఎంలు,ఆర్ సి హెచ్ ఏఎన్ఎంలు,ఇతర అన్ని స్కీంలలో పనిచేస్తున్న ఏఎన్ఎంలు గత రెండు దశాబ్దాలుగా రెగ్యులర్ కాకుండ,సమాన పనికి సమాన వేతనం అమలు కాకుండ, ఇతర అన్ని సమస్యలు పరిష్కారం కాకుండ నిర్లక్ష్యానికి గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్ ఏఎన్ఎం లందరిని యధావిధిగా పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,మాన్యాయమైన సమస్యలు పరిష్కారం అయ్యేవరకు సమ్మెను కొనసాగిస్తామని తేల్చి చెప్పారు. ఈకార్యక్రమంలో యూనియన్ నాయకులు మాధవి,అనిత, స్వరూప, ప్రభావతి, సరోజ, నర్మద, విజయలక్ష్మి,రోజీ, వరలక్ష్మి, సునీత,విజయ,రజిత,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని బ్రతికించిన మహనీయుడు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

మాజీ ప్రధాని, భారత రత్న అటల్ బిహారీ వాజ్ పేయి వర్ధంతి సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, అటల్ ఫౌండేషన్ యువజన విభాగం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఏనుగుల రాకేష్ రెడ్డి బుధవారం తన క్యాంపు కార్యాలయంలో వాజ్ పాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాను వాజ్ పాయ్ ని ఆదర్శంగా తీసుకొని రాజకీయాల్లోకి రావడం జరిగిందని, తనలాంటి ఎందరో ఎదుగుతున్న నాయకులకు వారి జీవితం ఆదర్శం అని అన్నారు. రాజకీయాలు అంటే కేవలం అధికారం మాత్రమే కాదని బాధ్యత గల ప్రతిపక్షంగా ఉండటం కూడా ఒక హెూదానే అని నిరూపించడం కోసం కేవలం ఒక్క సీటు తేడాతో అవిశ్వాస తీర్మానం లో ప్రధాన మంత్రి పదవిని వదులుకున్న మహనీయుడు అని అన్నారు. కార్గిల్ యుద్ధం ద్వారా, ప్రొక్రాన్ అను పరీక్ష ద్వారా ప్రపంచానికి భారత్ శక్తి సామర్థ్యాలు తెలిపాంని అన్నారు. ప్రతిపక్ష నాయకులు సైతం వారి మాటలకు, వారి పాలనకు ముద్దు ముక్క లయ్యే వారంటే ఎంతటి మహెూన్నతమైన వ్యక్తిత్వం గలవారో అర్థం చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో గౌరీశంకర్, శివరాం, అభిషేక్,రూప్ సింగ్, కిరణ్, సతీష్ రెడ్డి,అటల్ ఫౌండేషన్ సభ్యులు పురుషోత్తం,రణధీర్,వినయ్,గణేష్, రాజు, కిరణ్ నాగరాజు, వంశీ లు పాల్గొన్నారు.

కొండాయి వరద బాధితులకు జంగమ సమాజం చేయూత

నవతెలంగాణ-హసన్‌పర్తి

ఇటీవల వర్షాలతో సర్వం కోల్పోయిన కొండాయి వరదబాధితుల సహాయార్థం జంగమ సమాజం ముందుకు వచ్చింది. ఈ సందర్భంగా 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ నేతృత్వంలో కొండాయి బాధితులకు జంగమ సమాజం నేతృత్వంలో నిత్యాసర సరుకులను పంపిణీ చేశారు. వరద బాదతులకు తనవంతు సహాయంగా చేయూతనందించిన జంగమ సమాజానికి కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, గురుమూర్తి గురుదత్తు, గురుమూర్తి భద్రదేవ్, గురుమూర్తి కళ్యాణ్‌లు కృతజ్ఞతలు తెలిపారు.

మాదిగల పట్ల కాంగ్రెస్ చిత్తశుద్ధి నిరూపించుకోవాలి : ఈర్ల కుమార్







నవతెలంగాణ-కాశిబుగ్గ

ఎస్సీ వర్గీకరణపై రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని మహాజన సోషలిస్ట్ పార్టీ వరంగల్ తూర్పు నియోజకవర్గ ఇన్చార్జ్ ఈర్ల కుమార్ మాదిగ కోరారు. బుధవారం 18వ డివిజన్ ప్రతాప్ నగర్ కమిటీహాల్‌లో ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి హాజరైన ఈర్ల కుమార్‌మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు నివేదిక ఇచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ వద్దకు వెళితే రేవంత్ రెడ్డి వర్గీకరణ పట్ల స్పష్టత ఇవ్వకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. పార్లమెంటు సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ పై రేవంత్‌రెడ్డి మాట్లాడడం లేదని సభలు సమావేశాలు పెడితే మాత్రం ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని దాటివేసి దోరని అవలంబిస్తున్నాడని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి మాదిగ సమాజానికి చేసింది ఏమీ లేదని ఆయన మాటలు మాదిగల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉన్నాయని తమను కించపరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీలో మాదిగలకు సరైన ప్రాతినిధ్యం లేదని, కాంగ్రెస్‌పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఉపాధ్యక్షుడు, ఎమ్మెల్సీ లుగా మాలలే ఉన్నారని అన్నారు. 20 శాతం ఉన్న మాలలకు ప్రాతినిధ్యం కల్పిస్తూ 80శాతం ఉన్న మాదిగలను విస్మరించడం తగదన్నారు. సమావేశంలో ఎం ఎస్ పి వరంగల్ మండల కన్వీనర్ గంగారపు మల్లన్న ఎమ్మార్పీఎస్ 19,18వ డివిజన్ ఇన్చార్జిలు కవ్వంపల్లి దేవి ప్రసాద్, అయిత క్రాంతి పాల్గొన్నారు.

శాయంపేట : తెలంగాణ కాంగ్రెస్ చీఫ్ రేవంత్ రెడ్డి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకష్ణపై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పెంబర్తి భరత్ చంద్ర డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న హయాంలో కూడా ఎస్సీ వర్గీకరణ ఎందుకు చేపట్టలేదని మండిపడ్డారు. కేవలం ఎన్నికలలో లబ్ధి పొందడానికి ఎస్సీ వర్గీకరణ కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందని చెప్పిన ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఎస్సీ వర్గీకరణ గుర్తుకు రాలేదా అని అన్నారు. మంద కష్ణ పై తప్పుడు ఆరోపణలు చేస్తే రాబోయే రోజుల్లో కాంగ్రెస్ నాయకులకు ప్రజలే తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పెంబర్తి శ్రీనివాస్, నాగరాజు, సారయ్య, మొగిలి, ఐలయ్య, గడ్డం సాంబయ్య పాల్గొన్నారు.

రేవంత్ అనుచిత వ్యాఖ్యలు అహంకారపూరిత మాటలే

హనుమకొండ : ఎస్సీల వర్గీకరణపైన కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వంపైన ఒత్తిడి తేవడం కోసం కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఖర్గేతో, యువ నాయకుడు రాహుల్ గాంధీ తో లేఖలు రాపించి వర్గీకరణ పైన తమ చిత్త శుద్ధి చాటుకోవాలని మొన్న హైదరాబాద్ లోని గాంధీ భవన్లో తెలంగాణ ఇంఛార్జి ఠాక్రేను, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని కలిసిన మంద కృష్ణమాదిగ గురించి అనుచిత వ్యాఖ్యలు చేసిన రేవంత్ రెడ్డి తక్షణమే మాదిగ జాతికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఎంఎస్ పి జాతీయ నాయకులు వేల్పుల సూరన్న డిమాండ్ చేశారు. బుధవారం గద్దల సుకుమార్ మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో హాజరైన సూరన్న మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణ చట్టబద్ధత కోసం 29 ఏళ్లుగా నిజాయితీగా ఉద్యమం చేస్తున్న మంద కష్ణ మాదిగ గురించి పూటకో పార్టీ మారే రేవంత్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చెయ్యటం సిగ్గు చేటని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి నాయకులు జన్ను దినేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చేతళ్ల శివ మాదిగ, ఏం వైయస్ సీనియర్ నాయకులు రాజరపు కిరణ్ మాదిగ, మంద వర్ధన్ మాదిగ, ఎమ్ఎస్ ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

పంటలు దెబ్బతిన్న రైతులను ఎవరు ఆదుకోవాలి

నవతెలంగాణ-నడికూడ

భారీ వర్షాలతో నష్టపోయిన పంట పొలాల రైతులను ఎవరు ఆదుకోవాలని పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని ప్రశ్నించారు. బుధవారం పరకాల నియోజకవర్గంలోని నడికూడ మండలంలోని వరికోల్ గ్రామంలో దాసరి కుంట, తౌడుచెరువు , నల్ల చెరువుల కట్టలను, భారీ వర్షాలతో పంట పొలంలో ఇసుక మేట పెట్టిన ప్రాంతాలను మండల అధ్యక్షుల ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి మాట్లాడుతూ భారీ వర్షాలతో దెబ్బతిన్న పంట పొలాలు, చెరువు కట్టలకు వచ్చిన ఫండ్ ను అభివృద్ధి ప్రదాత అని పేరు చెప్పుకునే పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఇంకా మీ సొంత అభివృద్ధికే వాడుకుంటావా అని ప్రశ్నించారు. వచ్చిన ఫండ్ ను చెరువు కట్టలకు ఎంత, దెబ్బతిన్న పంటలకు ఎంత, దెబ్బతిన్న రోడ్లకు ఎంత కేటాయించారో ప్రజలకు తెలపాలని అన్నారు. ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో ప్రజలను మభ్యపెట్టి కల్లబొల్లి మాటలతో తిప్పుకుంటావని, రైతులు 700 ఎకరాలు దెబ్బతింటే వారికి ఎటువంటి ఆర్థిక సహాయం చేశావో తెలపాలని డిమాండ్ చేశారు. ఒక్కొక్క రైతు తన భూమి సాగు చేయాలంటే లక్ష నుండి 5 లక్షల ఖర్చు అవుతున్నాయని దానిని ఎవరు భరిస్తారు. ప్రభుత్వం నుండి రైతులకు తక్షణ సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ప్రజల సొమ్మును నీవు ఎట్ల దోచుకుంటున్నావో, మీ అనుచరులు ప్రజలను ఎంత కష్టపెడుతున్నారో ప్రజలందరు గమనిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో నీకు బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నడికుడ మండల అధ్యక్షుడు గోగుల రాజిరెడ్డి, జిల్లా కార్యదర్శి ఎర్రం రామన్న, బీజేవైఎం నాయకులు ఎరకల దివాకర్, సీనియర్ నాయకులు దుబాసి వెంకటస్వామి, నడికుడ ప్రధాన కార్యదర్శి గోనెల కోటేశ్వర్, నాయకులు బలభద్ర రాజు, సల్ప సురేష్ , ఆకుల రమేష్, ఆకునూరి రమేష్, శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

హసన్‌పర్తి వాకర్స్ అసోసియేషన్ నూతన కమిటీ

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండల కేంద్రంలోని హసన్‌పర్తి పెద్ద చెరువు కట్టపై హసన్‌పర్తి వాకర్స్ అసోసియేషన్ నూతన కమిటీకి ఎన్నికలు జరిగాయి. జిల్లా వాకర్స్ అసోసియేషన్ 303 డిప్యూటీ గవర్నర్ మారపల్లి రాంచంద్రారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా పావుశెట్టి వెంకటేషం, అధ్యక్షుడిగా ఆకుతోట రమేష్, ఉపాధ్యక్షులుగా బరుపటి జగదీశ్వర్, ఎడ్ల సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా ఆరెల్లి వెంకటస్వామి, సహాయ కార్యదర్శులుగా పర్ష సతీష్, వేల్పుల సంపత్, కోశాధికారిగా కోడెల మురళి, మీడియా కన్వీనర్‌గా కందుకూరి సంజీవ్, కార్యవర్గ సభ్యులుగా ఆకుతోట చంద్రమౌళి, దాడి సదానందం, శీలం వెంకటేశ్వర్లు, మోడెం ఐలయ్య, సీనియర్ సలహాదారులుగా ఆరెల్లి కుమారస్వామి, పర్వ వెంకటయ్య, రెబెల్లి ఓంప్రకాష్‌లు ఎన్నికైనట్లు జిల్లా వాకర్స్ అసోసియేషన్ 303 డిప్యూటీ గవర్నర్ మారపల్లి రాంచంద్రారెడ్డి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆకుతోట చంద్రమౌళి, పాకాల బుచ్చిరెడ్డి, ఉప్పుల నటరాజ్, సుధాకర్‌రెడ్డి, రమేష్, ఐలయ్య, వెంకటొరెడ్డి, పాకశాస్త్ర ప్రావీణ్యులు కుమారస్వామి, ఐలయ్య, తోటీసు లక్ష్మీనారాయణ, లక్ష్మణ్, సంద్రు నటరాజ్, సత్యం, గుండమీది కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

పేదవాడి ఆకలి తీర్చడమే లయన్ ఫౌండేషన్ లక్ష్యం

జిల్లా లీడర్‌షిప్ కోఆర్డినేటర్ లయన్ డాక్టర్ అజిత్‌కుమార్

నవతెలంగాణ-హసన్‌పర్తి

పేదల ఆకలి తీర్చడమే లయన్ ఫౌండేషన్ లక్ష్యమని జిల్లా లడర్‌షిప్ కోఆర్డినేటర్ లయన్ డాక్టర్ దివి అజిత్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఎలుకరాజు శ్రీకాంత్ నేతృత్వంలో లయన్స్ క్లబ్ ఆఫ్ హసన్‌పర్తి ఆధ్వర్యంలో వీల్‌ఆన్‌మీల్స్ మొబైల్ వాహన ఉచిత అల్పాహార వితరణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. 105 సంవత్సరాల చరిత్ర గలిగిన ప్రపంచంలో ఏకైక సేవ సంస్థ లయన్స్ అంతర్జాతీయ సేవా సంస్థ అన్నారు. లయన్స్ ఫౌండేషన్ ద్వారా మన జిల్లాకు వీల్స్ ఆన్ మీల్స్ అనే వాహనంలో హనుమకొండ మెటర్నిటి హాస్పిటల్,వరంగల్ ఎంజీఎం, తొర్రూర్, జనగామ ప్రాంతాలలో గత 46 రోజులుగా అల్పాహారవితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. బుధవారం జోన్‌చైర్‌పర్సన్ లయన్ పావుశెట్టి కిరణ్ పుట్టిన రోజును పురస్కరించుకొని హసన్‌పర్తిలో ఈ అల్పాహార వితరణ కార్యక్రమం చేయడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమం ద్వారా 350 మంది అన్నార్థులకు ఆకలి తీరిందన్నారు. జిల్లా గవర్నర్ లయన్ వెంకటేశ్వరరావు తన మానస పుత్రిక అయిన వీల్స్ ఆన్ మీల్స్ సేవాసంవత్సరకాలం అన్నార్థులను ఆదుకోవాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి ఇనుముల కపాకర్, ఆత్మ చైర్మెన్ కందుకూరి చంద్రమోహన్, బీఆర్ఎస్ 66వ డివిజన్ అధ్యక్షులు పాపిశెట్టి శ్రీధర్, చెన్నూరు శ్రీనివాస్, గంగారపు రజనీకాంత్, రాజేంద్రం, తోట సంపత్, శ్యాం సుందర్, నాగమళ్ళ సుధీర్, బొల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా డాగ్ బ్రీడర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-హసన్‌పర్తి

హన్మకొండ బాలసముద్రం పెట్ పార్క్‌లో డాగ్ బ్రీడర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా డాగ్ బ్రీడర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. అధ్యక్షుడిగా మల్యాల దేవేందర్, ప్రధాన సలహాదారుడిగా వీరారెడ్డి రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా రౌతు గౌతమ్, ఉపాధ్యక్షులుగా బల్మూరి మారుతి రావు, పింగీలి ఆదిత్యరెడ్డి, పులి గిరిష్, బొజ్జరాజు, జింక రమేష్, సంయుక్త కార్యదర్శులుగా శ్రీనివాస కష్ణ, వల్లాల శ్రీకాంత్‌గౌడ్, ఒంటరి అరుణ్, కోశాధికారి శ్యాం సుందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా రాంగిరి దిలీప్, కరిమిల్ల వంశీరావు, జన్ను ప్రశాంత్, కొట్టే శ్రీధర్, సిలివేరు సక్సేనా, ఎలగందుల అయ్యప్ప, వీర్ల అశోక్, జానపట్ల లక్ష్మణ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీ నియామకానికి సహకరించిన సుమారు 100 మంది బ్రీడర్ సభ్యులు నూతన కమిటీ సభ్యులను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఆత్మకూర్ సర్పంచ్‌గా పర్వతగిరి రాజు

జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ

నవతెలంగాణ-ఆత్మకూర్

ఆత్మకూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్‌గా పర్వతగిరి రాజు ను కొనసాగిస్తూ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఉత్తర్వులు జారీ చేశారు. బుధవారం గతంలో సర్పంచ్ పర్వతగిరి రాజును జిల్లా కలెక్టర్ పదవి నుంచి తొలగించిన విషయం తెలిసిందే. హైకోర్టును ఆశ్రయించిన సర్పంచ్ పర్వతగిరి రాజు హైకోర్టు అన్ని విధాల పరిశీలించిన అనంతరం ఎలాంటి అవినీతి అక్రమాలు జరగలేదని చేసిన పనులకు అన్నిబిల్లులు, రికార్డులు సరిగ్గా ఉన్నాయని సర్పంచ్ గా పదవి బాధ్యతలు కొనసాగించేందుకు మధ్యంతర ఉత్తర్వులను హైకోర్ట్ జారీచేయడంతో జిల్లా కలెక్టర్ పదవి బాధ్యతలను సర్పంచ్ పర్వతగిరి రాజుకు అందచేయాలని ఆదేశాలను జారీచేశారు.

భూతగాదాలో వ్యక్తికి గాయాలు

నవతెలంగాణ-ఖానాపురం



భూమి గెట్ల పంచాయతీలలో సొంత పాలోల్ల మధ్య గొడవ పెరగడంతో దాడికి దిగి వ్యక్తికి గాయాలైన సంఘటన మండల కేంద్రంలోని రంగాపురం గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు అందించిన వివరాల ప్రకారం కందిక యాకయ్య, మొగిలి, కిషన్, నరేష్ వారి తాతలనాటి ఆస్తి నాలుగు భాగాలు చేయాల్సి ఉండగా ఆస్తి పంపకాల మధ్యలో గొడవ నెలకొన్నదని తెలిపారు. పలుమార్లు పంచాయతీలో డిపాజిట్లు పెట్టి పంచాయతీలు చేసినను సదరు వ్యక్తులు కట్టుబడి ఉండటం లేదని తెలిపారు. బుధవారం కందిక యాకయ్య గొడవలల్లో ఉన్న భూమిలో మోటారు పెట్టారు. పంచాయతీలో ఉన్న భూమిలో మోటర్ ఎలా పెడతావని మొగిలి నరసయ్య పై వాదనకు దిగారు. అదే క్రమంలో వారి ఇరువురి మధ్య వాదన పెరిగి మొగిలి నరసయ్య పై కర్రతో దాడి చేసే క్రమంలో కింద పడగా తలకు గాయాలయ్యాయి. గత కొంతకాలంగా వారిరువురి మధ్య నడుస్తున్న పంచాయతీలు పోలీస్‌స్టేషన్ వరకు కూడా వెళ్లాయని స్థానికులు తెలిపారు. యాకయ్యను వైద్యం నిమిత్తం ఏరియా ఆసుపత్రికితరలించారు. ఘర్షణకు దారి తీసిన భూతగాధ విషయమై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

వరి పంటలో రైతులు మెళకువలు పాటించాలి

జేడిఏ ఉషాదయాళ్

నవతెలంగాణ-వర్ధన్నపేట

రైతులు వరి పంటలు మేలుకోలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని ఉషా దయాల్ రైతులకు సూచించారు. రైతు సాగు క్షేత్రం క్రాప్ బుకింగ్ లో భాగంగా బుధవారం మండలంలోని రామవరం గ్రామ ములో జెడిఎ ఉషాదయాల్ పొలంలో స్వయంగా వరి సాగుపై , కాటన్ క్రాప్ రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ. వరి పంటలో రైతులు చేయకూడని పనులను సూచించారు. రైతులు ఇప్పటికి అక్కడక్కడ నాట్లు వేస్తున్నారు ఇది సరైనది కాదు అని అన్నారు. ముదురు నారు నాట్లు వేయరాదన్నారు. తెగులు,పోషకలోపాల వల్ల రైతులు నష్టపోతారన్నారు. యూరియా ఎరువులు ఎక్కువగా వాడరాదన్నారు. యూరియాతో కార్బో ఫ్రాన్ 3జీ గుళికలు కలిపి వేయకూడదన్నారు. గుళికలు తప్పకుండా దోసు 10కేజీ ఇసుకలో కలిపి చల్లాలి అని అన్నారు. మూడంగుళాల నీరు ఉండేలా చూసుకోవాలి అన్నారు. ఈ మధ్యకాలంలో యూరియాలో డీజిల్ కలిపి వరి పంట పైనా చల్లుతున్నారన్నారు. ఈ పద్ధతి సరైనదికాదు అన్నారు. పురుగుమందులు వడినపుడు తప్పకుండ వేప నూనె 5ఎంఎల్ లీటరు నీటికి వాడాలన్నారు. చాలా మంది రైతులు ఇప్పటికి 20:20:0,28:28: ఫాస్పేట్ ఎరువులు వాడుతునారు ఇది సరైనది కాదు అని అన్నారు. ముఖ్యమైన పోషకాలు జింక్ కానీ రైతులు రావటంలేదు ఎరువులు, పురుగు మందులు కలిపి వాడరాదనీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఎస్ ఎం కన్సల్టెంట్ సారంగం ,ఏఈఓ కావ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో ఆత్మస్థైర్యం పెరుగుతుంది

జిల్లా ఒలంపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి కైలాష్

నవతెలంగాణ-కాశిబుగ్గ

క్రీడలతో మానసిక ఉల్లాసం ఆత్మస్థైర్యం పెరుగుతుందని వరంగల్ జిల్లా ఒలంపిక్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కైలాష్ యాదవ్ అన్నారు. బుధవారం పోచమ్మ మైదాన సమీపంలోని కెమిస్ట్రీ భవన్ లో వరంగల్ జిల్లా స్థాయి జూనియర్ జూడో పోటీలను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కైలాష్ యాదవ్ తో పాటు ఇప్లాస్ ఫౌండేషన్ అధినేత ఎలగొండ ప్రవీణ్ కుమార్, 22వ డివిజన్ కార్పొరేటర్ బసవరాజు కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రీడాకారులు ఉద్దేశించి వారు మాట్లాడుత క్రీడల ద్వారా క్రీడాకారులకు శారీరక మానసిక రుగ్మతలను రూపుమాపే విధంగా క్రీడలు దోహద పడతాయి అని మనోధైర్యాన్ని నింపుతూ రానున్న రోజులలో జిల్లా స్థాయి నుండి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వరకు క్రీడా ప్రతిభ ఇలాంటి శిక్షణ శిబిరాలు ఉపయోగ పడుతాయి అని తెలిపారు. ఈ శిక్షణ శిబిరాలలో వివిధ క్రీడలలో శిక్షణ పొందుతున్న క్రీడా కారులు వారి ఆత్మస్థైర్యాన్ని కోల్పోకుండా శిక్షణ పొంది మరి ముందు ముందు జరిగే క్రీడలలో మీ మెరుగైన క్రీడను ప్రదర్శించి ఉన్నత స్థానంలో ఉండే విధంగా ప్రయత్నించాలని తెలిపారు. క్రీడాకారులకు ముఖ్యంగా శుభాశీస్సులు తెలుపుతూ క్రీడలతో పాటు సరైన విద్యను అభ్యసించి వారి జీవిత లక్ష్యాన్ని చేరుకునే విధంగా మానసిక ఒత్తులు లేకుండా ఈ క్రీడల ఉపయోగపడతాయి అని వెల్లడించారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర జూడో అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు దుపాకి సంతోష్ కుమార్, సీనియర్ జూడో కోచ్ బి. వీరాస్వామి, వంశీధర్, కోచ్‌లు నాగరాజు, సాయి రామ్ యాదవ్, యస్. కుమార్, జన్ను సుజాత, జే.లింగమూర్తి, సీనియర్ జూడో క్రీడాకారులు టీ. భాస్కర్, యుగేందర్, బీకే.రాజు, పి.పులిరాజు, కమలాకర్, తదితరులు పాల్గొన్నారు.

ఐదుగురు విద్యార్థుల డిబార్

నవతెలంగాణ-కేయూ క్యాంపస్

కాకతీయ విశ్వవిద్యాలయ పరిధిలో జరుగుతున్నా కేయూ రెండవ సెమిస్టర్ పరీక్షల్లో నేడు ఐదుగురు విద్యార్థులను మాల్‌ప్రాక్టీసు కింద బుక్ చేసినట్టు పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి, అదనపు పరిక్షల నియంత్రణ అధికారిణి ఆచార్య ఎస్.జ్యోతి తెలిపారు, వీరిలో వరంగల్ ఎ.ఎస్.ఎం కాలేజీ పరిక్షా కేంద్రంలో ఒక్కరు, హనంకొండ విశ్వవిద్యాలయ మహిళా పీజీ కళాశాల లో నలుగురు ఉన్నట్టు, నిబంధనల ప్రకారం చర్యలు ఉంటాయి అని వారు తెలిపారు.

మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-రాయపర్తి

వారంతా ఒకే పాఠశాలలో చదువుకున్నారు తదుపరి వేరువేరు రంగాలలో స్థిరపడ్డారు. అయినప్పటికీ బాల్య మిత్రులు ఎవరికి ఎలాంటి ఆపద వచ్చిన ఆర్థిక సహాయం చేస్తూ అండగా నిలుస్తున్నారు. మండలంలోని తిర్మలాయపల్లి గ్రామానికి చెందిన ముద్రబోయిన సాంబరాజు ఇటీవల అనారోగ్య సమస్యతో మరణించగా అతనితో చదువుకున్న 2007-08 పదవ తరగతి విద్యార్థులు బుధ వారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి 28,300 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఇకపైకూడా మిత్రుడి కుటుంబ కష్టసుఖాల్లో పాలు పంచుకొని అండగా నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గజవెళ్లి ప్రసాద్, గోగుల రమణాకర్, మామిడాల రమేష్, మేడ సుధాకర్, జలగం యాకయ్య, మునిగాల రాజశేఖర్, సుంకరి సతీష్, గిరగాని శ్రీను, గూడూరు ప్రేంచంద్ పాల్గొన్నారు.

చెట్టుపై నుండిపడి గీత కార్మికుడికి గాయాలు

నవతెలంగాణ-ఖానాపురం

ప్రమాదవశాత్తు గీత కార్మికుడు తాడిచెట్టు పై నుండి కిందపడి గాయాలు పాలైన సంఘటన మండల కేంద్రంలోని ధర్మరావుపేట గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు అందించిన వివరాల ప్రకారం కదిరే వెంకన్న (50) వత్తిరీత్యా గీత కార్మికుడు. రోజువారి దినచర్యలో భాగంగా బుధవారం సాయంత్రం కళ్ళు తీయడానికి ధర్మరావుపేట గ్రామంలోని బాలుతండాలో తాటిచెట్టు పైకి ఎక్కి ప్రమాదవశాత్తు క్రింద పడ్డారని తెలిపారు. గమనించిన స్థానికులు నర్సంపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంలో చేయి, కాలు విరిగినట్లు వారు తెలిపారు. మెరుగైన వైద్యం కోసం ఎంజీఎం ఆసుపత్రికి తరలిస్తున్నట్లు తెలిపారు.

ఉచిత వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ఎల్కతుర్తి

ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కుడిదాడి అనిత రాజు అన్నారు. మండలంలోని చింతలపల్లి గ్రామంలో భవన నిర్మాణ, అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల కోసం నిర్వహిస్తున్న ఉచిత ఆరోగ్య శిబిరాలను కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గ్రామ పంచాయితి ఆవరణంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ పాల్గొని మాట్లా డుతూ కార్మికులు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం కార్మిక శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బొంకూరి రజిత రవీందర్, డాక్టర్ రాజుకుమార్, క్యాంప్ కో ఆర్డినేటర్ బిరెల్లి శశిధర్, టెక్నీషియన్స్ మైథిలి, రోజారాణి, రేణుక, రాజేష్, సాయి భారత్, రమ్య, సరిత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి కాదు.. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు



నవతెలంగాణ-నడికూడ

మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో నిన్న జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ ర్యాలీలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అచ్చ సుదర్శన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. ప్రభుత్వము ఈ విద్యా సంవత్సరం ప్రవేశపెట్టిన నూతన యూనిఫామ్ డ్రెస్‌లో విద్యార్థులతో పాటు, తనుకూడ హాజరు కావడం అటు విద్యార్థులు, ఇటు ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు ఆశ్చర్యానికి గురి అయ్యారు. ఈ సందర్భంగా గ్రామప్రజలు, తల్లిదండ్రులు అందరూ ఉపాధ్యాయులకు కూడ విద్యార్థుల లాగా ఒక యూనిఫామ్ ఉంటే బాగుంటుందని భావించారు. అలాగే ఆ ఉపాధ్యాయుడు బస్‌కోసం వెయిట్ చేస్తున్న సమయంలోనీ ఫోటో సోషల్ మీడియాలో తెగవైరల్ అయ్యింది. అందరూ ప్రభుత్వ ఉపాధ్యాయులు ఈ ఉపాధ్యాయుడిలా పిల్లలతో కలవడిగా ఉంటూ వారికి మంచి విద్యాబుద్ధులు నేర్పిస్తే విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని విద్యార్థుల తల్లిదండ్రులు భావిస్తున్నారు. విద్యార్థులతో మమేకమై విద్యాబుద్ధులు నేర్పిస్తున్న ప్రధానోపాధ్యాయుడు అచ్చ సుదర్శన్ ను విద్యార్థుల తల్లిదండ్రులు అలాగే గ్రామస్తులు అభినందించారు.

వరద బాధితులకు దుప్పట్ల పంపిణీ



నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా రామన్నపేట వరదలకు వందలాది ప్రజలు కష్టాలు ఎదురుకుంటున్న తరుణంలో ఎమ్మెల్యే నరేందర్ వరద బాధితులను ఆదుకోవాలని ఇచ్చిన పిలుపుమేరకు మేరకు రామలింగేశ్వర దేవాలయ ట్రస్ట్ బోర్డు ఆధ్వర్యంలో వరంగల్ ప్రముఖ వ్యాపారి పొట్టి ఫణేష్ సహకారంతో బుధవారం వరద బాధితులకు పెద్ద ఎత్తున దుప్పట్లు పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ వైద్యులు తాళ్ల రవి హాజరై పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ట్రస్ట్ చైర్మన్ అప్పరాజు రాజు మాట్లాడుతూ దేవాలయాలు భక్తి తో మెరవాలి సమాజ సేవలో మురవాలి అన్న ధ్యేయంతో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు క్రమం తప్పకుండ చేపడుతున్నట్లు తెలియచేసారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ అప్పరాజు రాజు, సభ్యులు కటకం రాములు, బిట్ల శేఖర్, పప్పుల మంజుల,గంగిశెట్టి హరినాథ్ సమాజ సేవకులు డాక్టర్ రాజేంద్రప్రసాద్, ఈ ఓ వెంకట్రావు, ఆలయ ముఖ్య అర్చకులు రత్నాకర్, అర్చకులు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు నష్టపరిహారం పంపిణీ

నవతెలంగాణ-ఖానాపురం



మండలంలో గతనెలలో కురిసిన అతిభారీవర్షాలకు మంగళవారిపేట గ్రామంలో16 ఇండ్లు పూర్తిగా నేలమట్టమయ్యాయి,మరో 20 ఇండ్లు పాక్షికంగా దెబ్బతినగా, ఖానాపురం ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు బృందం బాధితులకు 16 మందికి ఒక్కొక్కరికి రూ.10వేల చెక్కులను మొత్తం రూ.1,60,000లు పంపిణీ చేశారు. అలాగే ఇండ్లు పాక్షికంగా నేలమట్టమైన బాధితులకు రూ.5వేల విలువ గల నిత్యావసర సరుకుల కిట్లను అందజేసినట్లు వారు తెలిపారు. నష్టపోయిన ఆదివాసి కుటుంబాలకు అండగా ఉండి, వెంటనే స్పందించి పరిహారం కోసం కషి చేసిన ఎమ్మెల్యే,అధికారులకు తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు గొంది నాగేశ్వరరావు, సర్పంచ్ బాదావత్ బాలకిషన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గొంది నరసయ్య గ్రామస్తులు, బాధితులు పాల్గొన్నారు.

నల్ల బెల్లం తరలిస్తున్న ముఠా అరెస్ట్

నవతెలంగాణ-కేసముద్రం రూరల్




కేసముద్రం మండలం లో ని బెరువాడ క్రాస్ రోడ్డు వద్ద కేసముద్రం పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా డీసీఎం(టీఎస్ 12 యూడీ9180) లో తెలంగాణ ప్రభుత్వ నిషేధిత నల్లబెల్లం 60 బస్తాలు (30 క్వింటాళ్ళు), 2 బస్తాల పటిక (1 క్వింటా) 10 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని ముగ్గురిపై కేసు నమోదు చేసి ఒక్కరిని అరెస్ట్ చేయగా ఇద్దరు పరారిలో ఉన్నారు. వాటి విలువ రూ.3,00,000/- ఉంటుందని కేసముద్రం ఎస్సై తిరుపతి తెలిపారు.

మిర్చి నారుపై గడ్డి మందు చల్లారని ఫిర్యాదు

నవతెలంగాణ-గార్ల

మండలంలోని చిన్న బంజరకు చెందిన బానోత్ హరి అనే రైతు తన వ్యవసాయ భూమిలో 12 ఎకరాల మిర్చి తోట పండించడానికి అవసరమైన మిర్చి నారు వేయగా గుర్తు తెలియని వ్యక్తులు మిర్చి నారుపై గడ్డి మందు చల్లారని బుధవారం స్దానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై బానోత్ వెంకన్న తెలిపారు. గడ్డి మందు కొట్టడం వలన మిర్చి నారు పూర్తి గా ఎండిపోవడం వలన సుమారుగా 80,750 రూపాయల విలువ గల మిర్చి నారు ఉంటుందని తెలిపారు.అలాగే బోరు లో ఉన్న సుమారుగా 50 వేల రూపాయల విలువ గల మోటర్ ను అపహరించుకుని పోయారని భాధితుడు పిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకన్న తెలిపారు.

రాంపురంలో ఘనంగా ముత్యాలమ్మ బోనాలు



నవతెలంగాణ-గార్ల

మండలంలోని రాంపురం గ్రామంలో తెలంగాణ సంప్రదాయాన్ని కోనసాగిస్తూ బుధవారం ముత్యాలమ్మ బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలోని పలు కుటుంబాలకు చెందిన ఆడపడుచులు ప్రత్యేకంగా తయారు చేసిన నైవేద్యాలు, తీర్థప్రసాదాలతో బోనాలను నెత్తిన పెట్టుకొని గ్రామంలో డప్పు వాయిద్యాలతో, నృత్యాలు చేస్తూ భారీ ప్రదర్శనగా వెళ్లి గ్రామ శివారులోని ముత్యాలమ్మ దేవాలయంలో తీర్థప్రసాదాలను అమ్మవారికి చెల్లించారు. ఈసంవత్సరం వర్షాలు సంవృద్ధిగా కురవాలని, పాడిపంటలు చల్లగా ఉండాలని, ప్రజలు ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుతూ మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామపెద్దలు, ఆడపడుచులు, యువతీ, యువకులు, పిల్లల సందడితో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ యడపల్లి నవత, గ్రామ పెద్దలు వై.ఉపేందర్, ఎ.వెంకటేశ్వర్లు,సంతోష్ రెడ్డి, సుధాకర్‌రెడ్డి, కృష్ణరెడ్డి, శ్రీను, సందీప్, ఉపేందర్, వేణు, బి.ఉమా, ఎస్.అనసూర్య, సామ్రాజ్యం, యువతీ, యువకులు తదితరులు పాల్గొన్నారు.

వేలిముద్ర విధానాన్ని రద్దు చేయాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులో భవన నిర్మాణ కార్మికులు లేబర్ కార్డు గుర్తింపు కార్డు పొందాలన్నా రెన్యువల్ చేయాలన్నా మీసేవ ఆన్‌లైన్‌లో వేలు ముద్ర వేయాలనే నిబంధన కార్మికులకు ఇబ్బందిగా కరంగా ఉందని పాత విధానాన్ని కొనసాగించాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు గంటా నాగయ్య అన్నారు. తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం (ఐ ఎఫ్ టి యు) రాష్ట్ర కమిటీ సమావేశం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో బుధవారం ఐఎఫ్‌టీయు జిల్లా కార్యాలయం నందు జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం(ఐఎఫ్ టి యు అనుబంధం) రాష్ట్ర అధ్యక్షులు గంటా నాగయ్య పాల్గొని మాట్లాడుతూ . అధికారుల ఇలాంటి అనాలోచిత చర్యలు కార్మికులకు నష్టకరంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సిద్దిపేటలో జరిగిన భవన నిర్మాణ కార్మికుల సభలో మంత్రి హరీష్ రావు సంక్షేమ పథకాలను మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీ ప్రకారం యాక్సిడెంట్ డెత్ కు రూ.10 లక్షలు మ్యారేజి, మెటర్నిటీ గిఫ్ట్ లకు లక్ష రూపాయల కు పెంచాలని డిమాండ్ చేశారు. బోర్డు నిధులను ఇతర పథకాలకు మళ్ళిస్తున్నారని ఇది కార్మిక వ్యతిరేకమైనదని తిరిగి ఆ నిధులను జమ చేసి వారికి మాత్రమే ఖర్చు చేయాలన్నారు.భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఈనెల 29న హైదరాబాదులో ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా నిర్వహిస్తున్నట్లు దీనికి కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కామల్ల నవీన్ రాష్ట్ర నాయకులు జబ్బార్, లక్ష్మయ్య, దేశోజు మధు, కామల్ల శ్రీను, ఇంజా శ్రీనివాస్ ,తిరుపతి, వీరాస్వామి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు


ప్రతిభను వెలికి తీసేందుకు 'ఇంటింటా ఇన్నోవేటర్'



నవతెలంగాణ-పెద్దవంగర

విద్యార్థుల్లో దాగి ఉన్న సజనాత్మక ప్రతిభను వెలికి తీయడంలో 'ఇంటింటా ఇన్నోవేటర్' ఎంతో దోహదపడుతుందని స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు రాజలింగం అన్నారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన 'ఇంటింటా ఇన్నోవేటర్' పరిశోధనల్లో పాఠశాలకు చెందిన బీ. హేమంత్ ఉత్తమ ప్రతిభ కనబర్చి, రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, జిల్లా కలెక్టర్ శశాంక చేతుల మీదుగా విద్యార్థికి ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాల ఉపాధ్యాయ బందం హేమంత్ ను అభినందించారు. అనంతరం రాజలింగం మాట్లాడుతూ.. ఎరువుల వాడకంలో తక్కువ వ్యయంతో రూపొందించిన ఎరువులను చల్లే పరికరాన్ని విద్యార్థి, గైడ్ టీచర్ శ్రీధర్ సహకారంతో ఆవిష్కరించారని తెలిపారు. దీంతో ఎరువులను చల్లడానికి రైతులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని చెప్పారు. తక్కువ వ్యయంతో రూపొందించిన ఈ పరికరంతో రైతులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. విద్యార్థులు మన చుట్టుపక్కల, ఇళ్లు, విద్యాలయాలు, వ్యవసాయం, ఇతర సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ఆవిష్కరణలు చేయడం హర్షణీయమన్నారు. 'ఇంటింటా ఇన్నోవేటర్' పరిశోధనలతో విద్యార్థుల్లో మేథోసంపత్తి వద్ధి చెందుతుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ నూతన ఆవిష్కరణల వైపు అడుగులు వేయాలన్నారు. తద్వారా విద్యార్థులకు సమాజంలో ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సదయ్య, యాకన్న, విజయ్ కుమార్, వెంకన్న, సువర్ణ, హైమ పాల్గొన్నారు.

గడపగడపకు కాంగ్రెస్ విస్తృత పర్యటన



నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని కోటగడ్డ, కొత్తగూడెం, కోయగూడెం గ్రామ పంచాయతీలలో బుధవారం గడపగడపకు కాంగ్రెస్ విస్తత ప్రచార కార్యక్రమాన్ని ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డాక్టర్. జి. రవి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ పంచాయతీలలో ప్రతి గడపకు తిరుగుతూ ప్రజలతో మమేకమై వారికి రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క 2023 లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో సబ్బండ వర్గాలకు ప్రకటించిన మేలును గురించిన (డిక్లరేషన్)సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..` తెలంగాణలో ప్రజా సంక్షేమం బాగుండి, సమ సమాజ స్థాపన జరగాలంటే ఇందిరమ్మ రాజ్యం రావాలని, కావున ప్రజలందరూ రానున్న 2023 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాల్సిందిగా వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సందీప్, అంజయ్య, సర్వేస్, రఘు, ఉమేష్, వినోద్ కుమార్, మంగీలాల్, శోభన్, వెంకటేశ్వర్లు, ఇల్లందు పట్టణ మాజీ కౌన్సిలర్ ధారావత్ కష్ణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ బిఎన్ గోపాల్, పసిక తిరుమల్, ఇల్లందు పట్టణ కాంగ్రెస్ కమిటీ బీసీ సెల్ అధ్యక్షులు ఆనంద్, రవి , ఇల్లందు పట్టణ కాంగ్రెస్ కమిటీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు నా జన్మ హక్కు అని యువత ఎలుగెత్తి చాటాలి: కలెక్టర్



నవతెలంగాణ-మహబూబాబాద్

ఓటు హక్కు నా జన్మ హక్కు అని 18 సంవత్సరములు నిండిన యువత ఎలుగెత్తి చాటాలని జిల్లా కలెక్టర్ శశాంక కోరారు.బుధవారం ఐడిఓసి లోని కలెక్టర్ సమావేశ మందిరంలో 18 సంవత్సరంలో నిండిన యువతకు ఓటు హక్కు కల్పించడంపై సంబంధిత అధికారులతో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ తో కలిసి కలెక్టర్ సమావేశమయ్యారు.ఈ సందర్భంగా కలెక్ట్ మాట్లాడుతూ 18 సంవత్సరముల యువత ఓటు హక్కు నమోదు చేసుకునేలా స్వీప్ కార్యక్రమాలను ముమ్మరం చేసేందుకు 17 సంవత్సరంలో నుండి 25 సంవత్సరముల యువతతో పట్టణంలోని డిగ్రీ కళాశాల నుండి బస్టాండు నర్సంపేట జంక్షన్ బైపాస్ రోడ్ ఇల్లందు రోడ్డు జంక్షన్ మున్సిపాలిటీ అండర్ బ్రిడ్జి తిరిగి డిగ్రీ కళాశాల వరకు భారీ ఎత్తున 5కే రన్ చేపడుతున్నామని తెలిపారు. ప్రతి జంక్షన్ వద్ద త్రాగునీరు డిజె సౌండ్ సిస్టం టి ఎస్ ఎస్ కళాకారులతో కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.ప్రతి జంక్షన్ వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు 108 వాహనం ర్యాలీలో ఉంటుందన్నారు.ఈ 5కే రన్ ర్యాలీలో పోస్టర్లు ఫ్ల కార్డులతోటి ఫ్లెక్సీలతోటి కరపత్రాలు నినాదాలతో పట్టణం మారుమోగేలా ఓటు హక్కు పై అవగాహన కొరకు విస్తత ప్రచారం చేపడతామన్నారు.ర్యాలీలో పాల్గొనే వారికి టి షర్ట్స్ అందజేయడం జరుగుతుందన్నారు యువత అధిక సంఖ్యలో పాల్గొనాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ ఓటు హక్కుకు అర్హత పొందిన 18 సంవత్సరములు తప్పనిసరిగా పాల్గొనాలని 17 సంవత్సరంలో వారి నుండి 25 సంవత్సరముల వారి వరకు ఈ ర్యాలీలో పాల్గొనవచ్చునన్నారు ఇదే విధంగా మరిపెడలో కూడా భారీ ఎత్తున ర్యాలీ చేపడుతున్నామన్నారు డీఎస్పీ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం నుండి కార్గిల్ సెంటర్ మీదుగా సూర్యాపేట రోడ్డు దంతాలపల్లి రోడ్డు జంక్షన్ ల వరకు రన్ కొనసాగుతుందన్నారు.రన్ లో పాల్గొన్న యువత షఉస్ ధరించి రావాలన్నారు చెప్పులతో పరిగెట్టకూడదన్నారు త్రాగునీటి సౌకర్యాలు ఏర్పాటు చేస్తామన్నారు అదేవిధంగా మజ్జిగ అరటిపండు వంటివి ఏర్పాటు చేస్తామన్నారు ఈ ర్యాలీలో బెలూన్స్ ఎగరవేయటం జరుగుతుందని రెడ్ క్రాస్ రోటరీ లయన్స్ స్వచ్ఛంద సంస్థలు తప్పనిసరిగా పాల్గొనాలన్నారు అదేవిధంగా జూనియర్ కళాశాలలు డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు విరివిగా పాల్గొని పట్టణం మారుమ్రోగేలా నినాదాలు ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్ జడ్పీ సీఈవో రమాదేవి డీఎస్పీ సత్యనారాయణ డి ఆర్ డి ఏ పి డి సన్యాసయ్య మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి సత్యనారాయణ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రామారావు గిరిజన సంక్షేమం ఉపసంచాలకులు ఎర్రయ్య షెడ్యూల్ కులాల సంక్షేమం అధికారి సన్యాసయ్య బీసీ సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్ డీఈఓ రామారావు తదితర అధికారులు పాల్గొన్నారు.

జనగామ బీఆర్ఎస్‌లో జగడం

ముత్తిరెడ్డికి వ్యతిరేకంగా తిరగబడిన నేతలు
హైదరాబాద్‌లోని ఓ హెూటల్‌లో సమావేశం
తెలుసుకుని స్వయంగా అక్కడికి వెళ్లిన యాదిగిరిరెడ్డి
మీడియాను తీసుకురావడంపై నేతల ఆగ్రహం
వెనుక నుంచి పల్లా నడిపిస్తున్నారని
ఎమ్మెల్యే అనుచరుల అనుమానం





నవతెలంగాణ-జనగామ

జనగామ బీఆర్ఎస్ జగడం హైదరాబాద్‌కు చేరింది. స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి వ్యతిరేకులంతా ఓ గ్రూపుగా ఏర్పడ్డారు. జనగామ నియోజకవర్గంలో జోడు పదవులు అనుభవిస్తున్న వారితోపాటు మరికొంతమంది బీఆర్ఎస్ నాయకులు ముత్తిరెడ్డికి వ్యతిరేకంగా గ్రూపులుగా చీలిపోయారు. గత కొంతకాలంగా ఈ వ్యవహారం చాపకింద నీరులా నడుస్తున్నా తాజాగా వారంతా బుధవారం హైదరాబాదులోని బీఆర్ఎస్ ప్రగతిభవన్ కూతవేటు దూరంలో ఉన్న టూరిజం ప్లాజాలో సమావేశమయ్యారు. నియోజకవర్గంలో ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిపై ప్రజల్లో వ్యతిరేకత ఉంది అని, ఈ విషయాన్ని అధినాయకత్వం దృష్టికి తీసుకెళ్లడం కోసం వారంతా సీఎం కేసీఆర్‌కు దగ్గరగా ఉన్న ఒక నాయకుడిని కలిసేందుకు అక్కడ సమావేశమైనట్టు వార్తలు వచ్చాయి. వారిలో జనగామ నియోజకవర్గానికి చెందిన మద్దూరు మండలంలోని కృష్ణారెడ్డి, జనగామ జేడ్పీటీసీ దీపిక మహేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, టీఆర్ఎస్ నాయకుడు పెద్ది రాజిరెడ్డితో పాటు మరికొంతమంది సీనియర్ నేతలు ఉన్నారు. ఎలక్ట్రానిక్ మీడియాలోనూ ప్రచారం జరగడంతో.. ఈ విషయం తెలుసుకున్న ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి స్వయంగా టూరిజం ప్లాజాకు వెళ్లిపోయారు. మీరు ఎందుకు ఇక్కడికి వచ్చారని ఎమ్మెల్యే వారిని అడగగా 'మంత్రి గారు మమ్ములను పిలిపించారని, నియోజకవర్గంలోని కొన్ని సమస్యలు మాట్లాడేందుకు వచ్చామని' దాటవేసి సమాధానం చెప్పినట్టు తెలిసింది. తాను ఆ మంత్రి దగ్గరకు తీసుకు వెళ్తానని ఎమ్మెల్యే చెప్పినప్పటికీ సంబంధిత వ్యతిరేకవర్గీయులు తిరస్కరించినట్టు సమాచారం. ఆయన మాట్లాడుతున్న సమయంలోనే వారంతా ఒక్కొక్కరుగా టూరిజం ప్లాజా నుండి వెళ్లిపోయినట్టు తెలిసింది. ఎవరు రమ్మంటే వారంతా వచ్చారో తనకు తెలుసునని, అన్ని విషయాలు సీఎం కేసీఆర్‌కు తెలుసునని, ఆయన ఎదుటే తేల్చుకుంటానని, టికెట్టు మళ్లీ తనకే వస్తుందని మీడియా ఎదుట ముత్తిరెడ్డి తెలిపారు. తామంతా సమావేశమైన సమయంలో ఎమ్మెల్యే రావడంపై నేతలు మండిపడ్డారు. మీడియాను తీసుకురావడంపై గరంగరం అయ్యారు. అధిష్టానం రమ్మంటే వచ్చామన్నారు. అధిష్టానం ఎవరికి టికెట్టు ఇస్తే వారికి అనుకూలంగా ప్రచారం చేస్తామని స్పష్టం చేశారు. ఇదంతా ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి కనుసన్నల్లోనే నడుస్తోందని ఎమ్మెల్యే వర్గీయులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అయితే మీడియాలో వార్తలు వచ్చినట్టుగా ఆ సమావేశం ప్రాంగణం వద్ద పల్లా రాజేశ్వర్‌రెడ్డి లేరు.

ఎమ్మెల్సీ పల్లాకు మద్దతు

ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి వ్యతిరేక వర్గీయులు ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డికి మద్దతు పలుకుతున్నట్టు సమాచారం. ఈ సారి జనగామ టికెట్టు పల్లాకు ఇవ్వాలని అధినాయకత్వానికి చెప్పేందుకే వారంతా హైదరాబాద్‌కు వచ్చినట్టు ఆ పార్టీ నేతల నుంచి వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. అయితే, వారిని పల్లానే పిలిపించారని ముత్తిరెడ్డి వర్గీయులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారం ప్రస్తుతం సీఎం కేసీఆర్ వద్దకు వెళ్లినట్టు తెలిసింది.

ముత్తిరెడ్డికి తప్పని టిక్కెట్ గండం..

ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి ఈ సారి టికెట్ గండం ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది,. మొన్నటిదాకా ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి వర్గీయులు ఎమ్మెల్యే ముత్తిరెడ్డి కి వ్యతిరేకంగా ప్రచారం చేసుకుంటూ వచ్చారు. ప్రస్తుత ఎమ్మెల్యేకు ప్రజల్లో వ్యతిరేకత ఉందని రానున్న ఎన్నికలకు టిఆర్ఎస్ నుండి జనగామలో పోటీ చేసేందుకు తమ నాయకుడు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి టికెట్ వస్తున్నట్టుగా వారి ప్రచారం జరిగింది. మరోపక్క ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి వర్గీయులు తమదైన పద్ధతిలో పావులు కదుపుతున్నారు. అందులో భాగమే బుధవారం హైదరాబాదులోని టూరిజం ప్లాజాలో జరిగిన సమావేశం అని బీఆర్ఎస్ నేతలు అంటున్నారు. ఇందులో ఎవరు జనగామ బీఆర్ఎస్ తరపున పోటీ చేసేది సీఎం కేసీఆర్ తీసుకునే నిర్ణయంపైనే ఆధారపడి ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

మండల అభివృద్ధికి సహకరించాలి

సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్



ప్రతీ మూడు నెలలకు ఒక్కసారి గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతులు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, మొదలగు అంశాలపై నిర్వహించే మండల సర్వసభ్య సమావేశం సాదా సీదాగా సాగింది. బుధవారం డివిజన్ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం లో ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ సింగారపు కుమార్, పలు శాఖల అధికారులు పాల్గొన్న సభలో ప్రజా సమస్యలపై ప్రజా ప్రతినిధులు ప్రశ్నలు లేవనెత్తగా సంబంధిత అధికారులు సమాధానమిచ్చారు.సభకు మెజారిటీ విభాగాల అధికారులు గైర్హజరయ్యారు.29 గ్రామాల సర్పంచులకు గాను ఐదుగురు సర్పంచులు, 15 ఎంపీటీసీలకు గాను ఐదుగురు మాత్రమే హాజరయ్యారు.దీంతో సభ వెలవెలబోయింది. గ్రామ పంచాయతీల్లో ప్రజలు ఎందుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలు, విద్యుత్, తాగునీటి సమస్యలపై, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, మొదలగు అంశాలపై ప్రజా ప్రతినిధులు మాట్లాడారు.అధికారులు గ్రామ సమస్యలపై చొరవ చూపాలని, గ్రామాల్లో వచ్చే ఫిర్యాదులపై సత్వరమే స్పందించాలని నాంచారి మడూరు ఎంపీటీసీ కుంభం సుకన్య రెడ్డి కోరారు.మండల సర్వసభ్య సమావేశానికి మెజారిటీ అధికారులు గైర్హాజరు కావడం దారుణమని, ఇలాగైతే ప్రజా సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని, వారికి నోటీసులు అందించాలని అమ్మాపురం ఎంపీటీసీ ముద్దం విక్రం రెడ్డి డిమాండ్ చేశారు.గహలక్ష్మి పథకం అర్హులకు వర్తింపజేయాలని, పక్షపాత ధోరణి చూపకుండా పేదలకు న్యాయం చేయాలని చింతలపల్లి సర్పంచ్ కాటం మల్లారెడ్డి కోరారు.ప్రజా సమస్యలపై తాము ఎన్నిసార్లు ప్రశ్నించినా అధికారులు సమాధానమే చెబుతున్నారే తప్ప పరిష్కారం చూపడం లేదని ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు అసహనం వ్యక్తం చేశారు.గ్రామాల్లో జరుగుతున్న అభివద్ధి పనుల పై అధికారుల పర్యవేక్షణ ఉండాలని, మొక్కుబడి గా విధులు నిర్వహిస్తే ఉపేక్షించబోమని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని శాఖలకు సంబంధించి చర్చలు, సమస్యల పరిష్కారంపై అంతంతమాత్రంగానే చర్చలు సాగాయి. అమ్మాపురం ఎంపీటీసీ ఉప్పలయ్య మాట్లాడుతూ....గ్రామాల్లో లూజు వైర్లను సరిచేయాలని, లూజ్ వైర్లను సరి చేయకపోవడం వల్ల విద్యుత్ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు.ఇటీవల కురిసిన భారీ వర్షాలతో పంట నష్టం వాటిల్లిందని, అధికారులు పంట నష్టం అంచనా వేసి ప్రభుత్వానికి నివేదించాలని కంటాయపాలెం ఎంపీటీసీ పల్లె దేవమ్మ కోరారు.మండల కార్యాలయాల వద్ద పబ్లిక్ టాయిలెట్లు లేక ప్రజలు, మహిళలు ఇబ్బందులు పడుతున్నారని, పబ్లిక్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని చీకటాయపాలెం ఎంపీటీసీ అలివేలు సభ దష్టికి తీసుకువచ్చారు.పల్లె దవాఖానాల్లో వైద్య సేవలు అందరికీ అందుబాటులోకి తేవాలని, ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని మడిపల్లి సర్పంచ్ వేల్పుల అంజలి కోరారు.అధికారులు, ప్రజా ప్రతినిధులను సమన్వయ పరుచుకుంటూ అభివద్ధి పనుల్లో ముందుకు సాగాలని, మండల అభివద్ధి కి అందరూ సహకారం అందించాలని ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య కోరారు. ప్రజలకు ప్రాతినిధ్యం వహించే ప్రజా ప్రతినిధులు, అభివద్ధిలో కీలకంగా నిలిచే అధికారులు సభకు తప్పకుండా హాజరుకావాలని, ఆరోగ్యకరమైన చర్చలు జరపాలని ఎంపీపీ కోరారు. కార్యక్రమంలో తహసిల్దార్ నాగేంద్రప్రసాద్, ఎంపీ ఓ గౌస్, ఏపీఓ పార్థసారధి, పలు అంశాలపై పలు విభాగాల ప్రతినిధులు మాట్లాడారు.

కార్మికుల ఇన్సూరెన్స్ పెంచడం కాదు వేతనాలు పెంచాలి

నవతెలంగాణ-గార్ల

గ్రామ పంచాయతీ కార్మికులకు 5 లక్షల రూపాయల భీమా సౌకర్యం,కార్మికుడు చనిపోతే దహన సంస్కారాల ఖర్చు లకు 10 వేల రూపాయలు పెంచుతున్నట్టు సియం కేసీఆర్ అనడం సబబు కాదని కార్మికుల కు వేతనాలు పెంచాలని జిపి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండ్ల అప్పిరెడ్డి డిమాండ్ చేశారు.స్దానిక మంగపతి రావు భవనంలో బుధవారం నిర్వహించిన తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం చెల్లించాలని ఈఎఫ్ఐ,పి ఎఫ్ సౌకర్యం కల్పించి,వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా జేఏసీ ఆధ్వర్యంలో భారీ వర్షాలను సైతం లెక్కచేయకుండా సమ్మె నిర్వహించామని చెప్పారు.కార్మికుల కు భీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు సీఎం కేసీఆర్ ప్రకటించి చేతులు దులుపుకున్నారని వీటి కంటే ముందుగా కార్మికులకు నెలకు 26 వేల రూపాయల వేతనం చెల్లించి, ఉద్యోగ భద్రత కల్పించే విధంగా జీవో జారీ చేస్తే బాగుండేదని అభిప్రాయపడ్డారు. సీఎం కేసీఆర్, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుల హామీల మేరకు సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేశామని ప్రభుత్వం పునరాలోచించి కార్మికులకు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించే జీవోలను జారీ చేసి తక్షణమే అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని లేనియెడల మరల సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్, సంఘం నాయకులు దస్తగిరి,పి.దాస్,పి.రమేష్,భద్రు,శ్రీను, వీరాస్వామి తదితరులు ఉన్నారు.

ఆధిపత్య దురహంకారులను కఠినంగా శిక్షించాలి

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా, నిరసన



నవతెలంగాణ-పాలకుర్తి

చెన్నూరు గ్రామంలో 12 ఏళ్ల బాలికపై దొంగతనం నెపం వేసి ఆటవిక పద్ధతుల్లో చిత్రహింసలకు గురి చేసిన ఆధిపత్య దురాహంకారులను కఠినంగా శిక్షించాలని సీపీఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత 20 రోజుల క్రితం మండలంలోని చెన్నూరులో దొంగతనం చేసిందని అనుమానంతో మైనర్ బాలికను అగ్ర వర్ణాలు దురహంకారంతో చిత్రహింసలకు గురిచేసిన నిందితులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేస్తూ బుధవారం మండల కేంద్రంలో గల రాజీవ్ చౌరస్తాలో రాజకీయ, వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా , నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్, బహుజన కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుమ్మడిరాజుల సాంబయ్య, బహుజన ముక్తి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నరేంద్ర పవార్ లతో కలిసి ఆయన మాట్లాడుతూ ఘటన జరిగి 20 రోజులు గడిచినప్పటికీ నిందితులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంలో అంతర్యం ఏంటని ప్రశ్నించారు. ఆధిపత్య సామాజిక వర్గానికి చెందిన పుస్కూరి మధుకర్ రావు ఇంట్లో దొంగతనం జరిగిందని స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన మరో రోజు అనుమానితుల ఇంటి పైకి వెళ్లి అత్యంత పాశవికంగా ప్రవర్తించారని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత కుటుంబానికి చెందిన రేగొండ సంగీత అనే 12 ఏళ్ల మైనర్ బాలిక, ఆమె తల్లిదండ్రులు సుజాత గణేష్ లను చిత్రహింసలకు గురి చేసారని తెలిపారు. వారు నివాసం ఉంటున్న ఇంట్లో నుంచి ఈడ్చుకెళ్లి గ్రామంలోని బొడ్రాయి వద్ద వేప చెట్టుకు కట్టేసి బాలికను బెల్టుతో కొట్టారని, కంట్లో కారంపొడి చల్లి, మామిడి పచ్చడి రుద్ది అమానవీయ పద్ధతిలో హింసించడం దారుణం అన్నారు. బాలికతల్లి సుజాతను జుట్టు పట్టి కొట్టడమే గాక చెప్పుతో కొట్టి అవమానపరిచారని, గణేష్ ను సైతం కొట్టడంతో అవమానం తట్టుకోలేక పారిపోయాడని తెలిపారు. గ్రామపంచాయతీ భవనంలో ఆ కుటుంబాన్ని నిర్బంధించి చిత్రహింసలు పెట్టి బెదిరింపులు చేసి నేరాన్ని ఒప్పుకోవాలని ఒత్తిడి తీసుకువచ్చారని వివరించారు. నిజ నిర్ధారణ కమిటీ పేరుతో ప్రజా సంఘాల నాయకులు చెన్నూరు, మంచుపుల గ్రామాలను సందర్శించడం వల్ల ఈ ఘటన వెలుగులోకి వచ్చిందని దీంతో అనివార్యంగా అధికారులు స్పందించారని అన్నారు. మధుకర్ రావు కుటుంబం పై పరువు నష్టం కేసు వేసి బాలిక కుటుంబానికి న్యాయం చేయాలని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు, సిపిఎం మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమ సత్యం, లిబరేషన్ జిల్లా కార్యదర్శి మాన్యపు బుజందర్, విసికె జిల్లా కార్యదర్శి బొట్టు శ్రీధర్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు చిట్యాల సోమన్న, బీఎస్పీ మండల అధ్యక్షులు చెరుపల్లి కుమార్, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు ఇల్లబెల్లి యాకయ్య ఎరుకల పోరాట సమితి జిల్లా నాయకులు మానుపాటి అశోక్, ప్రజా సంఘాల నాయకులు గిరగాని సుధాకర్, రివల్యూషనరీ యూత్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి దుస్స శివప్రసాద్, ఇతర ప్రజా సంఘాలు సామాజిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పాపన్న గౌడ్ ఆశయ సాధనకు కృషి చేయాలి



నవతెలంగాణ-గూడూరు

సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ ఆశయ సాధన కోసం గౌడ కులస్తులంతా కృషి చేయాలని మహబూబాబాద్ జిల్లా గోపా జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో కౌడిన్య గోపా పొదుపు సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373 వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు గోపా మండల అధ్యక్షుడు సమ్మెటి సుధాకర్ గౌడ్ అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గోపా జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఒక పేద కుటుంబంలో పుట్టి గీత వృత్తి చేసుకొని జీవించే వ్యక్తి. ఆయన బహుజనులను కలుపుకొని ఒక 1200 మందితో సైన్యం ఏర్పాటు చేసుకుని భువనగిరి కోటను కేంద్రంగా చేసుకొని రాజ్యాధికారం నడిపించిన వ్యక్తి. ఆయన యొక్క ఆశయాల సాధన కోసం ప్రతి గౌడ కుల బిడ్డ పనిచేయాలని. మనకు రాజ్యాధికారం ఉన్నప్పుడు మనం అనుకున్నది సాధించవచ్చన్నారు. ఈకార్యక్రమంలో గోపాజిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ శ్రీనివాస్. గౌడ్. జిల్లా కోశాధికారి కంకటి ముక్తేశ్వర్ గౌడ్. గోపా ఈసీ మెంబర్ గోపగాని మహేందర్ గౌడ్. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గీత కార్మిక సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు కామ గాని యాదగిరి గౌడ్. కౌడిన్య గోప పొదుపు సంఘం అధ్యక్షుడు కన్న వెంకటేశ్వర్లు గౌడ్. సమ్మెట సాంబయ్య గౌడ్. జున్నూరి కుమార్ స్వామి గౌడ్. మెరుగు మల్లయ్యగౌడ్. తండా శ్రీహరి గౌడ్.. మేడి ప్రవీణ్ గౌడ్. తండా ఏకాంబరం గౌడ్. బూరగాని సాయిబాబాగౌడ్. మొగలగాని సురేష్ గౌడ్. సమ్మెట ప్రభాకర్ గౌడ్. పొగాకు వెంకటేశ్వర్లు గౌడ్.. కళాకారుడు మెరుగు రవీందర్ గౌడ్. మచ్చిక మొగిలి గౌడ్. మెరుగు. నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళిపై అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ఎన్నికల నియమావళిపై అవగాహన కలిగి ఉండాలని స్టేషన్ ఘన్ పూర్ ఆర్డీఓ (ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి) వాసం రామ్మూర్తి సూచించారు. బుధవారం మండలకేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి పరిధిలోని తహసీల్దార్లు, ఉప తహసీల్దార్లు, ఇతర అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ అధికారి వారికి అప్పగించిన బాధ్యతల పట్ల పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈసీఐ నుండి వచ్చే గైడ్ లైన్స్ ని ఎప్పటికప్పుడు తెలుసుకొని అప్ డేట్ కా వాలని తెలిపారు.ఎన్నికల నిర్వహణ కు సంబంధించి విధి విధానాలను క్షుణ్ణంగా ఇప్పటి నుండే అవగాహన కలిగి ఉండాలని, ఓటర్ జాబితా పట్ల ప్రజలకు అందుబాటులో ఉంటూ సలహాలు సూచనలు ఇవ్వాలని అన్నారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ఇతర మండలాల తహసీల్దార్లు, అధికారులు పాల్గొన్నారు.

గీతా కార్మికుడికి పరామర్శ

నవతెలంగాణ-పెద్దవంగర



మండలంలోని అవుతాపురం గ్రామానికి చెందిన కొండ ప్రభాకర్ గౌడ్ ఇటీవల తాటి చెట్టుపై నుండి పడి తీవ్ర గాయాల పాలయ్యాడు. బుధవారం ఆయనను గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బొమ్మెరబోయిన రాజు పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట మాజీ వార్డు సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు ఉన్నారు.

జంపన్న వాగులో కుళ్లిన మృతదేహం లభ్యం

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీపీ

గత నెల 27వ తేదీన భూపాలపల్లి జిల్లా మోరంచపల్లి, ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం ప్రాజెక్టు నగర్‌లో అకస్మాత్తుగా రాత్రి సమయంలో వచ్చిన భారీ వరదలో నలుగురు మహిళలు వరదలో కొట్టుకపోగా వారి ఆచూకి లభించలేదు. అయితే బుధవారం ఏటూరు నాగారం మండల కేంద్రంలోని ఓడవాడ సమీపంలో జంపన్నవాగు, గోదావరి కలిసే సంఘం పాయ వద్ద కుళ్లిపోయి అస్తిపంజరం బయటపడిన మహిళా మృత దేహం తుప్పల్లో చిక్కుకొని కనిపించింది. మృతదేహాన్ని చూసిన గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. స్థానిక ఎస్సై కృష్ణప్రసాద్ ఆదేశాల మేరకు హెడ్ కానిస్టేబుల్ రమేష్, కానిస్టేబుల్ సుధాకర్ సంఘటన స్థలానికి చేరుకొని మతదేహాన్ని పరిశీలించారు. మృతదేహంపై ఉన్న గుర్తులను సేకరించారు. ఆరెంజ్ కలర్ చీరె, బ్లూ కలర్ షర్ట్ ధరించి ఉందని, ఆమె వయస్సు 35 నుంచి 40 సంవత్సరాల మధ్య ఉంటుందని పోలీసులు అంచనా వేశారు. మృతదేహంపై ఎరుపు రంగు చెద్దరు కూడా ఉందని ఆనవాళ్లను చూసి గుర్తు పట్టిన వారు తమకు సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరారు. 8712670090 లో సంప్రదించాలన్నారు.





పౌర్ణమి జీవితంలో వెలుగులు నింపిన మంత్రి సత్యవతి రాథోడ్

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా గోవిందరావు పేట మండలం చల్వాయి గ్రామానికి చెందిన పౌర్ణమి అయిదేళ్ల వయసులో ఉండగానే తల్లి కన్నుమూసింది. తండ్రి తన బాధ్యత విస్మరించగా పదమూడేళ్ల పౌర్ణమి నానమ్మతోపాటు ఉంటూ తన సోదరి జ్యోతి సహాయంతో విరిగిపోయిన చక్రాల కుర్చీలో స్కూల్‌కి వెళ్తోంది. ఈ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న మంత్రి చిన్నారుల కష్టం చూసి చలించిపోయారు. వెంటనే చిన్నారి సమస్యను పరిష్కరించాలని జిల్లా కలెక్టరేట్ అధికారులను ఆదేశించారు. మంత్రి ఆదేశాలతో 80 వేల రూపాయల ఎలక్ట్రికల్ వీల్ చైర్ తో పాటు వికలాంగుల పెన్షన్‌ను పునరుద్ధరించారు. బుధవారం ములుగు చేరుకున్న మంత్రి పౌర్ణమిని స్వయంగా ఎలక్ట్రికల్ వీల్ చైర్ అందిచి అందులో కూర్చో బెట్టారు. సోదరి జ్యోతి సహాయం లేకుండానే ఇప్పుడు స్వయంగా పౌర్ణమి తాను వెళ్లేలా పనిచేస్తుందని ఇక ఇప్పుడు ఇద్దరికి కష్టాలు ఉండవని మంత్రి చిన్నారులకు చెప్పారు. కాసేపు చిన్నారులతో మాట్లాడి వారి యోగ క్షేమాలు తెలుసుకున్నారు. బాగా చదువుకోవాలని వారికి సూచించారు. పౌర్ణమి కష్టం తెలిసిన వెంటనే స్పందించి ఒక్క రోజులోనే సమస్య పరిష్కరించి తమకు అండగా నిలిచారు అంటూ ఆనందం వ్యక్తం చేస్తూ మంత్రి సత్యవతి రాథోడ్ కి చిన్నారి కుటుంబ సభ్యులు, స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.



భేటీ బచావో.. భేటీ పడావో పథకంపై అవగాహన

నవతెలంగాణ-మల్హర్‌రావు

కేంద్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భేటీ బచావో.. భటీ పడావో పథకంపై భూపాలపల్లి జిల్లా కలెక్టర్, జిల్లా సంక్షేమ అధికారి ఆదేశాల మేరకు బుధవారం మండలంలో రుద్రారం గ్రామంలోని అంగన్ వాడి కేంద్రంలో మిషన్‌శక్తి జెండర్ స్పెషలిస్టు(డిహెచ్‌ఈడబ్ల్యు) జి అనూష హాజరై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. మహిళా సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ పథకాన్ని వినియోగించుకోవాలని కోరారు. బాలికల లింగ నిష్పత్తిలో క్షీణతను నిరోధించడానికి, మహిళ సాధికారతను, బాలికల విద్యసంక్షేమం ప్రోత్సహించడానికి ఈ పథకాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. బాల్య వివాహాల వల్ల జరిగే నష్టాలపై వివరించారు. మహిళలు ఆపదలో ఉన్నప్పుడు పీసీపీఎన్ డిటి, యాక్ట్ 1994 హ్యూమన్ ట్రాఫికింగ్ 181, 1456, 1058 టోల్ ఫ్రీ నెంబర్లను వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జెండర్ స్పెషలిస్ట్ మమత,అంగన్ వాడీల సూపర్ వైజర్ సరస్వతి, వైస్ ఎంపీపీ బడితెల స్వరూప రాజయ్య అంగన్ వాడి టీచర్లు, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.



కాళేశ్వరంలో ఉచిత పశువైద్య శిబిరం

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం గ్రామంలోబుధవారం మండల పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం ఏర్పాటు చేశారు. 40 ఆవులు, గేదెలకు, 125గేదెలకు గాలికుంటు నివారణ వ్యాధి టీకాలు వేసినట్టు డాక్టర్ మల్లేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలోసిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న గహలక్ష్మి సర్వే

నవతెలంగాణ-మహదేవపూర్

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఇల్లు లేని వారికి గృహలక్ష్మి పథకం కింద ఇల్లు మంజూరు చేస్తుందని ప్రకటించారు. దీంతో ఈనెల 7 నుండి 10 వరకు దరఖాస్తుల స్వీకరించగా దరఖాస్తుదారుల గ్రామాల వారిగా సర్వే నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం మండలంలోని రాపల్లికోట గ్రామంలోఇంటింటి సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్ రఘు, గ్రామ కార్యదర్శి రాజు, గ్రామపంచాయతీ సిబ్బంది ఉన్నారు.



జెడ్పీ సీఈఓ ప్రసూన రాణి సేవలు అభినందనీయం

పీఆర్టీయూ జిల్లా కార్యవర్గం

నవతెలంగాణ - ములుగు

ములుగు జడ్పీ సీఈవో ప్రసూన రాణి జిల్లాలో కురిసిన భారీ వర్షాల సమయంలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి కేసీఆర్ చేతుల మీదుగా ప్రశంసలు అందుకోవడం ములుగు జిల్లాకు గర్వకారణమని, జిల్లా అధికారిగా ఉండి విధి నిర్వహణలో వరద బాధితుల కోసం అంకితభావంతో పనిచేస్తూ అహర్నిషలు కృషి చేయడం గొప్ప విషయం అని పీఆర్టీయూ జిల్లా కార్యవర్గం కొనియాడింది. మేడారం గ్రామంలో వరదలలో చిక్కుపోయిన వారిని జెడ్పీ చైర్మన్ ప్రత్యేక శుద్ధ తీసుకొని జిల్లా యంత్రాంగానా ప్రభుత్వం చేసి వారి ప్రాణాలు కాపాడడం గొప్ప విషయం అన్నారు. ఈ సందర్భంగా వారు ములుగు జెడ్పీ సీఈవో ప్రసూన రాణికి, ములుగు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతిని బుధవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రమేష్, వేం యాకూబ్ రెడ్డి, ములుగు, గోవిందరావుపేట్, వెంకటాపూర్ అధ్యక్ష కార్యదర్శులు, జిల్లా రాష్ట్ర పీఆర్టీయూ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



సీసీ కెమెరాలతో నేరాల నివారణ

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా నేరాలను నివారించొచ్చని చిట్యాల సిఐ వేణు చందర్, ఎస్సై జాడీ శ్రీధర్ తెలిపారు. బుధవారం మండలంలోని పిడిసిల్ల గ్రామంలో సర్పంచ్ నైనకంటి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయగా వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించి మాట్లాడారు. ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానమన్నారు. నేరాలను నియంత్రించడంలో సీసీ కెమెరాలు ప్రధాన పాత్ర పోషిస్తాయని తెలిపారు. నేను సైతం అంటూ గ్రామస్తులు, దాతల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దండె వెంకటేశ్వర్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



ఐటీడీఏ ఆర్థిక సహాయం

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

వరంగల్ జిల్లా ఖానాపురం మండలం మంగళవారిపేట గ్రామానికి చెందిన వరద బాధితులకు ఆర్థిక సాయం అందజేసినట్లు ఐటీడీఏ పీఓ అంకిత్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయంలో ఇళ్లు కూలిపోయిన వరద బాధితులకు రూ. 10ల చొప్పున చెక్కులను 16 మందికి అందజేశారు. ప్రాజెక్ట్ ఆఫీసర్ మాట్లాడుతూ ఖానాపూర్ తహసీల్దార్ సిఫార్సు మేరకు ఐటీడీఏ నుంచి తక్షణ సహాయంగా ఒక్కొక్క కుటుంబానికి రూ.10 వేల చొప్పున ఇళ్ల మరమ్మతులకు అందించినట్లు వెల్లడించారు. అలాగే బాధితులకు 25 కిలోల బియ్యంతో పాటు నిత్యావసర వస్తువులు అందజేశామన్నారు. పేద గిరిజనులకు ఐటీడీఏ నుంచి ఆర్థిక సహాయం, కిరాణా సామాగ్రి అందించడంపై సంతోషంగా ఉందని బాధితులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీఓ వసంతరావు, గణాంక అధికారి ఎం. రాజ్‌కుమార్, ఖానాపురం మండల పరిషత్ అధ్యక్షుడు ప్రకాశరావు, తుడుందెబ్బ నాయకుడు గొంది నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

నవతెలంగాణ - ములుగు

ములుగు నియోజకవర్గంలోని కొత్తగూడ మండలానికి చెందిన పలువురు బుదవారం బిఆర్ఎస్ పార్టీలో ములుగు జడ్పీ కార్యాలయ ఆవరణలో చేరారు. వారిని ములుగు జడ్పీ చైర్ పర్సన్ బడి నాగజ్యోతి, రెడ్కో చైర్మన్ సతీష్ రెడ్డి లు పార్టీలోకి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రజాపయోగ సంక్షేమ పథకాలే వారి చేరికకు కారణమని ఈ సందర్భంగా వారు తెలిపారు. చేరిన వారిలో కొత్తగూడ మండల పేద బుడిగ సంఘాల అధ్యక్షుడు కడియం యాదగిరి, కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎండి యాకూబ్ పాషా, ఎస్కె దస్తగిరి వీరితోపాటు పలువురు జడ్పీ చైర్ పర్సన్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కొత్త గూడా ఇంచార్జి మల్క రమేష్, కొత్తగూడ,గంగారం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వేణు యాదవ్, ఈర్ప సూరయ్య,ఈసం సమ్మయ్య,బానోత్ జేవహర్ లాల్ ,ఎంపీటీసీ లు సదానందం,వెంకటేష్ సంతోష్ రాని,నాయకులు రాజన్న,శివ,అశోక్,రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గతంలో ఆశ్రమ పాఠశాలలో పనిచేసిన ఏఎన్ఎంలనే తిరిగి తీసుకోవాలి

గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మంకిడి కష్ణ

నవతెలంగాణ - ములుగు

గతంలో ఐటీడీఏ పరిధిలో 2009 నుండి 2011వరకు చలి చాలని జీతాలతో(కేవలం 2000 వెలతో) పనిచేసిన ఏఎన్ఎం లనే ఇప్పటి ఏఎన్ఎం పోస్టుల్లో తీసుకోవాలని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మంకిడి కష్ణ డిమాండ్ చేశారు. బుధవారం గిరిజన సంఘం ములుగు మండలస్థాయి సమావేశం గొంది సాంబయ్య అధ్యక్ష తన బుదవారం రాయినిగూడెం గ్రామ పంచాయతీ ఆవరణలో జరిగిన సమావేశానికి ముఖ్యఅతిధిగా హాజరైన గిరిజన సంఘం జిల్లా సహాయకార్యదర్శి మంకిడి కష్ణ మాట్లాడుతూ గతంలో ఐటీడీఏ నుండి జీతాలు ఇవ్వాలెమని ప్రవేట్ ఏజెన్సీ ల కు అప్పగించిందని అన్నారు.అప్పటి నుండి ఎన్ని సార్లు ఐటీడీఏ చుట్టూ తిరిగిన అవకాశం కల్పిస్తామని చెప్పి అవకాశం కల్పించాలేదని తీరా గత కొద్దీ రోజుల క్రితం గిరిజన సంక్షేమ శాఖ నుండి ఏఎన్ఎం పోస్టులకు గాను ఆన్లైన్ అప్లై చేసుకోవడం జరిగిందని తీరా గతంలో పనిచేసిన వారికీ అవకాశం ఇవ్వకుండా కొత్త వారికీ ఇవ్వడం సమంజసం కాదని మంకిడి కష్ణ అన్నారు. ఇప్పటి కైనా కలెక్టర్, ఐటీడీఏ పివో స్పందించి గతంలో పనిచేసిన వారికే పోస్టులు ఇవ్వాలని లేనిచో గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆగబోయిన సాంబయ్య, గొంది సాంబయ్య, పాయం నర్సయ్య, కొప్పుల శ్రీను, గొంది ముత్త రావ్, స్వామి, తదితరులు 10 మంది గిరిజనులు పాల్గొన్నారు.



అర్హులు అందరికి ఇండ్లు ఇవ్వాలని తహసీల్దార్‌కు వినతి

నవతెలంగాణ-తాడ్వాయి

ఇళ్ళు లేని నిరు పేదలు అందరికి ఇండ్లు ఇవ్వాలి అని బుధవారం స్థానిక తహసిల్దార్ తోట రవీందర్ కు ఊరటం గ్రామ ప్రజలు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవలే కురిసిన భారీ వర్షాలకు గ్రామం మొత్తం వరదల్లో మునిగిపోయిందని ఆవేదన చెందారు. అలాగే నష్టపోయిన పేదలకు ట్రైబల్ రిలీఫ్ ఫండ్ ఇవ్వాలి అని, ఇటీవలే కలెక్టర్ మంజూరు చేసిన గ్రామపంచాయతీ రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ వారు మంజూరు చేసిన కమ్యూనిటీ హల్ కొరకు గ్రామ కంఠం భూమి ఉందని సర్వే చేసి గ్రామస్తులకు అప్పచెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు చేర్ప రవీందర్, చేర్ప చంద్ర శేఖర్ , చేర్ప నేతాజీ, కోటే నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ పిల్లలకు 50శాతం ఫీజు రాయితీ

నవతెలంగాణ-మహదేవపూర్

మండల కేంద్రంలోని గ్రీన్ వుడ్ గ్రామర్ హైస్కూల్ లో జర్నలిస్టు పిల్లలకు ఫీజు రాయితీ కల్పించడం జరిగింది. బుధవారం మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు స్థానిక కస్పాండెట్ శ్రీనివాస్ రెడ్డిని ప్రెస్ క్లబ్ సభ్యులు విద్యార్థుల వివరాలను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి పాఠశాలలో చదువుతున్న జర్నలిస్టు పిల్లలకు 50శాతం ఫీజు రాయితీ కల్పిస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కాట్రేవుల లచ్చన్న,యాదవ్ ఉపాధ్యక్షులు మిన్ను భాయ్, కోశాధికారి ముబీన్, సంయుక్త కార్యదర్శి శఫిక్ అహ్మద్,మసీదు ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.







తెగిన రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు చేయించిన సర్పంచ్

హర్షం వ్యక్తం చెందిన ప్రజలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఇటీవల కురిసిన భారీ వర్షాలతో తెగిన తారు రోడ్డుకు ఎట్టకేలకు మోక్షం కలిగింది. మండలంలోని ఆన్‌సాన్‌పల్లి గ్రామ సర్పంచ్ గుగులోత్ జగన్ నాయక్ ప్రత్యేక చొరవతో రహదారి రాకపోకలకు మార్గం సుగమం అయింది.భూపాలపల్లి మండలంలోని జంగెడు నుంచి ఆన్‌సాన్‌పల్లి మీదుగా గొర్లవేడు వేళ్ళు ప్రధాన రహదారి,కల్వర్టుకు భారీ వరదతో కోతకు గురైంది. జంగెడు,ఆన్ సాన్ పెల్లి, గొర్లవేడు గ్రామాలకు రాకపోకలు బంద్ కావడంతో అయా గ్రామాల ప్రజలు ఇబ్బందులకు గురైయ్యారు.రోడ్డు వేయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ఆన్‌సాన్‌పల్లి సర్పంచ్ జగన్‌నాయక్ జీపీ ఆధ్వర్యంలో లారీలతో మొరాన్ని నింపి తాత్కాలిక మరమ్మతులు వేయించారు. దీంతో 5 గ్రామాలకు రాకపోకలు సాగుతున్నాయి. ఇందులు ప్రజలు హర్షం వ్యక్తం చేసి సర్పంచ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



విద్యార్థులకు ప్లేట్స్ అందజేత

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలంలోని ముల్కలపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలోని విద్యార్థులకు ముల్కలపల్లి ఎంపీటీసీ చదువు రాంచంద్రారెడ్డి తన తల్లిదండ్రులు చదువు పూలమ్మ మల్లారెడ్డి జ్ఞాపకర్థం ప్లేట్స్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, స్థానిక సర్పంచ్ చదువు అన్నారెడ్డి సమక్షంలో బుధవారం అందజేశారు. మధ్యాహ్న భోజన పథకం అమలులో విద్యార్థులందరూ తినడానికి ఒకే రకమైన ప్లేట్స్ ఉండాలని అందరూ సమానం అనే భావనతో ప్లేట్స్‌ను అందించినట్లు ఎంపిటిసి రాంచంద్రారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వేముల శివరాజ్, రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ పులి రత్నాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీమంజరి, రాము, సుమలత, స్వర్ణలత,వార్డు సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఇటీవలే వరదల కారణంగా తమ నివాసాలు కోల్పోయి ఇబ్బంది పడుతున్న చాలామందికి స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా వరంగల్ తమవంతు సహాయం చేశారు. ఇందులో భాగంగా బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మోరంచపల్లి గ్రామంలోని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేశారు. ఇందులో భాగంగా స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా వరంగల్ అధ్యక్షుడు హాఫీజ్ ఫహీముద్దీన్ సుఫీ మాట్లాడుతూ వరంగల్ నగరంలో వరద బాధితులకు కూడా తమవంతు సహాయం చేశామ్నారు. క్లిష్ట పరిస్థితు లో తమ సంస్థ సభ్యులు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఆయా నివాసాలలో ఇరుక్కున్న వృద్ధులను చిన్నపిల్లలను బయటికి తీసామని, వారికి ఆహార పాకెట్లను నిత్యావసర వస్తువులను అందజేసినట్టు తెలిపారు. తమ సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశం యువకులను విద్యార్థులను చెడు వ్యసనాల నుండి కాపాడి వారు దేశ భవిష్యత్తులో దేశ అభివద్ధిలో తమ వంతు సహాయం చేసేలా పెంపొందించడమేనని అన్నారు. శాంతి సోదర భావం పెంపొందించే విధంగా వివిధ కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఎస్ఐ ఓసయ్యద్ ఫజల్ రహ్మాన్,టీం- సభ్యులు ఆఫ్రోజ్, దనిష్, ఫరాజ్, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

ముత్తాపూర్ గ్రామ 130 కుటుంబాలకు నిత్యావసరాల పంపిణీ

నవతెలంగాణ-గోవిందరావుపేట



మండలంలోని ముత్తాపూర్ గ్రామంలో ఇటీవల వరదల వల్ల నష్టపోయిన 130 కుటుంబాలకు ఎమ్మెల్యే సీతక్క మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచన మేరకు బుధవారం సారపాక గ్రామ ప్రజలు నిత్యవసరాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్‌గౌడ్ హాజరై పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేందర్‌గౌడ్ మాట్లాడుతూ వరద బాధితుల కోసం ప్రతినిత్యం ప్రతిరోజు దాతలు ముందుకు రావడం మనమందరం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఎమ్మెల్యే సీతక్క అడిగిందే తడవుగా రాష్ట్ర నాలుగు మూలల నుండి దాతలు ముందుకు వచ్చి నిత్యం ఏదో ఒక విధంగా వరద బాధితులను ఆదుకుంటున్నారని అన్నారు. భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ వారు ముందుగా హెచ్చరించిన కూడా ముందస్తు చర్యలు చేపట్టకుండా ఇంత నష్టానికి పరోక్షంగా కారకులయ్యారు అని అన్నారు. ములుగు నియోజకవర్గంలో నేను స్వచ్ఛంద సేవ సంస్థల ద్వారా వరద బాధితులకు కనీస అవసరాలను తీరుస్తూ క్షణం తీరిక లేకుండా గడుపుతున్నాని, కానీ మీరు మాత్రం కనీసంగా వరదల గురించి మాట్లాడకుండా ఉండడం విడ్డూరంగా ఉందని అన్నారు. వరదల్లో చిక్కుకుని మృతి చెందిన కుటుంబాలకు వెంటనే 5లక్షల రూపాయలు, ఇండ్లు కోల్పోయి సర్వస్వం కోల్పోయిన వారికి డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టించివ్వాలన్నారు. వంట సామాగ్రి కొరకు లక్ష రూపాయల సహాయం, నీట మునిగిన ఇండ్లకు లక్ష రూపాయల సహాయం అందించాలని కోరారు. వరదల వల్ల పొలాల్లో ఇసుక మేటలు పెట్టి పంటలు దెబ్బతిన్నాయని, ఎకరానికి 30,000 రూపాయల తక్షణ సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి లాడే శ్యామ్ రావు, జిల్లా ప్రచార కార్యదర్శి దేవంద్ర చారి, శ్రీనివాస్, మండల ఇంఛార్జి కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింత క్రాంతి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పెండెం శ్రీకాంత్, గ్రామ అధ్యక్షులు కుంజ శ్రీను, ఉపసర్పంచ్ దగట్ల కష్ణ, వార్డు సభ్యులు, గ్రామ కమిటీ నాయకులు, సారపాక గ్రామ సహకార సభ్యులు తదితర నాయకులు పాల్గొన్నారు.

సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి

నిరవధిక సమ్మెకు కాంగ్రెస్ పార్టీ నాయకుల మద్దతు



నవతెలంగాణ- ములుగు

రెండవ ఏఎన్ఎం లను రాష్ట్ర ప్రభుత్వం బేషరతుగా రెగ్యులర్ చేయాలనీ నిరువధిక సమ్మె చేస్తున్న రెండవ ఏఎన్ఎంలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దతు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్యే సీతక్క ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనలతో జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్ వద్ద పర్మినెంట్ చేయాలని కోరుతూ చేస్తున్న నిరువధిక సమ్మెకు కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ నోటిఫికేషన్ నెం 02/2023ను క్యాన్సిల్ చేసి కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న ఎంపిహెచ్ (ఫిమేల్)ల సర్వీసులను క్రమబద్ధీకరించాలనీ,11వ పిఆర్సి ప్రకారం కనీస వేతనం (బేసిక్)రూ 31,040 లతో పాటు డిప, హెచ్ఆర్ఏ ఇతర అలవెన్సులు ఇవ్వాలనీ, పెండింగ్ ఎరియర్స్ వెంటనే ఇవ్వాలనీ,వ్యాక్సిన్ అలవెన్స్ (రూ.500లు), యూనిఫాం అలవెన్స్ (రూ.2,500లు) ఇవ్వాలనీ, 180 రోజుల వేతనంతో కూడిన మెటర్నటీ లీవులు, మెడికల్ లీవులు ఇవ్వాలన్నారు. నైట్ డ్యూటీలు, ఓపి. డ్యూటీలు రద్దు చేయాలనీ, బదిలీకి అవకాశం కల్పించాలనీ, విధి నిర్వహణలో చనిపోయిన వారికి ఎక్స్ గ్రేషియా ఇవ్వాలనీ,ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని, ఫీల్డ్ డ్యూటీ చేస్తున్నందున ఎఫ్టిఏ సౌకర్యం కల్పించాలని ఏఎన్ఎంలకు చేస్తున్న సమ్మెకు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్, ఫిషర్ మెన్ జిల్లా అధ్యక్షులు కంబాల రవి మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా,బీసీ సెల్ మండల అధ్యక్షులు పౌడాల ఓం ప్రకాష్,ములుగు పట్టణ అధ్యక్షులు చింత నిప్పుల భిక్ష పతి ఎంపీటీసీ మవురపు తిరుపతి రెడ్డి,కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రచార కార్యదర్శి నునేటి శ్యామ్,మండల ఉపాధ్యక్షులు అర్షం రఘు,మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు జాటోత్‌గణేష్, యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు బండి మధు,బొడ రఘు, యూత్ కాంగ్రెస్ నాయకులు కోగిల రాంబాబు,ఓరుగంటి అనీల్,తదితరులు పాల్గొన్నారు.

పంటల నమోదు తప్పనిసరి

మండల వ్యవసాయ శాఖ అధికారి ఎం ప్రభావతి

ఏఈఓలు ధర్మేంద్ర, రచన

నవతెలంగాణ-మహాదేవపూర్

ఈ సంవత్సరం వర్షాకాలంలో పత్తి, వరి, మిరప, మొక్కజొన్న, పండ్ల తోటలు, కూరగాయ పంటల నమోదు కార్యక్రమం జరుగుతుందని, రైతులు పంట నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి ఎం ప్రభావతి, ఏఈఓలు ధర్మేంద్ర, రచన సూచించారు. రైతులు పండించిన ధాన్యాన్ని సులువుగా అమ్ముకొనుట, అకాల వర్షాల వలన పంట దెబ్బ తిన్న పంట నష్ట పరిహారం వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. రైతులు తమకు సహకరించి పంటల నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు.

అసైన్డ్ భూములను రెగ్యులరైజ్ చేయాలి

నవతెలంగాణ-మహాదేవపూర్

తెలంగాణ ప్రభుత్వం అసైన్డ్ భూములను రెగ్యులర్ చేయకుండా దళితుల మధ్య చిచ్చు పెడుతుందని, వెంటనే రెగ్యులరైజ్ చేయాలని రమేష్ వర్మ అన్నారు. గత 50, 60 సంవత్సరాల నుండి ప్రభుత్వం ఇచ్చిన అసైన్డ్ భూము లలో దళితులు కాస్తు చేసుకొని జీవిస్తున్నారని, కానీ ఇప్పటివరకు దళితులకు ఇచ్చిన అసైన్డ్ భూములను రెగ్యులరైజ్ చేయకుండా వారిని నిరుపేదలు గానే మిగులుస్తుందని అన్నారు. దళితుల అసైన్డ్ భూమి అమ్ముకోవద్దు కొనవద్దు అనే అంశాన్ని ప్రభుత్వం ఎందుకు పరిగణలోకి తీసుకోవడం లేదని అన్నారు. దీనివలన అత్యవసర పరిస్థితుల్లో భూమి అమ్ముకుంటే పట్టా మారలేని పరిస్థితి ఉందన్నారు. దీని వలన అనేక మంది దళితులు ఇబ్బందులు పడుతున్నారు అని, తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పటికైనా దళితుల మీద ప్రేమ ఉంటే రాష్ట్రంలోని దళితులకు ఇచ్చిన అసైన్డ్ భూములన్నింటిని రెగ్యులరైజ్ చేయాలని విజ్ఞప్తి చేశారు.

గద్దర్ సంస్మరణ సభ విజయవంతం చేయాలి

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రజాయుద్ధ నౌక గద్దర్ సంస్మరణ సభ ఈనెల 18న శుక్రవారం రోజున జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో భారత్ ఫంక్షన్ హాల్ లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం వరకు ఉంటుందని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ ఎస్సి సెల్ అధ్యక్షుడు,సంస్మరణ నిర్వాహకుడు దండు రమేష్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు విప్లవకారుడు, ప్రజాకవి ప్రజాయుద్ధనౌక,ప్రజాస్వామికవాది,గద్దర్ అభిమానులు, విద్యావంతులు, కవులు, కళాకారులు, మేధావులు,విద్యార్థులు,ఉద్యోగులు,ఉద్యమ కారులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు అందరూ ఆహ్వానితులేన్నారు.





ఉత్తములకు ప్రశంస పత్రాలు అందజేత

నవతెలంగాణ- తాడ్వాయి

ఇటీవల కురిసిన వర్షాలతో వచ్చిన వరదలకు ఉత్తమ సేవలందించిన మేడారం పంచాయతీ కార్యదర్శి కొర్నెబెల్లి సతీష్ కు, సక్రమంగా విధులు నిర్వహిస్తూ సమయపాలన పాటించి ఎందరో విద్యార్థులను ఉన్నత శిఖరాలను అధిరోహించేల కషిచేసిన కొడిశల బాలుర ఉన్నత ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుతారి రమేష్‌కు, వర్షాలకు సైతం లెక్కచేయకుండా విద్యుత్ సేవలందిస్తూ ఉత్తమ సేవలందించిన మారుమూల ప్రాంతమైన రంగాపూర్ గ్రామానికి చెందిన బాడిశ దిలీప్ ఎన్పీడీసీఎల్ జూనియర్ లైన్మెన్(జేఎల్ఎం) లకు స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఏటూర్ నాగారం ఐటిడిఏ పిఓ అంకిత్ ప్రశంసా పత్రాలు అందజేశారు. ప్రభుత్వం గుర్తించి పిఓ చేతుల మీదుగా అందించినందుకు వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు, ఆదివాసి ,తుడుందెబ్బ సంఘాలు ప్రశంసించాయి.

గద్దర్ మృతి ప్రజా ఉద్యమాలకు, ప్రజలకు తీరని లోటు

టీఎస్ యుఎస్ నాయకులు కామెర గట్టయ్య



నవతెలంగాణ -కోల్‌బెల్ట్

ప్రజా యుద్ధ నౌక గద్దర్ మరణం దేశానికి తీరనిలోటని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కామెర గట్టయ్య అన్నారు. బుధవారం జయశంకర్ జిల్లా కేంద్రాలను ఆ సంఘం కార్యాలయం బాతాళ రాజ్ భవన్ లో సంఘం ఏరియా ఉపాధ్యక్షులు దాసరి జనార్ధన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సంతాప సభలో భారత్ బచావో రాష్ట్ర చైర్మన్, సీ అసత్ పత్రికా ఎడిటర్ జహిరుద్దిన్ అలీ ఖాన్ లకు తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం, ప్రజా సంఘాలు, మేధావులు ,కార్మికులు, కర్షకులు, ఉపాధ్యాయులు, దళిత సంఘాలు, బీసీ సంఘాల నాయకులు ఘన నివాళులు అర్పించారు. అనంతరం తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కామెర గట్టయ్య, రాష్ట్ర కో కన్వీనర్ నీరటి రాజన్న లు మాట్లాడుతూ గద్దర్ తెలంగాణ సాధన కోసం చేసిన కషి మరువలేనిదని కొనియాడారు. గద్దర్ సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై తన ఆట, పాటల ద్వారా కార్మిక వర్గాన్ని ఎంతో చైతన్యవంతం చేస్తూ, ఓసిపి లకు వ్యతిరేకంగా బొగ్గు గనుల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా అనేక పోరాటాల కు తెర లేపారన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో సీమాంధ్ర ప్రభుత్వాలు అకారణంగా వేలాది మందిని కంపెనీ డిస్మిస్ చేస్తే వారితో కొట్లాడి పోరాటాల ద్వారా 2011లో 522 మంది డిస్మిస్ కార్మికులకు ఉద్యోగాలు పెట్టించి డిస్మిస్ కార్మికుల ఇండ్లలో వెలుగు నింపిన పోరాటయోధుడు గద్దర్ అన్నారు. గద్దర్ సహచరుడు భారతదేశంలో మతోన్మాదానికి వ్యతిరేకంగా భారతదేశ ప్రజలంతా సమానమే అని భారతదేశంలో జరుగుతున్న మత ఘర్షణలకు వ్యతిరేకంగా మహిళల పైన దాడులను వ్యతిరేకిస్తూ భారతదేశ సంపద భారత దేశ ప్రజలకే చెందాలని, భారతదేశం ప్రమాదంలో పడ్డదని భారతదేశాన్ని కాపాడడం కోసం భారత్ బచావో అనే సంస్థకు తెలంగాణ రాష్ట్ర సెక్రెటరీగా పనిచేస్తున్న ఉద్యమకారుడు, సిఅసత్ ఉర్దూపత్రిక ఎడిటర్ కామ్రేడ్ జహిరుద్దీన్ అలీఖాన్ ఆశాయాలను త్యాగాలను ముందు కు తీసుకెళ్లడమే నిజమైన నివాళి అని అన్నారు. రైతు స్వరాజ్య వేదిక జిల్లా కన్వీనర్ కర్ణాటక సమ్మయ్య, ఉద్యోగుల సంఘం నాయకులు దేవీ సత్యం, చంద్రగిరి శంకర్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర తుపాసి పార్వతి, ఆదివాసీదళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షురాలు కొడుమేత సరస్వతి , మాలభేరి రాష్ట్ర అధ్యక్షుడు పీక కిరణ్, సింగరేణి ఎస్సీ ,ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు ఎంవి రావు, ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు కట్ల రాజన్న, బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు శేఖర్, మున్సిపల్ కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జయపాల్ సింగ్, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు రాసమల్ల భద్రయ్య, సామాజిక ఉద్యమ నాయకుడు నల్లాల రాజయ్య, తెలంగాణ జన సమితి జిల్లా కన్వీనర్ రత్నం కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

మల్హర్‌రావు : తెలంగాణ యుద్ధ నౌక,ప్రజా గాయకుడు గద్దర్ అకాల మరణం తెలంగాణ సమాజానికి తీరని లోటని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (జాతీయ మానవ హక్కుల మండలి) మండల అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు ముడుతనపల్లి ప్రభాకర్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఎన్‌హెచ్ఆర్సీ మండల కమిటీ ఆధ్వర్యంలో గద్దర్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ప్రజా సమస్యలపై నిత్యం పోరాటం చేస్తూ, ప్రత్యేక తెలంగాణ సాధనలో తనదైన ముద్ర వేసిన ఆయన సేవలు ఎంతోమందికి ఆదర్శమన్నారు.భౌతికంగా ఆయన లేకపోయినా చిరంజీవిగా ఆయన ఆశయాలు ప్రజలకు నిరంతరం మేల్కొనేలా చేస్తామన్నారు. ఎన్ హెచ్ ఆర్సీ మండల ఉపాధ్యక్షుడు బండి సుధాకర్,మండల ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు, సభ్యులు చొప్పరి రాజయ్య,రాములు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ - ములుగు

మతుడి కుటుంబాన్ని సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ పరామర్శించారు.ములుగు మండలం జీవంతరావుపల్లి గ్రామానికి చెందిన 10 టివి రిపోర్టర్ శరత్ కుమార్ తండ్రి ముకులోతు సమ్మయ్య ఇటీవలే అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న తస్లీమా బుధవారం వెళ్ళి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి,చిత్ర పటానికి పూలతో నివార్పించారు. అతడి మరణం బాధాకరమని, మతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు, ఇలాంటి సందర్భంలోనే ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను తస్లీమా ఓదార్చారు. తస్లీమా వెంట సర్వర్ చారిటబుల్ ట్రస్టు, ఫౌండేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ- గణపురం

మండలంలోని బుద్దారం గ్రామానికి చెందిన సిద్ద సదయ్య ముదిరాజ్ బుధవారం మృతి చెందగా మృతుని కుటుంబానికి ములుగు జిల్లా మత్స్యశాఖ అధికారి పిల్లి శ్రీపతి భూపాలపల్లి జిల్లా మత్స్యశాఖ అధికారి రామిశెట్టి అవినాష్. 20వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. మృతుడు ములుగు మత్స్యశాఖ కార్యాలయంలో పనిచేశాడు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు బోయిని సాంబయ్య మత్స్య శాఖ చైర్మన్ మునిగాల రమేష్ ఉపసర్పంచ్ మలవేణి రవి కులపెద్దలు మలవేణి సారంగం మాల రవి మాల భద్రయ్య మాల రమేష్ మత్స్యశాఖ సిబ్బంది మట్టెపల్లి రాజు, భూక్యా కష్ణ తదితరులు పాల్గొన్నారు

అంజిరెడ్డి కుటుంబానికి అండగా యూత్ కాంగ్రెస్

నవతెలంగాణ-గోవిందరావుపేట

కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ధర్మ అంజిరెడ్డి కుటుంబానికి మండల యూత్ కాంగ్రెస్ నాయకులు అండగా నిలిచారు. అంజిరెడ్డి కుటుంబం గత వరదల వల్ల దెబ్బతినగా బుధవారం యూత్ కాంగ్రెస్ నాయకులు నిత్యవసరాలను కొన్ని సామాగ్రిని అందించారు. యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చింతా క్రాంతి ఈ నిత్యావసరాలను అంజిరెడ్డి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు యాస రామచంద్ర రెడ్డి, పస్రా గ్రామ ఇంఛార్జి పత్రి మధు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

దళితులకు ఒక న్యాయం

అగ్ర కులాలకు ఒక న్యాయమా...

బండారుపల్లి లో దళితుని ఇల్లు కూలగొట్టడం దుర్మార్గమైన చర్య

తెలంగాణ ప్రజాసేన వ్యవస్థాపక అధ్యక్షుడు బొమ్మకంటి రమేష్‌వర్మ

నవతెలంగాణ - ములుగు



ప్రభుత్వం దళితులకు ఒక పక్క న్యాయం చేస్తున్నామని చెబుతూనే, మరో పక్క దళితుల ఇళ్లను కూలగొట్టిస్తుందని దళితులపై ఇన్ని కుట్రలా అని తెలంగాణ ప్రజా సేన వ్యవస్థాపక అధ్యక్షుడు బొమ్మ కంటి రమేష్ వర్మ ప్రభుత్వంపై మండి పడ్డారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ములుగు మండలం బండారుపల్లి గ్రామంలో ములుగు కు చెందిన దళితుడు నక్క రాజు భూమి కొనుక్కొని అట్టి స్థలంలో ఇటీవల రేకుల షెడ్డు వేసుకోగా, గ్రామపంచాయతీ అధికారులు మిషన్లతో ఇంటిని నేలమట్టం చేయడం సరికాదన్నారు. ఎలాంటి ముందస్తు నోటీసు ఇవ్వకుండా, ఇల్లు కూల కొట్టడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఇల్లు కూల కొట్టిన గ్రామపంచాయతీ అధికారులపై, అలాగే దీనికి బాధ్యులైన అందరిపై చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం దళితులపై కక్ష్య సాధింపు సరి కాదని, బండారుపల్లి గ్రామంలో అగ్ర కులాల వారు ,ఎన్ని అక్రమ ఇండ్ల నిర్మాణ కట్టడాలు, భూ కబ్జాలు చేసినప్పటికి గాని,వాటన్నింటి పై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. వెంటనే ప్రభుత్వం నష్ట పరిహారం దళితుడైన రాజుకు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.





మంథని నియోజకవర్గ ఎన్నికలయూత్ కాంగ్రెస్ ఇన్‌చార్జిగా విలాస్‌రావు

నవతెలంగాణ-మహాదేవపూర్

కాంగ్రెస్ పార్టీ మంథని నియోజకయూత్ యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జిగా విలాసరావును నియమించారు. బుధవారం మహాదేవపూర్ మండలం అంబటిపల్లి గ్రామ సర్పంచ్ రాష్ట్ర యువజన అధికార ప్రతినిధి విలాసరావు ప్రస్తుతం పని చేస్తుండగా కాంగ్రెస్ పార్టీ మంథని నియోజక వర్గ ఎన్నికల యూత్ కాంగ్రెస్ ఇన్‌చార్జిగా నియమిస్తూ రాష్ట్ర యువజన అధ్యక్షుడు శివసేనారెడ్డి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం నవతెలంగాణతో మాట్లాడుతూ తనపై నమ్మకంతో నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జిగా నియమించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. తన నియమాకానికి సహకరించిన ఎమ్మెల్యే శ్రీధర్ బాబు యువ నాయకుడు శ్రీనుబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ విధివిధానాలకు అనుగుణంగా కట్టుబడి పని చేస్తానని వెల్లడించారు. రాబోయే ఎన్నికల్లో నాయకులు కార్యకర్తల సలహాలు సూచనలు పాటిస్తూ ఎమ్మెల్యేగా శ్రీధర్ బాబును భారీ మెజారిటీతో గెలిపించడమే లక్ష్యంగా పని చేస్తానని పేర్కొన్నారు. త్వరలో జరగనున్న రాష్ట్ర ఎన్నికల ప్రచార కార్యక్రమాల కోసం బుధవారం ఎఐసీసీ కార్యదర్శి మాజీ మంత్రి మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబును మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజా బాబుకాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

బీజెఎస్ఎఫ్ విద్యార్థి జిల్లా అధ్యక్షుడిగా చీకటి గణేష్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



డీజేఎస్ఎఫ్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడిగా చీకటి గణేష్ ఎంపి కయ్యారు భారత జాగతి వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత, భారత జాగతి ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారీ బీజేఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు పసుల చరణ్ ఆదేశాల మేరకు బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా భారత జాగతి విద్యార్థి విభాగం(బిజెఎస్ఎఫ్) జిల్లా అధ్యక్షుడిగా చీకటి గణేష్ నీ నియమించడం జరిగిందని భారత జాగృతి జిల్లా అధ్యక్షులు మాడ హరీష్ రెడ్డి తెలిపారు. ఈ నియామక పత్రం భారత జాగతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాస్యం విజయ్ భాస్కర్ చేతుల మీదుగా అందించడం జరిగింది.చీకటి గణేష్ భూపాలపల్లిలో మొదటి నుండి జాగతి బలోపేతం కోసం కషిచే స్తున్నారు, తన కష్టాన్ని గుర్తించి ఈ బాధ్యతలను అప్పగించచడం జరిగిందని మాడ హరీష్ రెడ్డి తెలిపారు. నూతనంగా ఎన్నికైన గణేష్ మాట్లాడుతూ నాపై నమ్మకం తో అప్పగించిన ఈ బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని , విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కషి చేస్తానని, సంస్థ బలోపేతానికి కషి చేస్తానని చీకటి గణేష్ తెలిపారు. తన నియామకానికి సహకరించిన నవీన్ ఆచారీ, ఉపా ధ్యక్షులు దాస్యం విజయ్ భాస్కర్ అన్న, రాజీవ్ సాగర్ అన్న, కొరబోయిన విజయ్, దొనికేన కుమరన్న, రాష్ట్ర అధ్యక్షులు పసుల.చరణ్, నలమస శ్రీకాంత్ గౌడ్, మునికుంట్ల ఐలేశ్ కుమార్, మాడ హరీష్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్టీఐ మండల ఉపాధ్యక్షుడిగా చారి

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి



ఆర్టీఐ మండల ఉపాధ్యక్షుడిగా ఎల్లారెడ్డి పల్లె గ్రామానికి చెందిన పెద్దపల్లి వెంకట నారాయణ చారిని నియమించినట్లు సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక జిల్లా అధ్యక్షులు చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్ తెలి పారు. 2019లో సహ చట్టం కార్యవర్గ సభ్యుడిగా పని చేస్తూ సహ చట్టం బలోపేతం చేయడంలో ఉద్యమకారుడుగా చేసిన సేవలను గుర్తించి ఈ బాధ్యతను అప్పగించినట్లు తెలిపారు. నూతనంగా ఎన్నికైన చారి మాట్లాడుతూ సామాజిక బాధ్యతలు గుర్తించి తనపై నమ్మకంతో తనను నియమించినందుకు సహ చటం జిల్లా అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు.



తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులుగా ముస్నిపల్లి మొండయ్యగౌడ్ నియామకం

నవతెలంగాణ- ములుగు

తెలంగాణ గౌడ సంఘం ములుగు జిల్లా అధ్యక్షుడుగా మండలంలోని ఇంచర్ల గ్రామానికి చెందిన ముస్నిపల్లి మొండయ్య గౌడ్‌ను నియమిస్తూ తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేసి అందించారు. ఈ సందర్భంగా యాదగిరిగౌడ్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా తెలంగాణ లో ములుగు జిల్లా ఉన్నటువంటి గౌడ కులస్తుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నటువంటి ముస్నిపల్లి మొండయ్య గౌడ్ ని గుర్తించి తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు గా నియమించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ముస్నిపల్లి మొండయ్య గౌడ్ మాట్లాడుతూ గౌడ కుల అభివృద్ధికి , తెలంగాణ గౌడ సంఘం ఆశయాలకు, లక్ష్యాలకు కోసం కృషి చేస్తానని నాపై నమ్మకం తో జిల్లా అధ్యక్షుడు గా నియమించినందుకు గాను బొనగాని యాదగిరి గౌడ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింత రమేష్ గౌడ్, తెలంగాణ గౌడ సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఎన్ మోహన్ గౌడ్, గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ జనగాం శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర నాయకులు పులిమోహన్ గౌడ్, గ్రేటర్ వరంగల్ గోపా అధ్యక్షుడు పులి శ్రీనివాస్ గౌడ్, జై గౌడ్ ఉద్యమం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మార్క రవి గౌడ్, జనగాం శ్రీనివాస్ గౌడ్, బోడిగే బిక్షపతి గౌడ్, వేముల వేణు గౌడ్, కూనూరు రమేష్ గౌడ్, ప్రణయ్ గౌడ్, దిలీప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఉర్దూ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఆసిఫ్

అభినందించిన జిల్లా విద్యాశాఖ అధికారి పాణి ని

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా కేంద్రంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత ఉర్దూ పాఠశాలలో పనిచేస్తున్నటువంటి మహమ్మద్ ఆసిఫ్ రాష్ట్రస్థాయిలో ఉర్దూ అకాడమీ వారు ప్రధానం చేసినటువంటి రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక కావడం సంతోషకరమని జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఉర్దూ విభాగం వారిచే రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన ఆసిఫ్‌ను జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని శాలువాతో సన్మానించారు. పాఠశాలలో ఉర్దూ మీడియం విద్యార్థుల సంఖ్యను పెంచాలని, అలాగే జిల్లాలో కూడా ఉర్దూ మీడియం పాఠశాలలను బలోపేతం చేయాలని కోరారు. విద్యా ప్రమాణాలు పాటిస్తూ విద్యార్థులలో ఆశించిన అభ్యసన ఫలితాలు సాధించాలని, ఉపాధ్యాయులు బోధన ప్రణాళికలు, పాఠశాల గ్రంథాలయాలను పాఠశాల విద్యార్థులకు ఉపయోగపడేలా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష క్వాలిటీ కోఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.

ఉత్తమ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌కు సన్మానం

నవతెలంగాణ-గోవిందరావుపేట

స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఐటీడీఏ పీవో అంకిత్ చేతుల మీదుగా ఉత్తమ ప్రధానోపాధ్యాయుని అవార్డు అందుకున్న ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల కర్లపల్లి ప్రధానోపాధ్యాయులు.కల్తి.శ్రీనివాస్ ని ఉపాధ్యాయులు, విద్యార్థులు, 4వ,తరగతి ఉద్యోగుల సమక్షంలో ఘనంగా సన్మానించారు. స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ఆగస్టు15న,ఐ. టి. డి. ఏ ప్రాజెక్టు అధికారి అంకిత్ చేతుల మీదుగా జిల్లా స్థాయి ఉత్తమ ప్రధానోపాధ్యాయులు అవా ర్డును శ్రీనివాస్ అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ పనిచేస్తున్న పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు సిబ్బంది అందరి సమిష్టి కృషివల్లే అవార్డు సాధ్యమైందని అన్నారు. ఈసందర్భంగా నిస్వార్థంగా,విద్యార్థుల భవిష్యత్ కోసం పనిచేసే వారిని అధికారులు గుర్తించి ప్రోత్సహించడం సంతోషంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



తమ నాయకుడిపై విమర్శలు చేస్తే సహించేది లేదు

నవతెలంగాణ-మహాదేవపూర్



మండల కేంద్రంలో బీఆర్ఎస్ మైనారిటీ ఆత్మీయ సమ్మేళనంలో తమ నాయకుడు శ్రీధర్‌బాబుపై చేసిన వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నామని ముస్లిం మైనార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అబ్దుల్ సలాం సాబ్, మహ్మద్ ఇర్షద్ , మాజీ ఉప సర్పంచ్‌లు గయాస్ ఖాన్, షాహిన్ వుళ్ళఖాన్, మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ ప్రసిడెంట్ అసరార్ ఖురేషి, అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మండలంలో మైనార్టీల అభివృద్ధి కోసం శ్రీధర్ బాబు ఎన్నో అభివద్ధి కార్యక్రమాలు చేపించారని అన్నారు. మండల కేంద్రంలో కమ్యూనిటీ హాల్స్ కట్టించారాని, కబ్ర స్తన్ ప్రహరీ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేపిం చినట్టు తెలిపారు. మైనారిటీ విద్యార్థుల చదువు కోసం మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు హయాంలోనే ఉర్దూ మీడియం పాఠశాల వచ్చిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఉర్దూ మీడియం పాఠశాలలో కనీస వసతులు కరువయ్యాయని ఆరోపించారు. ముస్లింల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అన్నారు. ఈ సమావేశంలో వార్డు సభ్యులు సలేహా బేగం, ఉస్మాన్, సోహెల్, ఊబెదే, మోకిద్ ,తదితరులు పాల్గొన్నారు

నల్ల బెల్లం తరలిస్తున్న ముఠా అరెస్ట్

రూ.15 లక్షల 70 వేల విలువైన 157 క్వింటాల నల్ల బెల్లం, 3.50క్వింటాళ్ల పటిక, 25 లీటర్ల గుడుంబా రెండు వాహనాలు స్వాధీనం ఎస్పీ శరత్ చంద్ర పవర్

నవ తెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లాలో కొరవి మహబూబాబాద్ కేసముద్రం పోలీస్ స్టేషన్లో పరిధిలో పోలీసులు దాడి చేసి అక్రమంగా తరలిస్తున్న 15,70,000 విలువైన 157 క్వింటాళ్ల బెల్లం మూడున్నర కింటాల పట్టిక 25 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ శరత్ చంద్ర పవర్ తెలిపారు బుధవారం సాయంత్రం మానుకోట రూరల్ పోలీస్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.



కురవి పీఎస్ పరిధిలో

కురవి పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారంన నమ్మదగిన సమాచారం రావడంతో జిల్లా టాస్క్ పోర్సు, ఎస్సై కురవి తన సిబ్బంది కురవి సెంటర్లో వెహికల్ చెకింగ్ చేస్తుందగా తెల్లవారుజామున సుమారు 5 గంటల సమయంలో ఎపి35 డబ్ల్యు6339 గల లారీ రావటం జరిగింది. వెంటనే పోలీస్ వారు లారీని ఆపుటకు ప్రయత్నించగా వారిని చూసి లారీ నుండి దిగి ఇద్దరూ వ్యక్తులు పారిపోతుండగా, వారిలో ఒక్కరు పట్టుబడడం జరిగింది అని వారిలో ఒక్కరు పరారీలో కలరు అన్నారు. ఖమ్మం జిల్లాకు చెందిన చల్ల ఉపెందర్ మరియు చల్ల నాగరాజు ముఠాగా ఏర్పడి నల్లబెల్లం వ్యాపారం చేయాలని నిర్ణయించుకొని కొన్ని రోజులుగా లారీల్లో బెల్లం లోడు తీసుకొనివచ్చి మహబూబాబాద్ జిల్లా పరిసర ప్రాంతాలలో అమ్మి అధిక మొత్తంలో అక్రమంగా డబ్బు సంపాదిస్తున్నారు అన్నారు అదే క్రమంలో ఇద్దరూ కలిసి చిత్తూరు కు వెళ్లి అక్కడ నల్లబెల్లం 240 బస్తాలు కొనుగోలు చేసి లారీలో లోడ్ చేసుకొని మహబూబాబాద్ వైపు వస్తుండగా సిరేలు పోలీసు మరియు టాస్క్ ఫోర్స్ పోలీసు వారు కలిసి పట్టుకొని 120 క్వింటాల నల్లబెల్లం 15 లీటర్ల గుడుంటా మరియు రెండు క్వింటాల పట్టిక తో సహా లారీని సీజ్ చేసి, ఒక్కరిని అదుపులో తీసుకొని కేసు నమోదు. చేయడం జరిగింది. సీజ్ చేసిన నల్లబెల్లం విలువ బహిరంగ మార్కెట్లో సుమారు 12 లక్షలు ఉంటుంది అన్నారు

మహబూబాబాద్ రూరల్ పీఎస్ పరిధిలో

మహబూబాబాద్ రూరల్ పిఎస్ పరిధిలో తెల్లవారు జామున నమ్మదగిన సమాచారం పై మహబూబాబాద్ రూరల్ ఎస్సై రామ్ చరణ్ తన సిబ్బందితో మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి లోని అయోధ్య స్టేజి సమీపంలో తనిఖీలు నిర్వహించగా తెలంగాణ ప్రభుత్వ నిషేధిత నల్లబెల్లం 14 బస్తాలు (7 క్వింటాళ్ళు), 20 కిలోల పటిక స్వాధీనం చేసుకొని ఇద్దరి పై కేసు నమోదు చేసి ఒక్కరిని అరెస్ట్ చేయగా ఒక్కరు పరారిలో ఉన్నారు... వీటి విలువ రూ.70,000/- ఉంటుంది అని ఎస్పీ తెలిపారు

కేసముద్రం పీఎస్ పరిధిలో

కేసముద్రం పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం తెల్లవారు జామున నమ్మదగిన సమాచారం పై కేసముద్రం ఎస్సై తిరుపతి తన సిబ్బందితో కేసముద్రం పోలీస్ స్టేషన్ పరిధి లోని బెరువాడ క్రాస్ రోడ్డు వద్ద తనిఖీలు నిర్వహించగా ఒక డీసీఎం (టీఎస్ 12 యూడీ 9180) లో తెలంగాణ ప్రభుత్వ నిషేధిత నల్లబెల్లం 60 బస్తాలు (30 క్వింటాళ్ళు), 2 బస్తాల పటిక (1 క్వింటా) మరియు 10 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని ముగ్గురు పై కేసు నమోదు చేసి ఒక్కరిని అరెస్ట్ చేయగా ఇద్దరు పరారిలో ఉన్నారు. వీటి విలువ 3,00,000/- ఉంటుంది అని ఎస్పీ తెలిపారు

అరెస్ట్ అయిన నేరస్థుల వివరాలు

ఖమ్మం కు చెందిన నాగరాజు కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం జగ్గంపేటకు చెందిన చెందకవీర వెంకటరమణ . మహబూబాబాద్ మండల కేంద్రానికి చెందిన గూగుల్ లోతు నెహ్రూ ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు ఎస్పీ తెలిపారు. పరారు అయిన వారిలో చెల్లా ఉపేందర్ రెడ్డి బోడసాగర్ భూక్య సురేష్ ఉన్నారు అని ఎస్పీ తెలిపారు

మహబూబాబాద్ జిల్లాలో అక్రమ వ్యాపారాలకు తావులేదు

అక్రమాలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచి వారి పై కఠిన చర్యలు తీసుకుంటున్నాము. ఆర్గనైజింగ్ ఎవరైనా చేసిన, వారిని గుర్తించి వారిపై పిడి ఆక్ట్ కూడా అమలు పరుస్తాము నీ ఎస్పీ తెలిపారు. భారీ మొత్తం లో అక్రమ రవాణా చేస్తున్న నేరస్తులను పట్టుకోవడంలో పాల్గొన్న మహబూబాబాద్ టాస్క్ ఫోర్స్. ఇన్స్పెక్టర్ ఈ. శ్రీనివాస్, టాస్క్ ఫోర్స్ ఎస్సీ ఎస్.నరేష్, మురళీధర్ రాజ్, కురవి ఎస్సై గోపి, మహబూబాబాద్ రూరల్ ఎస్సై రామ్ చరణ్, కేసముద్రం ఎస్సై తిరుపతి, సిబ్బంది కోటేశ్వరరావు, కె.ామకష్ణ, బి.వీరస్వామిలను అభినందించి, రివార్డ్ అందజేసినట్లు ఎస్పీ తెలిపారు.

నగర ట్రై సిటీస్ సమస్యలపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు

నవ తెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి అధ్యక్షతన బుధవారం రోజున హన్మకొండ విశాల్ భవన్లో వరంగల్ మహా నగర (ట్రైసిటీస్) సమస్యలపై అఖిల పక్ష పార్టీలు, ప్రజా సంఘాలు కుల సంఘాలు విద్యార్థి సంఘాలతో అఖిలపక్ష సమావేశం నిర్వహించినారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ గత కొన్నిసంవత్సరాలుగా వరంగల్ నగరాన్ని ఒక పద్ధతి ప్రకారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ద్వంసం చేస్తున్నాయి అందులో భాగంగానే ఈ మధ్య వరంగల్, హన్మకొండ నగరాలు వరదల్లో కొట్టుకోపోవడం జరిగింది అన్నారు. నేడు వరంగల్ ప్రజలు నీట మునిగి ఆర్థికంగా నష్టపోయి తినడానికి తిండి, తాగడానికి నీళ్ల లేక అవస్థలు పడుతుంటే బి ఆర్ ఎస్ నాయకులు బాధితులకు కనీసం నిత్యావసర సరుకులు కూడా పంపిణి చేయలేదని గత ఏడాది జరిగిన వరద నష్టం యొక్క ఎక్స్ గ్రేషియా కూడా ఇంత వరకు విడుదల చేయలేదు అని వెంటనే ఎక్స్ గ్రేషియా విడుదల చేయాలి అని అన్నారు. వరదల వల్ల జరిగిన నష్టానికి టెండర్లను పిలిచిన పని ఇంకా మొదలు పెట్టలేదు అని వాటిని ఎప్పటిలోగా పూర్తిచేస్తారో చెప్పాలి అన్నారు. అర్హులైన నిరుపేదలందరికీ డబల్ బెడ్ రూమ్ లు ఇవ్వాలి అని డ్రైనేజిలపై అక్రమంగా కడుతున్న కట్టడాలపై చర్యలు తీసుకోవాలి అని ఎప్పటి లోగా చర్యలు తీసుకుంటారో చెప్పాలి అన్నారు. వరదల వలన ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ఇంతవరకు ఎక్స్ గ్రేషియా అందచేయలేదు అని త్వరితగతిన వాటిని అందచేయాలి అన్నారు. వరదల వలన పోగొట్టుకున్న సర్టి ఫికెట్లను ఆదార్ కార్డ్ లను వారికి తిరిగి అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఒకప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మొత్తం సంపాదనంత కష్ణ, గుంటూర్, విశాకపట్నం, తిరుపతిలను అభివద్ధి చేసినట్లు ఇప్పుడు కల్వకుంట కుటుంబ సభ్యులు ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్, సిద్దిపేట సిరిసిల్లను మాత్రమే అభివద్ధి చేసుకుంటున్నా రన్నారు. కాబట్టి అందరిని కలుపుకొని ఆగస్టు 25 లోపు బంద్ కు పిలుపు నిస్తామని అన్నారు. సిపిఐ పార్టీ తరపున బిక్షపతి సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ నగర అభివద్ధికి విమానాశ్రయం తప్పక అవసరమని అన్నారు. సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసి పార్టీ తరపున నూనె అప్పారావు సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ తెలంగాణా ప్రభుత్వ పాలకులు ఒక పద్ధతి ప్రకారం గొప్ప చరిత్ర కలిగిన వరంగల్ నగరాన్ని కక్ష్యతో విధ్వంసం చేసారు అని ఎమ్మెల్యేల నిర్లక్ష్యం ఆ పార్టీ నాయకుల దోపిడీ వల్ల వరంగల్ నగరం పూర్తిగా నాశనం అయిందని అన్నారు. తెలుగుదేశం పార్టీ తరపున రహీం సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ వరంగల్ నగరంలో డ్రైనేజి లన్నిటిని కబ్జా చేయడం వల్లనే నగరం వరదల్లో మునిగిపోయిందని అన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ తరపున కన్నం సునీత సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ కే.సి.ఆర్ బఫూన్ మాటలు నమ్మి మనమందరం మోసపోయామని ఇప్పటికైనా మనమందరం మేలుకొని తెలివితో వ్యవహరించాలని అన్నారు. వై ఎస్ ఆర్ సి పి పార్టీ తరపున కౌటిల్ రెడ్డి సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ నగరంలో ఇండ్లు కోల్పోయిన ప్రజలు వీధుల్లో పడ్డారని, రాష్ట్రమంత వరదల్లో కొట్టుకోపోతుంటే సీఎం మహారాష్ట్ర కు వెళ్ళిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందని అన్నారు. ఏఐఎంఐఎం పార్టీ తరపున సుభాన్ ఖాన్ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ నగరంలో ముస్లింలు నివసిస్తున్న ప్రాంతాలన్నీ ముంపునకు గురైన ఏ ఒక్క నాయకులు రాలేదు ఏ మాత్రం సహాయం చేయలేదని అన్నారు. వీళ్ల గోస తప్పక తగిలి ఈ ప్రభుత్వం గాల్లో కొట్టుకోపోతుందని అన్నారు. డిబిఎఫ్ తరపున హాజరైన చుంచు రాజేందర్ సమావేశంలో పాల్గొని మాట్లుడుతూ వరంగల్ నగరం మునిగిపోవడానికి కారణమైన ఈ ప్రభుత్వాన్ని మనమందరం ముంచాలని అన్నారు. అప్పుడు అన్ని నగరాలూ అభివద్ధి పథం వైపు నడుస్తాయని అన్నారు. కేయూ జేఏసీ నాయకులు మంద వీరస్వామి సభలో పాల్గొని మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ నాయకులు విద్యా, వైద్య రంగాన్ని, మున్సి పాలిటి ని నిర్లక్ష్యం చేసి, కేవలం తమ స్వార్థం కోసం మాత్రమే పనిచేస్తున్నారన్నారు. ఈ కర్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ కో-ఆర్డి నేటర్ నమిండ్ల శ్రీనివాస్, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, కే.యు ప్రొఫెసర్ శేషు, సయ్యద్ వాలి ఉల్లా ఖాద్రి,సోను రామూర్తి, బిసి ఉద్యమ నేత సాయిని నరేందర్, కేయూ జాక్ తరపున తిరుపతి యాదవ్, పిట్టల శ్రీనివాస్, డాక్టర్ కే. వీరస్వామి, కే. శివాజీ, ఎస్.కే. బాబా ఖాదర్ అలీ, కే. జయశంకర్, ఎం. మనోహర్, సయ్యద్ ఫజిఉల్లా, మిర్జా అజీజుల్లా బేగ్, ఎన్.హరీష్, సిహెచ్.కుమారస్వామి, పిడిఎస్యు విజయ్ ఖాన్న, సాయిరెడ్డి , బి. నరేష్, కన్నం సునీల్, డాక్టర్ శంకర్ వేల్పుల, కే.సాయిరెడ్డి, ఆర్.రమేష్ దేవా, వెంకట్ రెడ్డి, ప్రేం సుందర్ , పుట్ట రవి, ఎం. శ్యాం సుందర్, తదితరులు పాల్గొన్నారు.

కృష్ణారెడ్డిని ఆశీర్వదించిన ఎమ్మెల్సీ కడియం

నవతెలంగాణ-లింగాలఘనపురం

తెలంగాణ రాష్ట్ర తొలి మాజీ ఉప ముఖ్యమంత్రివర్యులు, విద్యాశాఖ మంత్రి, దేవాదుల సృష్టికర్త , ప్రస్తుత ఎమ్మెల్సీ కడియం శ్రీహరి నివాసములో బుధవారం మండలం లోని సిరిపురం గ్రామానికి చెందిన పిఎసిఎస్ డైరెక్టర్ బిఆర్ఎస్ వేముల కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి ఆశీర్వదించారు వారి వెంట నెల్లుట్ల మాజీ ఎంపీటీసీ మోట వీరస్వామి బర్ల బుజ్జి రాజా గువ్వల మల్లేశంలు పాల్గొన్నారు. .



వ్యాసరచన పోటీల్లో ఆదర్శ పాఠశాల విద్యార్థి వరుణ్‌కు ద్వితీయ బహుమతి

నవతెలంగాణ-బచ్చన్నపేట

ఆగస్టు 8వ తేదీ వరకు సర్వేజనా ఫౌం డేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పాఠశాల విద్యార్థుల వ్యాసరచన పోటీల ఫలితాలు ఫౌండేషన్ వారు బుధవారం ప్రకటించిన క్రమంలో రెండవ బహుమతి తెలంగాణ ఆదర్శ పాఠశాల బచ్చన్నపేట ఎం.వరుణ్‌కు అందించారని పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణవేణి తెలిపారు. పోటీ ఎక్కువ ఉన్నన క్రమంలో కొద్దిమందికి తెలుగు భాష నైపు ణ్యతను బట్టి ప్రథమ , ద్వితీయ, తృతీయ బహు మతుల కోసం ఎంపికచేయడం జరిగిందన్నారు. ఈసందర్భంగా పోటీల్లో పాల్గొన్న అందరికి ప్రోత్సాహక బహుమతులుగా తెలుగు బాలశిక్ష పుస్తకాలు అందజేశారని తెలిపారు.

మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-నర్సింహులపేట



మండలంలోని నరసింహపురం బంజారా శివారు లాలితండకు చెందిన గుగులోత్ కాంల్లీ అనారోగ్య కారణాలతో మంగళవారం మృతి చెందింది. బుధవారం విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గుగులోత్ కాంల్లీ ఇద్దరు కుమారులైన ఐకెపి సిసి గుగులోత్ బీముడు, గుగులోత్ రాముడు కుటుంబ సభ్యులను డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బాబురావు, పాపా, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వీరన్న, నాయకులు కాలు, గ్రామ పార్టీ అధ్యక్షులు నరేష్, తదితరులు ఉన్నారు.

19న ఎంజేఎఫ్ జాతీయ మహాసభ

నవతెలంగాణ-ములుగు

ఈ నెల 19న హైదరాబాద్ లో జరిగే మాదిగ జర్నలిస్ట్ ఫోరమ్ (ఎంంజెఫ్) జాతీయ మహాసభను విజయవంతం చేయాలని ఎంంజెఫ్ ములుగు జిల్లా కన్వీనర్ చుంచు రవి , కో కన్వీనర్ ఏంపెల్లి ముతేష్‌లు బుదవారం కోరారు. హైదరాబాద్‌లో జరిగే ఎంంజెఫ్ జాతీయ మహాసభలో మాదిగ జర్నలిస్ట్‌లు ఎదుర్కొంటున్న సమస్యల పై చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక రూపొందించనున్నట్లు తెలిపారు. ఈమహాసభకు అన్ని రాష్టాలకు చెందిన మాదిగ జర్నలిస్ట్‌లు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. ఈమహాసభకు ముఖ్య అతిధులుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగతోపాటు మరి కొంత మంది ప్రముఖులు హాజరు కానున్నట్లు తెలిపారు. కావున జిల్లాలోని మాదిగ జర్నలిస్టులు జాతీయ మహాసభలకు హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

ప్రభుత్వ విద్యను పరిరక్షించాలి

నవతెలంగాణ-జనగామ

ప్రభుత్వ విద్యను పరిరక్షించి విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టల్ సంరక్షణ ప్రభుత్వ విద్య పరిరక్షణకై అనే నినాదంతో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 16 నుండి 21 తేదీ వరకు సమర భేరి సైకిల్ యాత్ర యాత్రను బుధవారం స్థానిక పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైకిల్ యాత్రను ఆర్ ఎల్ మూర్తి జెండా ఊపి ప్రారంభించారు .21న విద్యార్థులతో భారీ భాహిరంగ సభ ఉంటుందని అన్నారు కావున విద్యార్థి మిత్రులు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ యాత్రలో ఎస్ ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దడిగే సందీప్ ధర్మబిక్షం జిల్లా నాయకులు లవ కుమార్ యకన్న రంజిత్ మోహన్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

బాలికలకు విద్యను నిరాకరిస్తున్న తాలిబన్ పాలకులను ఐసిసి విచారించాలి

ఐక్యరాజ్య సమితి ప్రత్యేక దూత గార్డన్ బ్రౌన్

ఐక్యరాజ్య సమితి : ఆఫ్ఘన్ బాలికలు, మహిళలకు విద్య, ఉపాధిని నిరాకరిస్తూ తాలిబన్ నేతలు పాల్పడిన నేరాలకు గానూ వారిని అంతర్జాతీయ క్రిమినల్ న్యాయస్థానం (ఐసిసి) ప్రాసిక్యూట్ చేయాలని అంతర్జాతీయ విద్యా విభాగానికి ఐక్యరాజ్య సమితి ప్రత్యేక దూత గార్డన్ బ్రౌన్ పేర్కొన్నారు. తాలిబన్లు ఆఫ్ఘనిస్తాన్‌ను స్వాధీనం చేసుకుని 15వ తేదీతో రెండేళ్లు పూర్తయింది. ఈ సందర్భంగా ఆయన ఆన్‌లైన్ పత్రికా సమావేశంలో మాట్లాడారు.

ఈనాడు ప్రపంచంలో మహిళలు, బాలిక హక్కులు తీవ్రంగా ఉల్లంఘించబడుతున్నాయంటే అందుకు పాలకులే బాధ్యత వహించాలని అన్నారు. విద్య, ఉపాధిలను నిరాకరించడమంటే అది లింగ వివక్ష కిందకు వస్తుందని, దాన్ని మానవాళికి వ్యతిరేకంగా జరిగిన నేరంగా చూడాల్సి వుంటుందని అన్నారు. ఈ మేరకు ఐసిసి ప్రాసిక్యూటర్ కరీమ్ ఖాన్‌కు లీగల్ ఒపీనియన్‌ను పంపినట్లు చెప్పారు. అంతర్జాతీయ క్రిమినల్ న్యాయస్థానం ఈ అంశంపై దర్యాప్తు జరపాలని కోరారు. 1996 నుండి 2001 వరకు ఆఫ్ఘనిస్తాన్‌ను పాలించినపుడు కూడా తాలిబన్లు ఇలాగే ఇస్లామిక్ చటాద్దనికి కఠినమైన భాష్యం చెబుతూ మహిళలపై ఆంక్షలు విధించారు.

ఆరవ గ్రేడ్ తర్వాత ఆడపిల్లలు స్కూలుకు వెళ్లరాదని, ఉద్యోగాలు చేయకూడదని, బహిరంగ ప్రదేశాలకు, జిమ్‌లకు, బ్యూటీ సెలూన్లకు వారు వెళ్లరాదని నిషేధం విధించారు. కాందహార్‌లో తాలిబన్ సుప్రీం నేత హిబతుల్లా అఖుంద్జాను కలిసేందుకు ముస్లిం మత పెద్దల ప్రతినిధి బృందాన్ని పంపాల్సిందిగా బ్రౌన్ ముస్లిం దేశాలను కోరారు. మహిళలకు విద్య, ఉపాధులను నిషేధించాలని ఖురాన్‌లో ఎక్కడా పేర్కొనలేదని ఆయనకు వివరించాలని, వెంటనే ఆ నిషేధాన్ని ఎత్తివేయాలని కోరాలని ఆయన సూచించారు. తాలిబన్ల ప్రభుత్వంలోనే ఈ అంశంపై చీలిక వున్నట్లు కనిపిస్తోందని అన్నారు. విద్యా శాఖలో, ప్రభుత్వంలో చాలా మంది బాలికల విద్యా హక్కులు పునరుద్ధరించాలని కోరుకుంటున్నారని అన్నారు. ఇదిలావుండగా, బాలికల విద్యపై ప్రస్తుతమున్న నిషేధం కొనసాగుతుందని తాలిబన్ల ముఖ్య ప్రతినిధి స్పష్టం చేశారు.

కృష్ణ జన్మభూమి వద్ద నిర్మాణాల తొలగింపునకు బ్రేక్



న్యూఢిల్లీ : ఉత్తరప్రదేశ్‌లోని మధురలో ఉన్న శ్రీకృష్ణ జన్మభూమి సమీపంలో నాయి బస్తీలో రైల్వేశాఖ తొలగిస్తున్న అక్రమ నిర్మాణాల ప్రక్రియను నిలిపేయాలని సుప్రీంకోర్టు బుధవారం ఆదేశాలు జారీ చేసింది. పది రోజులపాటు కూల్చివేత ప్రక్రియను నిలుపుదల చేయాలని కోర్టు తన ఆదేశాల్లో స్పష్టం చేసింది. 66 ఏళ్ల యాకుబ్ షా వేసిన పిటిషన్ ఆధారంగా కోర్టు ఈ తీర్పునిచ్చింది. నాయి బస్తీ ప్రాంతంలో తమ కుటుంబాలు 1,880 నుంచి నివసిస్తున్నట్లు పిటిషన్‌లో తెలిపారు. ఆగస్టు 9 నుంచి రైల్వేశాఖ తొలగింపు ప్రక్రియ చేపట్టింది. ఈ కేసులో వచ్చే వారం మళ్లీ వాదనలు కొనసాగనున్నాయి. షా తరపున సీనియర్ న్యాయవాది ప్రశాంతో చంద్ర సేన్ వాదిస్తున్నారు. కౌశిక్ చౌదరీ, రాధా తార్కర్, ఆరన్ షాలు న్యాయవాదులుగా ఉన్నారు.

వీడియో కాలింగ్ అండ్ ఐఓటీతో కూడిన క్రిస్టల్ విజన్ 4కే యూహెచ్డీ టీవీని లాంచ్ చేసిన శాంసంగ్

నవతెలంగాణ-హైదరాబాద్ : 17 ఏళ్లుగా గ్లోబల్ నెం.1 టెలివిజన్ బ్రాండ్గా నిలిచిన శాంసంగ్, భారతదేశంలో తన క్రిస్టల్ విజన్ 4కే యూహెచ్ డీ టీ వీని లాంచ్ చేస్తున్నట్లు ప్రకటించింది. క్రిస్టల్ యూహెచ్డీ టీవీ లైనప్లో కొత్తగా చేరిన ఈ టీవీలో మల్టీ వాయిస్ అసిస్టెంట్, స్లిమ్ఫిట్ క్యామ్తో వీడియో కాలింగ్, సోలార్ రిమోట్, కామ్ ఆన్బోర్డింగ్తో బిల్ట్-ఇన్-ఐఓటీ హబ్, ఆటో బ్రైట్నెస్ అడ్జస్ట్మెంట్ కోసం ఐఓటీ లైట్ సెన్సర్స్ నిజమైన లివింగ్ అనుభూతిని అందిస్తాయి. ఈసందర్భంగా శాంసంగ్ ఇండియా విజువల్ డిస్ ప్లే బిజినెస్ సీనియర్ వైస్ ప్రె సిడెంట్ మోహన్ దీప్ సింగ్ మాట్లాడుతూ... ఆధునిక భారతీయ వినియోగదారులు టెలివిజన్ కొనుగోలు చేసేటప్పుడు స్వచ్ఛమైన చిత్రం, ధ్వని నాణ్యత, మైమరపింపజేసే గేమింగ్ అనుభూతి, సులభంగా కనెక్ట్ అయ్యే జీవనాన్ని సులభతరం చేసే అధునాతన ఫీచర్స్ చూస్తారన్నారు. తమ కొత్త క్రిస్టల్ విజన్ 4కే యూహెచ్ టీవీ ఇవన్నింటినీ కలిగి ఉందన్నారు. అంతే కాకుండా వినియోగ దారుల అనుభూతిని మెరుగు పరిచేందుకు మల్టీ వాయిస్ అసిస్టెంట్, వీడియో కాలింగ్ వంటి అదనపు ఫీచర్స్ కూడా ఉన్నాయన్నారు. కొత్త లైనప్లో హెచ్ఆర్ (హై డైనమిక్ రేంజ్) కూడా ఉందన్నారు. ఇది వినియోగదారులను రిచ్ డార్క్, బ్రైట్ లైట్సును బెటర్ కాంట్రాస్ట్లు ఆస్వాదించే వెసులుబాటు కల్పిస్తుందన్నారు.

బిల్లు ఆమోదంలో పార్లమెంట్ జాప్యానికి నిరసనగా

ఇండోనేషియాలో డొమెస్టిక్ వర్కర్ల నిరశనలు



జకార్తా : ఇండోనేషియాలో ఇంటిపనివారలు తమకు రక్షణ కల్పించాలని కోరుతూ నిరాహార దీక్షకు దిగారు. జకార్తాలో పార్లమెంట్‌కు ఎదురుగా వేసిన శిబిరాల్లో దాదాపు 40మంది డొమెస్టిక్ వర్కర్స్ అలయన్స్‌కి చెందిన కార్యకర్తలు ఈ దీక్షలో పాల్గొన్నారు. ఇంటిపనివారల రక్షణకు సంబంధించిన బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టడంలో జాప్యాన్ని వారు నిరసించారు. రాజధాని జకార్తాతో పాటూ ఇతర ప్రధాన నగరాల్లో సోమవారం నిరశనలు జరిగాయి. బిల్లు ఆమోదం పొందేవరకు ప్రతి రోజూ ఇలా నిరశన చేపడతామని డొమెస్టిక్ వర్కర్ల నేషనల్ అడ్వకసీ నెట్‌వర్క్‌కి చెందిన లీటా అంగ్రాయిని చెప్పారు. ప్రభుత్వం నుండి వారికెలాంటి రక్షణ వుండడం లేదని ఆమె విమర్శించారు. పనిమనుష్యుల రక్షణ బిల్లును తక్షణమే ఆమోదించి చట్టంగా మార్చాలని ఆమె పార్లమెంట్ సభ్యులను కోరారు. బిల్లు అమోదంలో జాప్యం జరిగిన కొద్దీ మరింతమంది వర్కర్లు తీవ్రమైన హింస, వివక్షలకు గురవుతారని ఆమె హెచ్చరించారు. ఇండోనేషియాలో డొమెస్టిక్ వర్కర్లు ఎదుర్కొంటున్న సవాళ్లను ప్రతిబింబించేలా వారు గడియారాలు, నేప్‌కిన్స్, ఇతర పారిశుధ్య పరికరాలను ప్రదర్శించారు. హింస, అవమానాలు, వివక్ష, దూషణలు వంటి సమస్యలను పరిష్కరించేందుకు 2014లో డొమెస్టిక్ వర్కర్స్ బిల్లును పార్లమెంట్ సభ్యులు ప్రతిపాదించారు. అప్పటి నుండి కనీసం మూడుసార్లు ఈ బిల్లును ప్రాధాన్యతా జాబితాలో నుండి తొలగిస్తూనే వస్తున్నారు.

పరిమిత ఎడిషన్ ప్యాక్స్ కోసం భోళాశంకర్ బిస్లరీ భాగస్వామ్యం

నవతెలంగాణ-హైదరాబాద్ : అందరూ ఎంతో ఆసక్తిగా వేచి చూస్తున్న యాక్షన్ చిత్రం భోళాశంకర్ తో ప్రముఖ ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ బిస్లరీ తన భాగస్వామ్యాన్ని ప్రకటించింది. భాగస్వామ్యంలో భాగంగా బిస్లరీ మూడు ఎస్ కెయులు - 500 మి.లీ, లీటరు, 2 లీటర్ల పరిమిత-ఎడిషన్ బాటిళ్లపై ఎగ్మాటిక్ సూపర్ స్టార్ చిరంజీవి చిత్రాలను బిస్లరీ అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ పరిమిత ఎడిషన్ బాటిళ్లు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మార్కెట్లలో అందుబాటులో ఉంటాయి. భాగస్వామ్యం గురించి బిస్లరీ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ లిమిటెడ్ మార్కెటింగ్ హెడ్ తుషార్ మాట్లాడుతూ.... మెగా-బ్లాక్బస్టర్లతో సమీకృత మార్కెటింగ్ ప్రచారాలను జారీ చేసేందుకు నిరంతరం చేస్తున్న ప్రయత్నాలు దక్షిణ భారత మార్కెట్లలో తమ బ్రాండ్ అనుబంధాన్ని పెంచుకునేందుకు సహాయపడిందన్నారు. భోళా శంకర్తో తమ తదుపరి భాగస్వామ్యాన్ని పంచుకునేందుకు, సూపర్ స్టార్ చిరంజీవి నటించిన పరిమిత ఎడిషన్ బాటిళ్లను విడుదల చేయడానికి తాము సంతోషిస్తున్నామని తెలిపారు. ఏకే ఎంటర్ టైన్మెంట్ నిర్మాత అనిల్ సుంకర మాట్లాడుతూ.... బిస్లరీతో భాగస్వామిగా, భోళా శంకర్ పరిమిత-ఎడిషన్ బాటిళ్లను విడుదల చేయడం పట్ల తాము సంతోషిస్తున్నామన్నారు. ఈ భాగస్వామ్యం వినియోగదారుల్లో ఉత్సాహాన్ని సృష్టించడం, సినిమా అనుభవాన్ని మరో స్థాయికి తీసుకువెళ్లడం ద్వారా భాగస్వామ్యానికి ఉత్సాహాన్ని కలిగించే సంపూర్ణ సమ్మేళనాన్ని అందిస్తుందని పేర్కొన్నారు.

మా నాన్న బాంబులు వేసిన మాట వాస్తవమే..కానీ..



న్యూఢిల్లీ : కాంగ్రెస్ నాయకులు రాజేశ్ పైలట్‌పై బిజెపి ఐటీ సెల్ ఇన్‌ఛార్జ్ అమిత్ మాలవీయ చేసిన ఆరోపణలపై ఆయన కుమారుడు, కాంగ్రెస్ నేత సచిన్ పైలట్ స్పందించారు. తన తండ్రి బాంబులు వేసిన మాట వాస్తవమేనని, అయితే, మాలవీయ చెప్పిన సమాచారం తప్పని స్పష్టం చేశారు. '1966 మార్చి 5న మిజోరాం రాజధాని ఐజ్వాల్ పై అప్పటి ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ పైలట్‌రాజేశ్ పైలట్, సురేశ్ కల్మాడీలు బాంబుల వర్షం కురిపించారు. అనంతరం ఆ ఇద్దరినీ కాంగ్రెస్ పార్టీ ఎంపీలను చేసి మంత్రి పదవులు కట్టబెట్టింది' అంటూ అమిత్ మాలవీయ ఇటీవలే ఓ ట్వీట్ చేశారు. దీనిపై స్పందించిన సచిన్ పైలట్.. మాలవీయ ఆరోపణలను ఖండించారు. తన తండ్రి బాంబులు వేసిన మాట వాస్తవమేనని, అయితే మాలవీయ చెప్పిన తేదీలు, వివరాలు తప్పని పేర్కొన్నారు. 'నిజమే మాలవీయ చెప్పినట్లు నా తండ్రి రాజేశ్ పైలట్ బాంబులు వేశారు. ఎయిర్ ఫోర్స్ పైలట్ గా 1971 ఇండో-పాక్ యుద్ధంలో పాల్గొన్నారు. తూర్పు పాకిస్థాన్ భూభాగంపై ఆయన బాంబులు వేశారు. వాస్తవానికి మా నాన్న 1966 అక్టోబర్ 29న ఇండియన్ ఎయిర్ ఫోర్స్ లో చేరారు. కావాలంటే సర్టిఫికెట్ చూసుకోండి' అని సచిన్ పైలట్ వివరించారు. ఈ మేరకు తన తండ్రి ఎయిర్‌ఫోర్స్‌లో జాయిన్ అయిన సర్టిఫికెట్ ను ట్వీట్‌కు జోడించారు.

పెద్ద మొత్తంలో నిషేధిత సిగరెట్లను స్వాధీనం చేసుకున్న పోలీసులు

నవతెలంగాణ-హైదరాబాద్ : గ్రాహక్ చేతన ట్రస్ట్ అందించిన సమాచారం, నిఘా సమాచారం ఆధారంగా స్థానిక పోలీసు అధికారులు నిర్వహించిన కార్యాచరణతో నిషిద్ధ కార్యకలాపాలకు అడ్డకట్ట పడింది. హైదరాబాద్, ముంబయి, గురుగ్రామ్, రణఘాట్ (పశ్చిమ బెంగాల్) వ్యాప్తంగా పోలీసు అధికారులు పలు ప్రాంతాల్లో దాడులు నిర్వహించి పెద్ద మొత్తంలో నిషిద్ధ సిగరెట్లను స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ కోసం ప్రధాన నిందితులపై ఎఫ్ఎస్ఐఆర్ నమోదు చేశారు. ఈ సంఘటనల గురించి గ్రాహక్ చేతన ట్రస్ట్ ప్రధాన ట్రస్టీ సురేష్ కౌశిక్ మాట్లాడుతూ... తాము అందించిన సమాచారం ఆధారంగా చట్టాన్ని అమలు చేయడం, దాడులు చేసి కేసులను నమోదు చేసినందుకు తాము పోలీసు అధికారులను అభినందిస్తున్నామన్నారు. ఈ కారణంతో నిషేధిత ఉత్పత్తుల వితరణ గొలుసుకట్టుకు అడ్డుకట్ట వేసేందుకు సహాయ పడుతుందన్నారు. భారతదేశంలో నకిలీ, నిషిద్ధ ఉత్పత్తులపై వినియోగదారుల అవగాహన కల్పించడం, దానిపై జాగృతి కల్పించేందుకు తాము కట్టుబడి ఉన్నామన్నారు. చట్టవిరుద్ధమైన సిగరెట్ వ్యాపారం అనేది ప్రజారోగ్యానికి, సమాజానికి తీవ్రమైన ముప్పును వృద్ధి చేయడంతో పాటు ప్రభుత్వం పన్ను ఆదాయాన్ని కోల్పోయేలా చేస్తుందన్నారు. చట్టబద్ధమైన వ్యాపారాలకు నష్టం వస్తాయన్నారు. వినియోగదారులు క్రమబద్ధీకరించని ఉత్పత్తులు లభిస్తాయన్నారు. అందువల్ల అక్రమ సిగరెట్ వ్యాపారాన్ని ఎదుర్కొనవలసిన అవసరం ఉందన్నారు. కఠినమైన చర్యలు తీసుకోవడం ద్వారా ముప్పును నిర్మూలించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.



ఏపీలో కుదిరిన విద్యుత్ పిఆర్‌సి

అగ్రిమెంట్‌పై జెఎసి, యాజమాన్యం సంతకాలు

కాంట్రాక్టు ఉద్యోగులకు నిరాశ

అమరావతి : విద్యుత్ ఉద్యోగులు, ప్రభుత్వం మధ్య వేతన సవరణ ఒప్పంద (పిఆర్‌సి) అగ్రిమెంట్ కుదిరింది. ప్రభుత్వం ప్రతిపాదించిన పేస్కేల్‌ను ఆమోదిస్తూ విద్యుత్ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు సంతకాలు చేశారు. ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్, జెన్‌కో ఎమ్‌డి కెవిఎస్ చక్రధర్‌బాబు ఆధ్వర్యంలో విద్యుత్ సౌధలో బుధవారం రాత్రి వరకు చర్చలు జరిగాయి. ప్రభుత్వం ప్రతిపాదించిన సింగిల్ మాస్టర్ పేస్కేల్‌కు ఆమోదం తెలుపుతూ జెఎసి నాయకులు సంతకాలు చేశారు. ఫిట్‌మెంట్ 8 శాతానికి ఒప్పుకున్నారు. పెన్షనర్లు, వారి కుటుంబాలకు కూడా ఫిట్‌మెంట్ వర్తిస్తుంది. పిఆర్‌సి బెనిఫిట్స్, సవరించిన వేతనం 2022 ఏప్రిల్ 1 నుంచి అమలు కానున్నాయి. జెఎసి నాయకులు ప్రతిపాదించిన పాత ఇంక్రిమెంట్లకు ప్రభుత్వం ఒప్పుకుంది. పేస్కేల్‌లో అనామలీస్ ఉంటే సరిచేసేందుకు ట్రాన్స్‌కో జెఎమ్‌డి నేతృత్వంలోని మూడు డిస్కమ్‌ల సిఎమ్‌డిలతో హెచ్‌ఆర్ కమిటీ ఏర్పాటు చేస్తామని విజయానంద్ ప్రకటించారు. బుధవారం జరిగిన ఒప్పంద పత్రాలపై జెన్‌కో ఎమ్‌డి చక్రధర్‌బాబు, డైరెక్టర్ సయ్యద్ రఫీ, ట్రాన్స్‌కో జెఎమ్‌డి మల్లారెడ్డి, ఫైనాన్స్ డైరెక్టర్ వీరభద్రారెడ్డి, సిపిడిసిఎల్ సిఎమ్‌డి పద్మ జనార్ధన్‌రెడ్డి, ఇపిడిసిఎల్ సిఎమ్‌డి పృథ్వీతేజ్, ఎస్‌పిడిసిఎల్ సిఎమ్‌డి సంతోష్‌రావు, ఉద్యోగ సంఘాల తరపున జెఎసి ఛైర్మన్ చంద్రశేఖర్, కన్వీనర్ సాయికృష్ణ, వైఎస్‌ఆర్‌టిఎఫ్ నుంచి మహేశ్వరరెడ్డి, ఎస్‌సి, ఎస్‌టి అసోసియేషన్ నాయకులు కిరణ్ ఒప్పందాలపై సంతకాలు చేశారు.

కాంట్రాక్టు ఉద్యోగులకు 2018 పిఆర్‌సి

కొత్త పిఆర్‌సి ఒప్పందంలో కాంట్రాక్టు ఉద్యోగులకు నిరాశ మిగిలింది. విద్యుత్ సంస్థల్లో సుమారు 60వేల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీరిలో 30వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులు. ఏదైనా పిఆర్‌సిని అమలు చేసే సమయంలో రెగ్యులర్ ఉద్యోగులతో పాటు వీరికి కూడా కొంత పెంచి రాష్ట్ర ప్రభుత్వాలు ఒకేసారి అమలు చేస్తాయి. అయితే ఈసారి రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగులకు ఎలాంటి వేతన పెంపు చేయలేదు. 2018 పిఆర్‌సి అంటే పాత వేతనంపై కేవలం 2 శాతం మాత్రమే పెంచింది. పెంచిన వేతనాన్ని కూడా పిఆర్‌సి అమలు తేదీ 2022 ఏప్రిల్ 1 నుంచి కాకుండా ఆగస్టు నుంచి పెంచుతామని ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ ఉత్తర్వులు విడుదల చేశారు.

ఒప్పందానికి వ్యతిరేకంగా సంతకాల సేకరణ

రాష్ట్ర ప్రభుత్వం, విద్యుత్ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ మధ్య జరిగిన పిఆర్‌సి ఒప్పందానికి వ్యతిరేకంగా ఎపి విద్యుత్ ట్రేడ్ యూనియన్ స్ట్రగుల్ కమిటీ సంతకాల సేకరణ చేపట్టనుంది. కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా ఈ ఒప్పందం జరిగిందని, ఇది తప్పుడు వేతన ఒప్పందమని స్ట్రగుల్ కమిటీ భావిస్తోంది. దీనిని అడ్డుకునే ప్రయత్నంలో భాగంగా రెగ్యులర్, కాంట్రాక్టు ఉద్యోగుల నుంచి సంతకాల సేకరణ చేపడుతుంది. అనంతరం ఈ సంతకాలను కార్మిక శాఖకు అందించనుంది. ప్రస్తుత పిఆర్‌సిపై అన్ని తరగతుల ఉద్యోగులు ఆగ్రహంగా ఉన్నారు. కొత్త వేతనం అమలు చేస్తే వేతనాలు పెరగాలని, కానీ ప్రభుత్వం రివర్స్ పిఆర్‌సి ఇచ్చిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంతకాల సేకరణతో పాటు చలో విజయవాడ కార్యక్రమాన్ని కూడా స్ట్రగుల్ కమిటీ నిర్వహించేందుకు సన్నద్ధమవుతోంది.

హిందూ యువతితో బయటికి వెళ్లాడని...

ముస్లిం యువకుడిపై మతోన్మాదుల దాడి



ముంబయి : హిందూ యువతితో బయటికి వెళ్లడమే ఆ ముస్లిం యువకుడు చేసిన నేరం. అంతే...మతోన్మాదులు పెట్రేగిపోయారు. ముంబయి లోని బాంద్రా టెర్మినస్ రైల్వే స్టేషన్‌లో అతనిపై దాడి చేసి చితకబాదారు. ఆ సమయంలో జై శ్రీరాం, లవ్ జిహాదీని ఆపండి అంటూ నినాదాలు చేశారు. యువకుడిపై దాడి చేయవద్దని ఆ బాలిక వేడుకుంటున్నా వారు కనికరం చూపలేదు. ఈ సంఘటన గత నెలలోనే జరిగినప్పటికీ మంగళవారం దానికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాలలో వైరల్ అయింది. దుండగులు ఆ యువకుడిపై దాడి చేసి కొట్టి ఆ తర్వాత పోలీస్ స్టేషన్‌కు తీసికెళ్లారు.

ఈ ఘటన జూలై 21న జరిగిందని డీసీపీ దీక్షిత్ చెప్పారు. అయితే అది రైల్వే స్టేషన్‌లో జరిగినందున రైల్వే పోలీసులకు సమాచారం ఇచ్చామని తెలిపారు. రైల్వే పోలీసుల పరిధిలోని కేసు కావడంతో తాము కేసు నమోదు చేయలేదని వివరించారు. పోలీసుల కథనం ప్రకారం... యువతీ యువకులు తమ తమ ఇళ్లలో ఎవరికీ చెప్పకుండా బయటికి వచ్చారు. దీంతో యువకుడిపై కిడ్నాప్ కేసు నమోదు చేశారు.

వారు రైలులో ముంబయి నుండి పరారయ్యేందుకు ప్రయత్నించగా ఈ విషయం యువతి బంధువులకు తెలిసింది. దీంతో వారు తమ బలగంతో రైల్వే స్టేషన్‌కు చేరుకొని యువకుడిపై దాడి చేశారు.

నిధుల కొరత రాకూడదు

- ఆర్థిక పరిస్థితిపై సమీక్షలో ఏపీ సీఎం ఆదేశం



అమరావతి : రాష్ట్ర ఖజానాకు నిధుల కొరత ఎటువంటి పరిస్థితుల్లోనూ రాకూడదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. వివిధ ఆదాయ వనరుల శాఖల అధికారులతో బుధవారం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిధుల కొరత రాకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా వస్తున్న ఆదాయం, పలు కార్యక్రమాలకు చేస్తున్న వ్యయంపై అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా వాణిజ్య పన్నుల శాఖ, మద్యం శాఖల ద్వారా వచ్చే ఆదాయంపై లోతుగా చర్చించినట్లు తెలిసింది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కార్యక్రమాలకు నిధుల కొరత రాకుండా చూడటానికి అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సందర్భంగా సిఎం సూచించారు. ఇది ఎన్నికల ఏడాదన్న అంశాన్ని కూడా ప్రత్యేకంగా దృష్టిలో ఉంచుకోవాలని చెప్పినట్లు తెలిసింది. అనంతరం ఆర్థిక సంవత్సరం ప్రారంభమై నాలుగు నెలలు పూర్తయిన సందర్భంగా ఆదాయ, వ్యయాలపై కూడా అధికారులు కూడా ముఖ్యమంత్రికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కేంద్రం ద్వారా వస్తున్న నిధులు, రిజర్వ్‌బ్యాంకు నుంచి ప్రభుత్వ సెక్యూరిటీల వేలం ద్వారా సేకరించిన రుణాలు కలిపి మొత్తం ఆదాయ పరిస్థితులను వివరించారు. అయితే ఆదాయం కన్నా వ్యయం ఎక్కువగా ఉన్నట్లు లెక్కలు తేలాయని సమాచారం. ఈ లోటును ఆఫ్ బడ్జెట్ బారోయింగ్స్ ద్వారా భర్తీ చేస్తామని అధికారులు చెప్పినట్లు తెలిసింది. ఈ సందర్భంలో సైతం ఎన్నికల ఏడాది అంశాన్ని సిఎం ప్రస్తావించినట్లు సమాచారం. ఎట్టి పరిస్థితుల్లోనూ సంక్షేమ పథకాలకు నిధులు సమకూర్చాలని చెప్పారు. . ఇదే సమయంలో మద్యం అమ్మకాలు, తద్వారా సమకూరుతున్న ఆదాయంపైనా ఆ శాఖ అధికారులు వివరించారు. మద్యం అమ్మకాలు తగ్గినట్లు తేలినా, ఆదాయం మాత్రం పెరిగిందని అబ్కారీ అధికారులు వివరించారు.కేంద్రం నుంచి రావాల్సిన నిధులపై కూడా ముఖ్యమంత్రి వాకబు చేసినట్లు తెలిసింది. ఏయే పథకాలకు ఎంత రావాల్సి ఉంది, అందులో ఇప్పటివరకు వచ్చిన నిధులు ఎంత అన్నది ఆర్థిక శాఖ అధికారులు వివరించారు. ఇంకా రావాల్సిన నిధులపై ఫోకస్ పెట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ భేటీలో ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రావత్‌తోపాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

టీడీపీ విజన్ వినాశకరం

సీపీఐ(ఎం) ఏపీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు



అమరావతి : తెలుగుదేశం పార్టీ విశాఖలో ప్రకటించిన విజన్ 2047 వినాశకరమైందని, రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడేది కాదని సీపీఐ(ఎం) ఏపీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు విమర్శించారు. బుధవారం విజయవాడలో ఆ పార్టీ ఎన్‌టిఆర్ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రానికి బిజెపి చేసిన ద్రోహాన్ని ఎండగట్టారు. విజన్ 2020 తర్వాత వ్యవస్థ సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని, ఆర్థిక అసమానతలు, నిరుద్యోగం పెరిగాయని అయినా పాలకులు పాఠం నేర్చుకోవడం లేదని తెలిపారు. విజన్ 2047ని కొత్త సీసాలో పాత సారాగా ఆయన అభివర్ణించారు. ప్రత్యేక హోదా ఇవ్వకుండా, విభజన హామీలు అమలు జరపకుండా, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరిస్తూ రాష్ట్రానికి వెన్నుపోటు పొడుస్తుంటే వైసిపి, టిడిపిలు బిజెపిని ఎలా బలపరుస్తున్నాయని ప్రశ్నించారు. ఒకవైపు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తానంటూ వాగ్దానాలు చేసే చంద్రబాబు నాయుడు ప్రైవేటీకరణ విధానాలను అమలు చేయాలని, విద్యాసంస్థలను కుదించాలని, విద్యుత్ సంస్కరణలను కొనసాగించాలని తన విజన్ 2047లో చెప్పడం ప్రజా ప్రయోజనాలకు, రాష్ట్రాభివృద్ధికి తీవ్ర విఘాతం కలిగిస్తుందని పేర్కొన్నారు. పి4 విధానంలో ప్రజల పాత్ర ఒక భ్రమ అని, సహజ వనరులను దోచుకోవడానికే పి4 విధానం తోడ్పడుతుందని విమర్శించారు. వైసిపి విధానాలు రాష్ట్రాభివృద్ధిని దెబ్బతీశాయని, దానికి ప్రత్యామ్నాయంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని చెబుతున్న చంద్రబాబు నాయుడు గత విధానాలనే అనుసరించడం, అభివృద్ధికి ఎలా దోహదపడుతుందో చెప్పాలన్నారు. బిజెపి కేంద్రంలో అనుసరించే విధానాలనే రాష్ట్రంలో వైసిపి అనుసరిస్తున్నదని, ఈ రెండు విధానాలకు తెలుగుదేశం పార్టీ ప్రకటించిన విజన్‌కు ఏ మాత్రమూ భిన్నం కాదని అన్నారు. గతం నుండి పాఠాలు నేర్చుకోకుండా, పాచిపోయిన పాత విధానాలనే అమలు చేసి రాష్ట్రాన్ని సుడిగుండంలోకి నెట్టొద్దని, టిడిపి తన విధానాలపై పునరాలోచన చేసి రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి, యువతరం భవిష్యత్‌కి తోడ్పడే ప్రత్యామ్నాయ విధానాలు తీసుకోవాలని, ప్రపంచంలో మారుతున్న కొత్త పరిస్థితులను అధ్యయనం చేయాలని శ్రీనివాసరావు సూచించారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపిని మట్టి కరిపించాలని, బిజెపిని ప్రత్యక్షంగా, పరోక్షంగా బలపరిచే మిత్రులకు కూడా మద్దతు ఇవ్వొద్దని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జిల్లాలో సిపిఎం ప్రజా పునాదిని విస్తరించుకోవడానికి, పార్టీ బలపడటానికి సూచనలు చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు, వై వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఉపకారవేతనాలు పెంచండి

- మంత్రి హరీశ్‌రావు హోమియో వైద్యవిద్యార్థుల పోస్ట్ కార్డులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తమకు ఉపకారవేతనాలు పెంచాలని కోరుతూ హైదరాబాద్ రామాంతపూర్‌లోని హోమియో కళాశాల పీజీ విద్యార్థులు, హౌస్ సర్జన్లు డిమాండ్ చేశారు. గత 22 రోజుల నుంచి విధులను బహిష్కరించి ఆస్పత్రి ప్రాంగణంలో నిరసన తెలుపుతున్న వారు బుధవారం మంత్రి హరీశ్ రావుకు పోస్టు కార్డులపై తమ డిమాండ్‌లను రాసి పోస్ట్ చేశారు.

ప్రతి రెండేండ్లకు ఒకసారి ఉపకారవేతనాలను పెంచాల్సి ఉన్నప్పటికీ తెలంగాణ వచ్చినప్పటి నుంచి పెంచలేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు.

తెలంగాణ చరిత్ర మహోన్నతం

ఉన్నత విద్యామండలి ఛైర్మెన్ లింబాద్రి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ చరిత్ర మహోన్నతమైనదని ఉన్నత విద్యామండలి ఛైర్మెన్ ఆర్ లింబాద్రి అన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో చరిత్రకారులు అడపా సత్యనారాయణ, ద్యావనపల్లి సత్యనారాయణ రచించిన 'తెలంగాణ చరిత్ర' పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లింబాద్రి మాట్లాడుతూ తెలంగాణ సమాజం ఆది నుంచి మత సామరస్యం, మానవీయ విలువలకు కేంద్రంగా నిలిచిందని చెప్పారు. భారతదేశ చరిత్ర పటంలో తెలంగాణ చరిత్ర అజరామరమైందని అన్నారు. రాష్ట్ర అవతరణ తర్వాత చరిత్రను వెలికితీసే కృషి ముమ్మరంగా కొనసాగుతున్నదని వివరించారు. తెలంగాణ చరిత్ర, కళలు, సాహిత్యం, ఈ నేలపై ఎగిసిన విప్లవాలు, ఉద్యమాల సమగ్ర చరిత్ర అవగాహన చేసుకుంటేనే భవిష్యత్ పునర్నిర్మాణం శక్తివంతంగా ఉంటుందన్నారు. ప్రధానంగా పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే వారికి ఈ గ్రంథం ఉపయోగపడుతుందని అన్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని తర్వాత తరాలకు అందజేయాలంటే చరిత్ర, సంస్కృతిని నిక్షిప్తం చేసి అందచేయాల్సిన అవసరముందన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఓయూ) ఉపకులపతి డి రవీందర్ యాదవ్ మాట్లాడుతూ మొదట దీన్ని ఆంగ్లంలో, ఇప్పుడు తెలుగులో అందించటం వల్ల చరిత్ర విద్యార్థులకు ఎంతగానో ఉపకరిస్తుందని చెప్పారు. తెలంగాణ సాహిత్య అకాడమి ఛైర్మెన్ జూలూరు గౌరీ శంకర్ మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావం అనంతరం ఎంతో సాహిత్యం వెలువడుతున్నప్పటికీ చరిత్ర, సంస్కృతి, ఉద్యమాల విషయంలో ఇది ఒక అద్భుతమైన గ్రంథమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి వైస్ ఛైర్మెన్లు వి వెంకటరమణ, ఎస్‌కే మహమూద్, ప్రొఫెసర్ రమణ నాయక్, తెలంగాణ ఇంజినీర్ల జేఏసీ ఛైర్మెన్ తన్నీరు వెంకటేశం, పుస్తక రచయితలు అడపా సత్యనారాయణ, ద్యావనపల్లి సత్యనారాయణ, పబ్లిషర్ చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఏడు విప్లవాత్మక లైట్వెయిట్ 4డబ్ల్యూడీ ట్రాక్టర్ల విడుదల



నవతెలంగాణ : మహీంద్రా గ్రూప్లో భాగమైన మహీంద్రా ట్రాక్టర్స్, భవిష్యత్ - సిద్ధమైన ట్రాక్టర్ల శ్రేణి-మహీంద్రా ఓజేఏ ను విడుదల చేసింది. ఏడు విప్లవాత్మక లైట్వెయిట్ 4డబ్ల్యూడీ ట్రాక్టర్లను విడుదల చేయడంతో వ్యవసాయాన్ని సంపూర్ణంగా మార్చేందుకు మహీంద్రా ఓజేఏ సిద్ధ మైంది. ఈసందర్భంగా కొత్త ఓజేఏ ట్రాక్టర్ శ్రేణిని విడుదల చేయడంపై మహీంద్రా అండ్ మహీంద్రా ఫార్మ్ ఎక్విప్మెంట్ సెక్టార్ ప్రెసిడెంట్ హేమంత్ సిక్కా మాట్లాడుతూ... కొత్త ఓజేఏ శ్రేణి తేలికపాటి ట్రాక్టర్లు శక్తి పవర్ హౌస్, ఇది ప్రగతిశీల రైతుల ను లక్ష్యంగా చేసుకుందన్నారు. ఓజేఏ ట్రాక్టర్లు మహీంద్రాకు గ్లోబల్ ట్రాక్టర్ పరిశ్రమలో 25 శాతం అవసరాలు తీర్చడంలోస హాయ పడ్డాయన్నారు. అదే సమయంలో యూరప్, ఎసెన్ వంటి కొత్త మార్కెట్లను తెరుస్తున్నాయన్నారు. మహీంద్ర అం డ్ మహీంద్రా లిమిటెడ్ ఫార్మ్ డివిజన్ సీఈఓ విక్రమ్ వాఘ్ మా ట్లాడుతూ... 4డబ్ల్యూడీ సామర్థ్యాలను ప్రామాణికంగా విడుద ల చేసిన ఈ ట్రాక్టర్లు వేగంగా అభివృద్ధి చెందుతున్న విభాగాల్లో మరింతగా చొచ్చుకుపోవడానికి తమకు వీలు కల్పిస్తుంద న్నారు. మూడు అధునాతన టెక్నాలజీ ప్యాక్ లను ఇవి కలిగి ఉన్నాయన్నారు. అవి పీఆర్ఓ జేఏ, మై ఓజేఏ, రోబో ఓజేఏ, ఓజేఏ ప్రత్యేకంగా జహీరాబాద్లో తయారు చేయబడుతుంద న్నారు. అక్టోబర్ నుండి భారతదేశంలోని వినియోగదారులకు ఈ శ్రేణి అందుబాటులో ఉంటుందన్నారు.